Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 225 Issue No :225 | బుధవారం Wednesday | జనవరి 07, 2026 07 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# కార్యకర్తలే బలం.. మాటల్లోనేనా ?

ఎన్నికల వేళ గ్రామం మొత్తం కదులుతుంది. జెండాలు ఎగురుతాయొ నినాదాలు మార్మోగుతాయొ గడప గడపకు ప్రచారం జరుగుతుంది. ఆ సందడిలో ముందు వరుసలో కనిపించే వారు కార్యకర్తలే...అయితే ఎన్నికలు పూర్తయ్యాక అదే ఊరు నిశ్శబ్దంగా మారుతుంది. కార్యకర్తల అడుగులు మెల్లగా తగ్గిపోతాయి నిన్నటిదాకా పార్టీకి అండగా నిలిచిన వారు, నేడు గుర్తింపు లేని స్థితికి చేరుకుంటున్నారు. ఇది ఒక్కరి కథ కాదు. ఇది నేటి రాజకీయ వ్యవస్థలో స్థానిక కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమూహ ఆవేదన. సోషల్ మీడియా ప్రాధాన్యం పెరిగిన తర్వాత, నాయకులు నేరుగా తమ తమ ప్రచారాలతో ప్రజల ముందుకు వస్తున్నారు. ఒకప్పుడు ప్రజలకు ... నాయకులకు మధ్య వారధిలా పనిచేసిన కార్యకర్తల పాత్ర క్రమంగా తగ్గిపోతోంది. గెలుపు వరకు కీలకంగా పనిచేసిన కార్యకర్తలు, గెలిచిన తర్వాత మాత్రం నాయకుల గుమ్మానికి పరిమితమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది..





- కార్యకర్తలే బలం అన్న మాటొ ఆచరణలో మాత్రం మరుగున పడిన నిజం
- గెలుపు వరకే అవసరరొ తర్వాత గుర్తింపు లేని కార్యకర్తల గాధ
- నాయకత్వ స్వార్థంలో నలిగిపోతున్న స్థానిక కార్యకర్తలు
- ప్రసంగాల్లో బలరొ వ్యవస్థలో ఒంటరితనం కార్యకర్తల ఆవేదన
- పునాదిని విస్మరిస్తున్న రాజకీయాలొ ప్రశ్నగా మారిన కార్యకర్తల భవితవ్యము

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి తురక అమర్నాథ్ తిరుపతి :

ఒకప్పుడు ప్రజలకు నాయకులకు మధ్య బలమైన వారధిలా పనిచేసిన కార్యకర్తలు, నేటి రాజకీయ వ్యవస్థలో క్రమంగా మరుగున పడిపోతున్నారు. గడప గడపకు తిరిగి, ఇంటి ఇంటి ప్రచారం చేసిన రోజులు గతమై, ఇప్పుడు కార్యకర్తల పాత్ర నెమ్మదిగా పక్కన పడిపోతోంది. నాడు కార్యకర్తలతో కలిసి నడిచిన నాయకులు, నేడు సోషల్ మీడియా వేదికగా తమ స్వంత ప్రచారాలతోనే ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో కీలకంగా పనిచేసిన కార్యకర్తలు, గెలిచిన తర్వాత మాత్రం నాయకుల గుమ్మం చుట్టూ తిరగాల్సిన పరిస్థితికి పరిమితమవుతున్నారు.

గుర్తింపు లేని సేవ పెరుగుతున్న నిరాశ... పార్టీ కోసం సంవత్సరాల పాటు పనిచేసినా, తమ పాత్రను గుర్తించడంలేదన్న భావన కార్యకర్తల్లో తీవ్ర నిరాశను పెంచుతోంది. పార్టీ కార్యక్రమాల్లో పనిచేసినా గౌరవం, గుర్తింపు లేకపోవడం వల్ల వారి మనోధైర్యం దెబ్బతింటోంది. చిన్న సమస్య కోసం కూడా నాయకుల చుట్టూ తిరగాల్సి రావడం, కార్యకర్తలను లోలోపలే నలిపేస్తోంది.

**నాయకులు మారుతున్నారు కార్యకర్తలు మాత్రం కాదు..**

పార్టీలు మారిన చోట పెద్ద నాయకులు కనిపిస్తున్నారు గానీ, పార్టీ మారిన కార్యకర్తలు మాత్రం అరుదుగా కనిపిస్తున్నారు. నాయకుల స్వార్థ రాజకీయాలకు కార్యకర్తలు బలైపోతున్నారు.

2వ పేజీలో..



## కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఅవుట్..

- ఇంకా అదుపులోకి రాని మంటలు
- కోనసీమ జిల్లా ఇరుసుమండలో ఓఎన్‌జీసీ బావి బ్లోఅవుట్
- రెండో రోజూ అదుపులోకి రాని మంటలు
- భద్రతా చర్యల్లో భాగంగా 500 కుటుంబాల తరలింపు
- సీఎం, డిప్యూటీ సీఎం పరిస్థితిని సమీక్షస్తున్నారని తెలిపిన ఎంపీ

వివరాలు లోపల పేజీలో



## రాయలసీమపై జగన్ మొసలి కన్నీరు

- సీమ ప్రాజెక్టులు అంటే ఎన్టీర్, చంద్రబాబు
- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాయలసీమపై జగన్, వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు, రిజర్వాయర్ పేరు చెప్పినా గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులే అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్లలో రాయలసీమకు ఏం చేశావని అక్కడి ప్రజలే జగన్‌ను అడుగుతున్నారన్నారు.

2వ పేజీలో..

## ఇటుక బట్టిలో బాల్యం బలి అవుతోంది

### భవిష్యత్ తరాల మేధావులు మట్టి పిసుకుతున్నారు

- గిరిజన సంక్షమ సంఘాలు ఏవి ఎక్కడ ఉన్నాయి
- శిశు సంక్షమ శాఖ అధికారులకు పిల్లల బానిసత్వం కనిపించడం లేదా




ప్రజాభూమిప్రతినిధి (సుధాకర్) - నాయుడుపేట

తిరుపతి జిల్లా,నాయుడుపేట, తుమ్మూరు సమీపంలోని జిల్లా పరిషత్ బాలుల ఉన్నత పాఠశాల వెనుక ఒక ఇటుకబట్టి యజమాని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు..

**ఇటుక బట్టి యజమాని దోపిడి..**దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాడు బట్టి యజమాని... కార్మికుల శ్రమ దోపిడీ చేయడమే కాకుండా వారి పిల్లల చదువును కాలరాశి... జీవితాలతో ఆటలాడుతున్నాడు... కార్మికులు గిరిజనుల కావడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కార్మికుల కడుపు కొడుతూ... సొమ్ములు కూడ పెడుతున్నాడు బట్టి యజమాని..

**ఇటుక బట్టికి పర్మిషన్ ఉందా...?**

వ్యవసాయ భూమిని వ్యాపారానికి వాడుకుంటున్నారు... బట్టి ఏర్పాటు చేసిన భూమి ల్యాండ్ కన్వర్షన్ జరిగిందా..? గిరిజన కార్మికులు ఇటుక బట్టీలో పనిచేయడానికి బట్టి యజమాని దగ్గర వర్క్ పర్మిట్ ఉందా..? కార్మికుల కనీస అవసరాలు అయినటువంటి గృహాలు, త్రాగునీరు, ఆరోగ్య వసతులు బట్టి యజమాని సమకూర్చడం లేదు.

2 పేజీలో..



## టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్.. ఇవే అభివృద్ధి మంత్రం

- 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్‌కు నాంది పలికా
- సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ.19,391 కోట్ల పెట్టుబడులకు, 11,753 ఉద్యోగాలకు ఆమోదం
- ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : 2025వ సంవత్సరంలో టీమ్ వర్క్‌తో చేయడం వల్లే పెట్టుబడుల్లో బెటర్ రిజల్ట్స్ సాధించామని... ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

2లో..

## కాశీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

- గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి ప్రయాణిస్తున్న రైలుకు బాంబు బెదిరింపు
- 'మౌ' స్టేషన్‌లో రైలును నిలిపి తనిఖీలు నిర్వహించిన అధికారులు
- ఎలాంటి అనుమానిత వస్తువులు లభ్యం కాలేదని వెల్లడి



వివరాలు 2లో..

## స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

### ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం

- స్మార్ట్ ఇరిగేషన్‌తో సుస్థిర వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదేశ్
- ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ / రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు.

2 లో



## సంపాదకీయం

# రాజకీయ అవినీతికి శిక్ష ఏదీ ?

రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పులు చేసి రెండు రాష్ట్రాలను అప్పల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహామారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయ డమే తప్ప చేసి దేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది. అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవ హారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబుర పడ్డారు. అయితే ఇప్పడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అను చరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపా యలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు.

దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమర్థంగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రు లు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించు కోవాల్సిన బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్తూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తు వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేదన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగతే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాల నుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారద ర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపో యింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయా యి.1969 ఉద్యమకారులనూ గుర్తిం చలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు.

ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పబ ట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయిం చినప్పడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకని.. అన్ని సమస్య లనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పడు కళ్లు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

## కార్యకర్తలే బలం...
# మాటల్లోనేనా ?

మొదటి పేజీ తరువాయి

నాయకుడిపై ఉన్న కోపంతో ఇంటికే పరిమితమవుతున్న కార్యకర్తలు ఉన్నారు. అయినా వారిని ఆదుకునే వారు లేక, నమ్మినవారు పట్టించుకోక, కొన్ని వర్గాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి.

**ఆర్థిక భద్రత లేని రాజకీయ జీవితం..**

కార్యకర్తలకు ఆర్థిక భద్రత లేకపోవడం, కుటుంబ ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. రాజకీయాల్లో కొనసాగాలా? కుటుంబాన్ని చూసుకోవాలా? అన్న దశకు చేరుకుంటున్నారు. ఈ పరిస్థితులు యువ కార్యకర్తల్లో రాజకీయాల పట్ల ఆసక్తి కోల్పోయే ప్రమాదాన్ని పెంచుతున్నాయి.

**ప్రసంగాల్లోనే పరిమితమవుతున్న కార్యకర్తలే బలం**

కార్యకర్తల మాట వినే వ్యవస్థ లేకపోవడం వల్ల అంతర్గత అసంతృప్తి పెరుగుతోంది. కార్యకర్తలే పార్టీ బలం అనే మాటలు వేదికలపైన ప్రసంగాలకే పరిమితమవుతున్నాయి. ఆచరణలో మాత్రం కార్యకర్తలు ఒంటరితనాన్ని ఎదుర్కొంటున్నారు.

**రేపటి రాజకీయాలకు ఇదే హెచ్చరిక**

పార్టీలకు పునాది అయిన కార్యకర్తలను పట్టించుకోకపోతే, రేపటి రాజకీయాలకు బలమైన పునాది లేకుండా పోయే ప్రమాదం ఉంది. కార్యకర్తల మనోవేదనను అర్థం చేసుకుని, వారికి గౌరవం భరోసా భద్రత కల్పించినప్పుడే పార్టీలకు నిజమైన బలం చేకూరుతుంది. పార్టీ ఏదైనప్పటికీ, కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అన్న వాస్తవాన్ని నాయకులు మరచిపోకూడదు.

# రాయలసీమపై జగన్ మొసలి కన్నీరు



రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. ఐదు సంవత్సరాల పాలనలో సినిమా సెట్టింగులు వేసి ఉత్తుత్తి ప్రాజెక్టులు ప్రారంభించారంటూ ÷ర్ అయ్యారు. రెండు రోజులు నుంచి వైసీపీ కరపత్రికలో అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ప్రజలు మరింత ఆలోచనాపరులని, దిట్టలని... జగన్ అబద్ధాలను వారు నమ్మరన్నారు. రాయలసీమ కోసం ఎన్టీఆర్ దూరదృష్టితో వ్యవహరించారని గుర్తుచేశారు. రాయలసీమ కరవుకు సాగునీరే శాశ్వత పరిష్కారమని ఎన్టీఆర్ వాటిని ప్రారంభించారని.. చంద్రబాబు వాటిని కొనసాగించారన్నారు. ఒక సీజన్‌కు నీటిని ఉపయోగించుకున్నాక కూడా ప్రాజెక్టులలో 86 శాతం నీరు నిల్వ ఉందని తెలిపారు. 79 శాతం రాయలసీమలో నీటినిల్వ రెండవ క్రాంప్ కోసం నిల్వ ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రిజర్వాయర్లు కళకళలాడేవని.. నేడు చంద్రబాబు పాలనలో కూడా అలానే ఉన్నాయని చెప్పారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి హంద్రీనీవాకు చెందిన 3500 క్యూసెక్కుల నీటిని ఎందుకు పంపింగ్ చేయలేదని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే మడకశిరకు కృష్ణా నీటిని తీసుకువెళ్ళామని నిమ్మల రామానాయుడు చెప్పారు. 2019 - 24లో ఐదేళ్లలో రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రూ.3140 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రాయలసీమ ప్రాజెక్టులు ఐదేళ్లలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఫించా ప్రాజెక్టు తెగిపోయి దాని ప్రభావం అన్నమయ్య ప్రాజెక్టుపై పడుతుందని చెప్పినా జగన్ పట్టించుకోలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల ఇసుక దోపిడీ కోసం ఫించా నుంచి వచ్చిన నీటితో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రాయలసీమకు వెళ్లి ఎవ్వరినైనా పరామర్శించారా అంటూ నిలదీశారు. నాడు చంద్రబాబు ఊరూవాడా తిరిగి బాధితులకు భరోసా, ధైర్యం ఇచ్చారన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రుంగిపోయిందని అధికారులు చెబితే ఎందుకు పట్టించుకోలేదని జగన్‌ను నిలదీశారు. ఘోరకల్లు రిజర్వాయర్‌లో నీటిని నింపితేనే మిగిలిన ప్రాజెక్టులు నిండుతాయని.. అయినా ఆ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని... అలాంటిది జగన్ ఎలా రాయలసీమ గురించి మాట్లాడుతారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అవుకు రిజర్వాయర్ బండ్ కూలిపోతే తాము వెంటనే బాగుచేశామని మంత్రి అన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల భద్రత విషయంలో తుంగభద్ర ప్రాజెక్టు గేట్‌లు కొట్టుకుపోతే అక్కడికి కన్నమనాయుడును పంపారని గుర్తుచేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నీరు ఉండగానే స్టాప్ లాక్ గేట్‌ను ఐదు రోజుల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎ÷-లాంజ్ పూల్‌కు ప్రమాదమని చెబితే ఎందుకు జగన్ మరమ్మత్తులు చేయలేదని ప్రశ్నించారు. కూటమి వచ్చాక దానికి రూ.203 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## టీమ్ వర్క్...బెటర్ రిజల్ట్స్..
# ఇవే అభివృద్ధి మంత్రం



మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను 14వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించింది. 14వ ఎస్ఐపీబీ సమావేశంలో మొత్తంగా 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 8,35,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశం ప్రారంభం కాగానే మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. 2025లో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేయగలిగామని సీఎంతో చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ ఇమేజ్ రాష్ట్రానికి తిరిగి వచ్చి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. గూగుల్, టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయి. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ప్రజలపై భారాన్ని తగ్గించగలిగాం... సంతోషంగా ఉంది: సీఎం చంద్రబాబు**

"విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశాం. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయి. విద్యుత్ రంగంతోపాటు... వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయి. దావోస్ సదస్సుకు వెళ్లాం ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగాం... విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగాం. ఏపీకి గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారు. స్టస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలి."అని సీఎం సూచించారు.

**ఐ ల్యాండ్ టూరిజం అభివృద్ధిపై ఫోకస్**

"సూర్యలంక అత్యంత సురక్షితమైన బీచ్ ప్రాంతం. బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయండి. సూర్యలంక బీచ్ రిసార్ట్స్ బ్రాండింగ్ చేయండి. సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధి చేయాలి. 15 కిలోమీటర్ల మేర క్లీన్ బీచ్ ఫ్రంట్ ఉండాలి. కాలుష్య రహిత ప్రాంతంగా సూర్యలంక బీచ్ ఫ్రంట్ ఉండాలి. సూర్యలంకతో పాటు సూళ్లూరు పేట వద్ద ఉన్న చిన్ని చిన్ని ద్వీపాలను కూడా బీచ్ టూరిజం కింద అభివృద్ధి చేయవచ్చు. మాల్దీవ్స్ తరహాలో ఐ ల్యాండ్ టూరిజం తయారు చేసుకోవాలి. 25 వేల గదులు నిర్మించగలిగితే పర్యాటకుల్ని ఆకర్షించవచ్చు. టూరిజం కార్పోరేషన్ మరింత బలోపేతం కావాలి. సూర్యలంక ఏపీటీడీసీ రేటింగ్ పెరగాల్సిన అవసరం ఉంది. రాబోయే 15 ఏళ్లలో వెయ్యి కోట్ల ఆదాయం టూరిజం కార్పోరేషన్ కు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. పాపికొండలు-పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టండి. కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లు అత్యద్భుత పర్యాటక క్లస్టర్లుగా తయారవుతాయి. అనంతపురం నుంచి గండికోట వరకూ టూరిజం క్లస్టర్లలో కూడా పర్యాటకానికి అవకాశం ఉంది. తిమ్మమ్మ మర్రిమాను అతిపెద్ద మర్రిచెట్టు. గూగుల్ మ్యాపింగ్ చేయండి. ఈ చెట్టుకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవాలు, విశాఖ అరకు ఉత్సవ్, సీ టూ స్కై, ఏపీ ట్రావెల్ మార్ట్ లను ఘనంగా నిర్వహించండి. విశాఖ, అమరావతికి హోటళ్లు, ఆస్పత్రులు విద్యా సంస్థలు వచ్చేలా చూడండి. ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలకు మాన్సాస్ ట్రస్ట్ తన భూములను విరాళంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయండి." అని సీఎం చెప్పారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో రైతులకు మేలు**

"మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తిరుపతి ప్రాంతానికి రావాల్సి ఉంది. అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వివిధ రకాల వెరైటీలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులు గ్లోబల్ మార్కెట్లకు వెళ్లాలి. వాల్యూ అడిషన్ జరిగితేనే రైతులకు గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేయండి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్ కావాలి. ప్రస్తుతం రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్తులో ఉద్యాన ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావాలి. పాలసీల అమలు విషయంలో ఎలాంటి డీవియేషన్ ఉండేందుకు వీల్లేదు. అందరికీ సమానంగా అవకాశాలు అందాలి. పాలసీ నిబంధనల్లో ఎలాంటి మినహాయింపులూ ఉండకూడదు. కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ సమీపంలో మరింత భూమిని పరిశ్రమల కోసం సిద్ధం చేయండి. ఎంప్లాయిమెంట్ పోర్టల్ కూడా త్వరలోనే అందుబాటులోకి రావాలి. స్పేస్ సిటీ కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరం అవుతాయి. మాకవరపాలెం వద్ద ఫుడ్ పార్క్ సహా అల్యూమినియం డౌన్ స్ట్రీమ్ పరిశ్రమలు వచ్చేలా చూడండి. దీని కోసం ఇండస్ట్రియల్ పార్క్ సిద్ధం చేయండి."అని ముఖ్యమంత్రి వివరించారు. ఎస్ఐపీబీ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ఐటీ ఇన్ఫ్రా పోర్టల్ ను ప్రారంభించారు. 14వ ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## స్మార్ట్ వ్యవసాయంతో
# రైతు ఆదాయం పెంపు



ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' నుంచి 'పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్' దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20?30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి,నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. ఖఓఐఃూజ కింద హెక్టారుకు ?40,000 వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు ఎస్సీ,ఎస్టీ రైతులకు 55శాతం, ఇతర రైతులకు 45 శాతం సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై 'ఎఆర్ఎంపి' ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టిలో
# బాల్యం
## బలి అవుతోంది

.బట్టిలో పనిచేస్తున్న కార్మికులకు ఒక్కరికైనా యజమాని హెల్త్ ఇన్సూరెన్స్ చేపించారా..?

**సంబంధిత అధికారులు ఎక్కడున్నారు...**

బట్టి యజమాని గిరిజనుల శ్రమను దోపిడీ చేస్తూ వారి పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుతుంటే గిరిజన సంక్షమ సంఘం ఏది..ఎక్కడ ఉంది.. పిల్లలు చక్కటి జీవితాన్ని నాశనం చేస్తూ వారి విద్యాభ్యాసాన్ని,బాల్యాన్ని చిదిమేస్తుంటే శిశు సంక్షమ శాఖ అధికారులు ఉన్నారా... ఉంటే మీ కళ్ళకి ఇది కనిపించడం లేదా... విద్యాశాఖ అధికారులకు పిల్లల అవస్థలు అర్థం కావడం లేదా...? వారి భవిష్యత్ మీ బాధ్యత కాదా...?

పిల్లల భవిష్యత్తు, గిరిజనుల జీవనాధారం మీద మరింత సమాచారం రేపటి ప్రజా భూమి దినపత్రికలో....



# కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఅవుట్...

ప్రజాభూమిప్రతినిధి, కోనసీమ జిల్లా/ : కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్‌జీసీ బావిలో చెలరేగిన మంటలు రెండో రోజు కూడా అదుపులోకి రాలేదు. సోమవారం మధ్యాహ్నం మోరి-5 బావిలో రిపేర్ పనులు చేస్తుండగా అధిక పీడనంతో గ్యాస్, ముడి చమురు బయటకు చిమ్మి ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనతో సమీప గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది.ఓఎన్‌జీసీ సాంకేతిక నిపుణులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అంతర్జాతీయ నిపుణుల సహాయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకుని, బావిని చల్లబరిచే పనులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతానికి నీరు, మట్టితో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు రెండు లారీల్లో కూలెంట్ ను తీసుకువస్తున్నారు. దీని సాయంతో మంటలు అర్పడంలో పురోగతి కనిపిస్తుందని భావిస్తున్నారు.కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా ఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఇరుసుమండ, మోరి గ్రామాలకు చెందిన సుమారు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన అమలాపురం ఎంపీ గంటి హరీశ్ బాలయోగి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షస్తున్నారని చెప్పారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

# కాశీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** కాశీ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపు కాల్ రావడంతో కలకలం రేగింది. గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి వెళుతున్న కాశీ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు రైలును 'మౌ' రైల్వే స్టేషన్‌లో నిలిపి తనిఖీలు చేపట్టారు. అయితే, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై ఃమౌః రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎలమరన్ మాట్లాడుతూ, కాశీ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపు వచ్చిందని తెలిపారు. రైలు స్టేషన్‌కు చేరుకున్న వెంటనే ప్రయాణికులందరినీ కిందకు దించి, ప్రతి బోగీలో క్షుణ్ణంగా తనిఖీలు చేశామని చెప్పారు. పేలుడు పదార్థాలు ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ బెదిరింపు కాల్ ఎక్కడి నుంచి వచ్చిందో విచారణ జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఉదయం ఫోన్ కాల్ రాగానే ఃమౌః పోలీసులు, జీఆర్పీ, ఆర్పీఎఫ్‌తో కలిసి రైల్వే స్టేషన్‌కు చేరుకుని తనిఖీలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు.



ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

బుధవారం, జనవరి 07, 2026



# ఆవకాయ్ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట..

**- భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**
**- ప్రతి సెక్టార్‌కూ ప్రత్యేక అధికారుల బృందం**
**- నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేద్దాం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం జరగనుందని, ఈ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు.మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ లక్ష్మీశ.. సీపీ ఎస్‌వీ రాజశేఖ రబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్ తదితరులతో కలిసి ఆవకాయ్ అమరావతోత్సవానికి సంబంధించి సమన్వయ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో కార్యక్రమాల విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఉత్సవాల నిర్వహణలో విశేష అనుభవమున్న టీమ్‌వర్క్స్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అవకాయ్ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పున్నమిఘాట్‌తో పాటు భవానీ ద్వీపంలో సినిమా, సంస్కృతి, సాహిత్యాలకు సంబంధించి వినూత్న కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని 20 సెక్టార్లకు సంబంధించి ఒక్కో సెక్టార్‌కు జిల్లా అధికారితో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీలకు చెందిన అధికారులు, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేశామని.. ఎక్కడా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖలతో పాటు ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని.. వేదికల వద్ద కూడా స్పాట్ రిజిస్ట్రేషన్‌కు వీలుకల్పించినట్లు తెలిపారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

**సాంకేతికత సహాయంతో: సీపీ రాజశేఖరబాబు**

ఆధునిక సాంకేతికత సహాయంతో ఇప్పటికే దసరా ఉత్సవాలతో పాటు భవానీ దీక్షల విరమణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని.. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆవకాయ్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. సీసీటీవీలు, డ్రోన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్ సేవలను ఉపయోగించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు పర్యాటకులు మధురానుభూతులను సొంతం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ భవానీ ద్వీపంలో ఉత్సవాల నిర్వహణకు తొమ్మిది బోట్లు, నాలుగు జెట్టీలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ప్రణాళికాయుత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలపై ప్రత్యేక దృష్టి

**- అన్ని రంగాల్లోనూ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

స్వర్ణాంధ్ర @ 2047 సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో ప్రతి శాఖకు చెందిన ప్రగతి సూచికల్లో పురోగతి కనిపిస్తోందని.. ఇదే విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలపై ప్రత్యేక దృష్టిపెట్టి సమగ్ర కార్యాచరణతో ముందడుగు వేయాలని సమన్వయ శాఖల అధికారులు, దార్శనిక ప్రణాళికల యూనిట్ల యంగ్ ప్రొఫెషనల్స్‌కు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)తో పాటు నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల అమలు తీరుతెన్నులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల విజన్ ప్లాన్ యూనిట్ల ద్వారా ఆయా నియోజకవర్గాలు అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషిచేయడం జరుగుతోందన్నారు. గౌరవ శాసనసభ్యుల భాగస్వామ్యంతో ఈ యూనిట్లు క్రియాశీలంగా వ్యవహరిస్తూ ప్రగతిని పరుగులు పెట్టించాలన్నారు. ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి.. యూనిట్ల పరితీరును సమీక్షించుకుంటూ ముందడుగు వేయాలన్నారు. సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించి 563 కీలక ప్రగతి సూచికల్లో సూచికలు వారీగా మండలాల వారీగా స్కోర్లు, గ్రేడ్లపై సమీక్షించారు. కొన్ని శాఖలు కొన్ని సూచికల్లో ఇంకా బీ, సీ గ్రేడ్లలో ఉన్నాయని.. పటిష్ట ప్రణాళికతో సమన్వయంతో ఇవి ఏ, ఏ ప్లస్ గ్రేడ్ కు చేరేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో సీపీవో వై శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ పథకం కీలక పాత్ర పోషిస్తుంది

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు**

కొర్రపాడు ప్రజా భూమి ప్రతినిధి

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ స్కీమ్ బిల్లుపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో గ్రామస్థాయిలో ప్రత్యేక గ్రామసభ గ్రామ ఉప సర్పంచ్ మద్దు మరియదాస్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు పాల్గొని, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ పథకం లక్ష్యాలు, ఉద్దేశాలు, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ బిల్లు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడం, యువతకు, కూలీలకు, రైతులకు స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించడం, స్వయం ఉపాధిని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని వివరించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని వై.వి.సుబ్బారావు పేర్కొన్నారు.అలాగే, ఈ పథకం అమలుతో గ్రామస్థాయిలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, జీవనోపాధి భద్రత పెరుగుతాయని, దీని వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ప్రజలకు తెలియజేశారు. గ్రామీణ ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని, తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కందుల సైదయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కీర్తి, గ్రామ రెవెన్యూ అధికారి విజయశ్రీ, గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ వి.శ్రీనివాస్, village హార్టికల్చర్ అసిస్టెంట్ లలిత, గ్రామ ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మానవ అక్రమ రవాణా బారిన గర్ల్ చైల్డ్స్ పడకూడదన్నదే లక్ష్యం

**ఆడబిడ్డల భద్రతకు పూర్తి హామీ ఇచ్చేలా కట్టుదిట్టమైన నివారణ చర్యలు**
**మానవ అక్రమ రవాణా పై సమస్యలు రాకముందే నివారణే ప్రభుత్వ ధ్యేయం**
**మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి**




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

సమస్యలు ఉద్భవించిన తరువాత వాటికి పరిష్కారాలు వెతకడం కంటే, అవి తలెత్తక ముందే కట్టుదిట్టమైన నివారణ చర్యలను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తే అనుకూల ఫలితాలు ఉంటాయని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలిపారు. స్థానిక బందరు రోడ్డు బెంజ్ సర్కిల్ సమీపంలోని జెడ్ సూట్స్ హోటల్ లో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో బాలికల సంరక్షణ మరియు మానవ అక్రమ రవాణా నిరోధం పై శిక్షకులకు శిక్షణ (Regional Level Training of Trainers (TOT) on Presentation of Human Traffecking and Girl Child Safety) అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏ. సూర్య కుమారి హాజరై మాట్లాడుతూ.. బాలల రక్షణ, మహిళా సాధికారత కోసం మహిళలు, గర్ల్ చైల్డ్ కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ పథకాల సమన్వయానికి ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ (DMC) ను నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. యువకుల కోసం 'యువ', బాలికల కోసం 'సఖి' గ్రూపులను ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 23 లక్షల మంది పిల్లలను గ్రూపులుగా చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, బడి బయట పిల్లలతో సహా 100 శాతం కవరేజ్ సాధించడమే లక్ష్యమని చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూ, వారి గౌరవాన్ని మానవ అక్రమ రవాణా దోచుకుంటుందన్నారు.కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత తప్పుదారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లల భద్రతకు టోల్ ఫ్రీ నంబర్ 112, వన్-స్టాప్ సెంటర్స్ ద్వారా అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమస్యలు వచ్చిన తర్వాత కాకుండా, ముందస్తు నివారణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, బాలల భద్రత, మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులకు కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలియజేశారు.సునీతా కృష్ణన్ మాట్లాడుతూ... ట్రాఫికింగ్ విముక్తి, నివారణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ మానవ అక్రమ రవాణా బాధితుల దయనీయ పరిస్థితిని వివరించారు. సాంకేతికతకు ప్రతి ఒక్కరూ బాధితులుగానే ఉంటున్నారని, అక్రమ రవాణాలో చిక్కుకున్న అమ్మాయిలలో 25–30 శాతం మంది హెచ్ఐవి బారిన పడుతున్నారని, వారు తీవ్ర శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం ఎంతో క్లిష్టమని, షెల్టర్ హోమ్స్ అనుభవాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడమే కాకుండా, అసలు జరగకుండా ముందస్తు నివారణ (Prevention) అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఏటా సుమారు 30 లక్షల మంది అక్రమ రవాణాకు గురవుతుండగా, అందులో 45 శాతం మంది పిల్లలేనని తెలిపారు. వేశ్యావృత్తి మాత్రమే కాకుండా బాల కార్మికులు, అక్రమ దత్తతలు, అవయవ వ్యాపారం కోసం కూడా మహిళలు, పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2003లోనే దేశంలో తొలిసారిగా అక్రమ రవాణా నిరోధక పాలసీని అమలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అందుతున్న సహకారాన్ని అభినందించారు. కార్యక్రమంలో మిషన్ వాత్సల్య జాయింట్ డైరెక్టర్ ఎం. శిరీషా, మిషన్ శక్తి జాయింట్ డైరెక్టర్ (ఇన్ చార్జ్) ఎస్. నాగ శైలజ, జాయింట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్. సునంద, అసిస్టెంట్ డైరెక్టర్ పి. లావణ్య, ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, నోడల్ ఆఫీసర్ సాయి శైలజ, ప్రజ్వల జూనియర్ డైరెక్టర్ మహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం

**- నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వి.వెంకటరత్నం**

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక ఆర్టిసి బస్టాండ్ ప్రాంతంలోని గాండ్ల వీధిలో వెలసిన సద్గురువు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వి.వెంకటరత్నం అన్నారు. మంగళవారం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి ఆరాధన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే ఆ సేవా సంఘం యువజన విభాగం గౌరవాధ్యక్షుడు గుడిపాడు సిద్దయ్య, ఉపాధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు డా.సుబ్రమణ్యం, కార్యదర్శి గంగాధర్, హరికృష్ణ, మణికంత, పీరయ్య, చంద్రబాబు, వెంకట శివ, చెంద్రాయుడు, యువజన సంఘం అధ్యక్షుడు ప్రదీప్, పెద్ద రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మారిషస్ అధ్యక్షుడికి ఘన వీడ్కోలు పలికిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు రోజుల పర్యటనను విజయవంతంగా ముగించుకున్న మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షుడు హెచ్.ఈ. ధర్మ్ బీర్ గోఖూల్ గన్నవరం విమానాశ్రయం నుండి స్వదేశానికి తిరుగు పయనమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ గన్నవరం విమానాశ్రయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.జనవరి 3వ తేదీన ఏపీకి చేరుకున్న మారిషస్ అధ్యక్షుడు, ఈ నాలుగు రోజుల పర్యటనలో భాగంగా కృష్ణా, ఎన్టీఆర్ , గుంటూరు, తిరుపతి జిల్లాల్లో పర్యటిం చారు.



ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమలతో పాటు రాష్ట్రంలోని పలు చారిత్రక, పర్యాటక ప్రాంతాల ను ఆయన సందర్శించారు. ఈ పర్యటన ద్వారా మారిషస్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పర్యాటక మరియు సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడతాయని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు విమానాశ్రయం రిజర్వు లాంజిలో మంత్రి దుర్గేష్ మారిషస్ ప్రెసిడెంట్ తో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వ ర్యులు మారిషస్ దేశాధ్యక్షులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన గుర్తుగా జ్ఞాపికను అందజేశారు.

## విజయవాడలో 'అమరావతి ఆవకాయ ఫెస్టివల్'కు సర్వం సిద్ధం



❖ తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటి చెప్పేలా జనవరి 8 నుంచి 10 వరకు ఘనంగా వేడుకలు ❖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో పున్నమిఘాట్, భవాని ద్వీపంలో ఫెస్టివల్ నిర్వహణ కు సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించిన పర్యాటకశాఖ ఎండి ఆమ్రపాలి కాట, పర్యాటకశాఖ అధికారులు, టీం వర్క్ ఆర్ట్స్ ఆర్గనైజర్లు ❖ చారిత్రాత్మకంగా నిలువనున్న సంబురం ❖ కార్యక్రమాల షెడ్యూల్, వేదికల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్, సందర్శకుల భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చ.. స్పష్టమైన దిశా నిర్దేశం ❖ కలిసికట్టుగా ఆవకాయ్ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేద్దామని పిలుపు

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి

తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటి చెప్పేలా, తెలుగువారి సంప్రదాయానికి, రుచికి నిలువుటద్దమైన ఆవకాయను విశ్వవ్యాప్తం చేస్తూ విజయవాడ వేదికగా జరగనున్న 'అమరావతి ఆవకాయ ఫెస్టివల్' కు సర్వత్రా రంగం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో 2026 జనవరి 8 నుండి 10 వరకు మూడు రోజుల పాటు విజయవాడలోని కృష్ణా నది ఒడ్డున ఉన్న పున్నమి ఘాట్ , భవాని ఐలాండ్ లలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఈ వేడుకల ఏర్పాట్లను మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో పర్యాటక శాఖ ఎం.డి. ఆమ్రపాలి కాట స్వయంగా పర్యవేక్షించారు. మంగళవారం పున్నమి ఘాట్ మరియు భవాని ఐలాండ్ ప్రాంతాల్లో పర్యటించిన ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీమ్ వర్క్ సంస్థ ప్రతినిధులు, ఈవెంట్ ఆర్గనైజర్లతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ను సాంస్కృతిక మార్పిడికి, కళాత్మకమైన భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దే క్రమంలో మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, రుచికరమైన వంటకాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎండి ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. సీటింగ్ అరేంజ్మెంట్, ట్రాఫిక్ ప్రణాళికపై ప్రత్యేకంగా చర్చించారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుధ్యం మరియు ప్రవేశ మార్గాల వద్ద పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి అమరావతి ఆవకాయ ఫెస్టివల్ మంచి వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఎండి ఆమ్రపాలి కాట మాట్లాడుతూ.. "అమరావతి ఆవకాయ ఫెస్టివల్ కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదు, ఇది మన సంస్కృతిని ప్రతిబింబించే చారిత్రాత్మక ఘట్టం. పర్యాటక శాఖ, పోలీస్ విభాగం మరియు ఈవెంట్ నిర్వాహకులు సమన్వయంతో పని చేసి ఈ వేడుకను విజయవంతం చేయాలి," అని పిలుపునిచ్చారు.మూడు రోజుల పాటు సాగే ఈ వేడుకలో భాగంగా తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలు జరుగుతాయన్నారు. కవిత్వం, ముషాయిరా (తెలుగు మరియు ఉర్దూ), నృత్యం, సంగీతం మరియు థియేటర్ లపై , తోలుబొమ్మలాట, నృత్యం, సంగీతం మరియు నాటకరంగంపై శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయన్నారు. హెరిటేజ్ వాక్ (వారసత్వ యాత్రలు), ఘాట్ ఫెర్రీ ప్రయాణాలు మరియు రుచికరమైన స్థానిక వంటకాలతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు.ఈ ఉత్సవం పట్ల ఇప్పటికే ప్రజల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున, అందరికీ ఆహ్లాదకరమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రాధాన్యత అని అధికారులు తెలిపారు.



# మహిళల సాధికారతే కూటమి లక్ష్యం

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి–పెదవేగి

ఆర్థికాభివృద్ధి సాధికారతకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, గ్రామీణ మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించేలా నియోజకవర్గంలో 800 యూనిట్లు మంజూరు చేసి ఆసక్తి కలిగిన మహిళలకు అందించటం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ – సెర్ప్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జరిగిన లబ్ధిదారులకు పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి, సాధికారతకు అండగా నిలుస్తుందని, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ఉచిత బస్సు ప్రయాణం అందించడంతోపాటు తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే వారందరికీ కూడా డబ్బును నేరుగా వారి తల్లి అకౌంట్ కు జమ చేయడం జరిగిందని తెలిపారు.. అదేవిధంగా గ్రామీణ మహిళలకు జీవనోపాధిని కల్పించే కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో మండలానికి 200 యూనిట్లు చొప్పున ఎనిమిది వందల పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను మంజూరు చేసి వాటిని లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు.

రూ.5వేల రూపాయల విలువగల ఈ ఒక్కొక్క యూనిట్లో నాలుగు కోడిపుంజులు, ఆరు కోడి పెట్టలు తోపాటు 25 కేజీల దానా బస్తాలు మెడికల్ కిట్ ను కూడా వారికి అం దించడం జరుగుతుందని సుమారు 16 వారా లు వయసు కలిగిన కోళ్లను ఇవ్వడం ద్వారా పెంపకం దారులకు జీవనోపాధికి ఎంతగానో ఉపకరిస్తుందని, అదేవిధంగా కోళ్లు అన్నిటిని కూడా వ్యాక్సినేషన్ చేయించి డివోమింగ్ ప్రక్రియ చేయించి వాటిని ఆరోగ్యవంతంగా అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని మెరుగైన ఉపాధి అవకాశాలు పొందాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయరాజు, దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ మోరు శ్రావణి, జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు విజయరాయ్ సొసైటీ చైర్మన్ బొప్పన సుధా, మండల పార్టీల అధ్యక్షులు ఇడుపుగంటి అనిల్, మరడాని రవి, నంబూరు నాగరాజు, తెలుగు యువత అధ్యక్షులు మోత్కూరు నాని, జనసేన నాయకులు గరికిపాటి చంటి సహా పలువురు సొసైటీల చైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జిలు, కూటమి నాయకులు, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత





ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఇటీవలి రోజుల్లో ఆగిరిపల్లి మండల పరిధిలో రేషన్ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విపరీతంగా ఏరులై పారుతున్న నేపథ్యంలో, ఆదివారం ఆగిరిపల్లిఉనూజివీడు రోడ్డుపై మరోసారి భారీ పరిమాణంలో అక్రమ రవాణా బయటపడింది. AP 04 TW 1955 నంబరు వాహనంలో గన్నవరం ప్రాంతం నుండి తీసుకువచ్చిన పీడీఎస్ బియ్యాన్ని మైలవరము, నూజివీడు పరిసర ప్రాంతాల్లోని కోళ్లఫారాల వారికి విక్రయించేందుకు తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న షుమారు 16 టన్నుల పీడీఎస్ బియ్యం, అలాగే రవాణాకు వినియోగించిన వాహనాన్ని సీజ్ చేసినట్లు డీపీటీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడిన మహ్మద్ రఫీ, లక్ష్మణ్, దుర్గాప్రసాద్, అబ్దుల్ రఫీ తదితరులపై ఈసీ చట్టం సెక్షన్ 6ఎ, 7(1) కింద కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. నూజివీడు ఏరియా పరిధిలో రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలించినా, నిల్వ ఉంచినా, విక్రయించినా కఠినమైన చర్యలు తప్పవని ఆయన ఘాటుగా హెచ్చరించారు.

## ప్రజా భూమి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని ప్రజాభూమి తెలుగు దినపత్రిక క్యాలెండరును ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ( చంటి) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భూమి దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏపీ మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, 20వ డివిజన్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, ఏలూరు మండలం మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు రిపోర్టర్ చదలవాడ ప్రతాప్, పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

దివ్యాంగుల సంక్షమమే ధ్యేయంగా ఏలూరు సమీపంలోని శనివారపుపేట, దొండపాడు నందు ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు ఇఫ్కో–టోకియో జనరల్ ఇన్సూరెన్సూకంపని లిమిటెడ్, గుర్గాగామ్, హరియానా వారి ఆర్థిక సహాకారముతో ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) పాల్గొనారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని, వారికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ అద్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు అందించి వారి జీవనానికి తోడ్పాటు అందించడం అబినందనీయమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి దివ్యాంగులు ఉమా ఎడ్యుకేషనల్ ఒ టెక్నికల్ సొసైటీ అందిస్తున్న సేవలను ఉపయోగించుకోవాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.పెద్ది రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అవసరమైన పరికరాలు అందేలా చూడటం మన బాధ్యత అని ఆయన అన్నారు. 72 మంది లబ్ధిదారులకు వారి అవసరాల మేరకు ఈ క్రింది ఉపకరణాలను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. వినికిడి పరికరాలు– 30, వీల్ చైర్స్ –28, కృత్రిమ అవయవాలు–10, క్యాలిపర్స్–2ఈ కార్యక్రమంలో ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ ఎస్.వి.ఎస్. ఎన్. రెడ్డి, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస రెడ్డి ,ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ ప్రతినిధులు, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది, స్థానిక నాయకులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు

### –సంక్రాంతి స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీలు వేగవంతం

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి



సంక్రాంతి పండుగ సందర్భంగా ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మరియు విదేశాల నుండి నూజివీడు స్టేషన్ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు మరియు చాట్రాయ్ మండలాలకు భారీగా ప్రజల రాకపోకలు జరుగుతున్న నేపథ్యంలో, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలతో రహదారులపై వాహనాల తనిఖీలు ప్రారంభించినట్లు నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్య తెలిపారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల నుండి మద్యం తీసుకురావడం, కలిగి ఉండడం, రవాణా చేయడం ఎక్సైజ్ చట్టప్రకారం నేరమని ఆయన స్పష్టం చేశారు. బయట రాష్ట్రాల మద్యంతో ఎవరైనా పట్టుబడితే సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసి కేసులు నమోదు చేయడంతో పాటు, మద్యం రవాణాకు ఉపయోగించిన వాహనాలను కూడా స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ నాలుగు మండలాల్లో ప్రత్యేక బృందాల పర్యవేక్షణలో వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన

# ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు



అవసరార్థులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణాంశంపై కూటమి ప్రభుత్వానికున్న నిబద్ధతకిదే నిదర్శనమని ఆయన వెల్లడించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నగరానికి చెందిన 32 మందికి మంజూరైన 15లక్షల 33వేల 738 రూపాయల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, 2లక్షల వెయ్యి 840 రూపాయల విలువైన ఒక ఎల్‌వోసి కాపీని బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అవసరార్థులకు సాయమందించే విషయంలో కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందన్నారు. దానిలో భాగంగానే ఇటు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న 420 మంది అవసరార్థులకు వైద్యసహాయం నిమిత్తం ఇప్పటివరకూ 4కోట్ల, 19లక్షల, 10వేల, 870 రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి, వారికి ఆర్థిక భరోసా కల్పించినట్లు చెప్పారు. తన క్యాంపు కార్యాలయంలో నిరంతరం వినతులు స్వీకరించే సమయంలో వచ్చిన సిఎంఆర్ఎఫ్ అర్జీలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్న ఆయన, భవిష్యత్తులో మరింత మంది అవసరార్థులకు సాయం అందించనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముస్తాబు కిట్లు పంపిణీ.




ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమం అమలులో భాగంగా పెదపాడు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పెదపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ముస్తాబు కిట్లు పంపిణీ చేశారు. కొబ్బరినూనె, టూత్ పేస్టు, టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, ఒంటి సబ్బు, పౌడర్, నీల్ కట్టర్, అద్దము, దువ్వెన, హ్యాండ్ వాష్, డెటాల్, చేతి రుమాళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెదపాడు మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి అంబికా రమేష్, మానవతా సభ్యులు యు వి సత్యనారాయణ, ఐ వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, ఫస్ట్ అసిస్టెంట్ విజయ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి సాధికారతకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు

పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ – సెర్ప్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జరిగిన లబ్ధిదారులకు పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి, సాధికారతకు అండగా నిలుస్తుందని, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ, అదేవిధంగా గ్రామీణ మహిళలకు జీవనోపాధిని కల్పించే కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో మండలానికి 200 యూనిట్లు చొప్పున ఎనిమిది వందల పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను మంజూరు చేసి వాటిని లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. రూ.5వేల రూపాయల విలువగల ఈ ఒక్కొక్క యూనిట్లో నాలుగు కోడిపుంజులు మరియు ఆరు కోడి పెట్టలు తోపాటు 25 కేజీల దానా బస్తాలు మెడికల్ కిట్ ను కూడా వారికి అందించడం జరుగుతుందని సుమారు 16 వారాలు వయసు కలిగిన కోళ్లను ఇవ్వడం ద్వారా పెంపకం దారులకు జీవనోపాధికి ఎంతగానో ఉపకరిస్తుందని, అదేవిధంగా కోళ్లు అన్నిటిని కూడా వ్యాక్సినేషన్ చేయించి డివోమింగ్ ప్రక్రియ చేయించి వాటిని ఆరోగ్యవంతంగా అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని మెరుగైన ఉపాధి అవకాశాలు పొందాలని దెందులూరు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయరాజు, దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, విజయవాడ కనకదుర్గ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ మోరు శ్రావణి, సొసైటీ చైర్మన్ బొప్పన సుధా, మండల పార్టీల అధ్యక్షులు నంబూరు నాగరాజు, తెలుగు యువత అధ్యక్షులు మోత్కూరు నాని, పలువురు సొసైటీల చైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జిలు, కూటమి నాయకులు, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హెూమియోద్యశాల నిర్మాణానికి 30 లక్షల మంజూరు.

## ప్రభుత్వ హెూమియో ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన గ్రామస్తులు.

ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట



ఏళ్ల తరబడి ప్రభుత్వ హెూమియో ఆసుపత్రి అటు ఇటు తిరుగుతూ చివరకు తన సొంత స్థలాన్ని చేకూర్చుకొని హాస్పటల్ నిర్మాణానికి శంకుస్థాపనకు శ్రీకారం చుట్టుకుంది. గ్రామస్తులు పుర ప్రముఖుల సహకారంతో నేడు ముగ్గు పోసుకుని శ్రీకారం చుట్టింది. వివరాల్లోకి ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం గ్రామస్తుల సహకారంతో నూతన ప్రభుత్వ హెూమియో వైద్యశాలకు పూర్వీకుల కాలం నుండి బందులు దొడ్డుగా వాడే స్థలము ఖాళీగా ఉండడంతో దానిని హెూమియోపతి ఆసుపత్రి నిర్మాణానికి ఆలోచింపజేసింది. స్థలమును గ్రామస్తులందరూ కూడా హాస్పటల్ నిర్మాణానికి ఇవ్వడం కూడా జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా హెూమియో హాస్పిటల్ తడికలపూడి కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో ఒక చిన్న గదులు హాస్పిటల్ నిర్వహిస్తున్నారు. మందులు పెట్టుకోవడానికి, పేషెంట్లు రావడానికి కూడా ఇరుకుగానే ఉండేది. ఇప్పుడు హాస్పిటల్ నిర్మాణానికి 30 లక్షల రూపాయలు నిధులు హాస్పిటల్ కోసం మంజు రావడంతో గ్రామస్తుల హర్షణ వ్యక్తం చేస్తూ శ్రీకారం చుట్టారు. హాస్పటల్ నిర్మాణం స్థలం కోసం గ్రామస్తులను హెూమియోపతి వైద్యరాలు డాక్టర్ రఫియా ఫర్విన్ షేక్ అడగగా తడికలపూడి గాంధీ బొమ్మ సెంటర్ దగ్గరలో ఉన్న పూర్వీకులు కాలం నాటి బందుల దొడ్డి కాళీ స్థలం లో హాస్పిటల్ నిర్మించుకోవడానికి గ్రామంలోని గ్రామస్తులు, అధికారులు నాయకులు అంగీకరించడం జరిగింది. త్వరలోనే ఈ స్థలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ శాఖ ప్రభుత్వ హెూమియో వైద్యశాల నిర్మించడం జరుగుతుందని తడికలపూడి హెూమియోపతి వైద్యశాల వైద్యురాలు డాక్టర్ రఫీ పర్విన్ షేక్ గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటే పల్లి రామకృష్ణ తడికలపూడి కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూత బాలాజీ కుమార్ ఈడ గంగయ్య సింగారపు హరీష్ కోలా కిషోర్ వంగపండు శ్రీనివాసరావు, ముక్కు వాసుదేవు డు, గొల్లపూడి నాగరాజు, చెక్క నాగరాజు, కోరుకొండ సురేష్ గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.




### సంక్రాంతి ముందు ఎక్సైజ్ అధికారుల కఠిన చర్యలు

#### ఐదుగురికి బైండ్ ఓవర్



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం–2.0 కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పాత ఎక్సైజ్ నేరస్తులు ఐదుగురిని మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ చేశారు. ఒక సంవత్సరం కాలంలో మళ్లీ ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే లక్ష రూపాయల జరిమానా మరియు ప్రభుత్వ పథకాల రద్దు విధించబడుతుందని మేజిస్ట్రేట్ తీవ్రంగా హెచ్చరించారు. అలాగే ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో నాటు సారా తయారీ, అమ్మకాలు చేసే వారు, బెల్ట్ షాపులు నిర్వహించే వారు, బెల్లం సరఫరా దారులు మరియు నాటు సారా తయారీకి భూములు ఇచ్చే యజమానులపై కఠినంగా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

బుధవారం 7, జనవరి 2026

# అంబేద్కర్ విగ్రహానికి ఒక రూలు - శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి మరో రూలా?

## వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్ ప్రశ్న.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వర్తించే నిబంధనలు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి ఎందుకు వర్తించలేదని అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్ ప్రశ్నించారు. మంగళవారం రావులపాలెంలోని ఇందిరా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కొత్తపేట నియోజకవర్గ ఎస్సీ ప్రతినిధులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కోనసీమ ముఖద్వారం వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎస్సీ యువకులు ప్రయత్నించినప్పుడు పోలీసు అధికారులు రూల్స్, విధివిధానాల పేరిట అడ్డుకున్నారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని అర్ధరాత్రి ఏర్పాటు చేయడానికి అదే నిబంధనలు ఎందుకు వర్తింపజేయలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహం విషయంలో కఠినంగా వ్యవహరించిన పోలీసులు, ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారని, ఎస్సీలపై కేసులు ఎందుకు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలపై టీడీపీ ఎస్సీ నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు ఒక కులానికి లేదా మతానికి పరిమితం కాదని, మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన చరిత్రకారుడని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుడిని రాజకీయ ప్రయోజనాల కోసం కుల పరంగా చూపించడం సరికాదన్నారు. సదుద్దేశం ఉంటే అందరితో చర్చించి, ఒక ప్రణాళిక ప్రకారం విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిందని, కానీ రాజకీయ లబ్ధి కోసం వివాదాలు సృష్టించడమే లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ఎస్సీలకు కాపులకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని, ఇప్పుడు కావాలనే కలహాలు రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇక్కడ ఎమ్మెల్యే ఎస్సీలకు రావాల్సిన నిధులను ఆపించారని, ఎస్సీ నిధులు ఎస్సీలకే చెందే సాంప్రదాయం ఉన్నప్పుడు ఇలా చేయడం సభ్య సమాజంలో సిగ్గుతో తలదించుకునే చర్యగా అభివర్ణించారు. అనంతరం మాట్లాడిన ఇతర వక్తలు, ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పై పరోక్ష వ్యాఖ్యలు చేయడం, ఏకవచనంతో సంబోధిం చడం అనుచితమని పేర్కొన్నారు. తాము ఏ వ్యక్తికీ, ఏ కులానికీ వ్యతిరేకం కాదని, ఎన్నికల తర్వాత అందరూ కలిసి అభివృద్ధి కోసం పనిచేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు కొనసాగితే ఘాటైన రీతిలో స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సాకా ప్రసన్నకుమార్, పీఎస్సార్ జైపాల్ రెడ్డి, కోణాల రాజు, సాకా కిరణ్ కుమార్, నెల్లి రాజు, ఇసుకపట్ల సునీల్, సబ్బితి మోహన్ రావు, కప్పల నాగేశ్వరరావు, జీవి, కోణాల రాజ్‌కుమార్, నేకూరి రాజేష్ కుమార్, గూటం తిమోతి, మసేన్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో నలుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్.

### -ఎస్ఐ మోహన్ కుమార్.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

గొల్లపాలెం గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేసి 4 గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో ఈవిషయాన్ని తెలియజేసారు. గొల్లపాలెంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ మోహన్ కుమార్ తన సిబ్బందితో శిబిరంపై దాడిచేసి నాలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారివద్ద ఉన్న 890 రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మోహన్ కుమార్ పేర్కొన్నారు..

## బిగ్ హెల్ప్ వారిచే దుస్తులు పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఆత్రేయపురం – మండలంలోని వాడపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హైదరాబాద్ కు చెందిన బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వారు స్పాన్సర్ ఎ చైల్డ్ కార్యక్రమంలో భాగంగా రూ. 12000 రూపాయలతో 15 మంది విద్యార్థులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిగ్ హెల్ప్ వారు చేస్తున్న సేవలను ప్రధానోపాధ్యాయులు నేతి వంశీకృష్ణ విద్యార్థులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.వి.వి.ఎన్ ఎస్ ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు ఈవి కృష్ణమూర్తి, హైమవతి, డి సునీత, డి.వి ప్రభాకరం, జె. సత్యనారాయణ రెడ్డి, కడలి ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి స్కూల్లో సువాసీనుల పూజ మహొత్సవం

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం



ఉప్పలగుప్తం శాంతి స్కూల్ లో సువాసినుల పూజా మహొత్సవం జరిగింది. ఒక సువాసిని స్త్రీని పరదేవతగా భావించి మరొక సువాసిని స్త్రీ చేసినటువంటి పాదోప చార పూజా కార్య క్రమమే ఈ సువాసిని పూజ మహొత్సవం అని పూజ నిర్వహించిన జయలక్ష్మ తెలిపారు. తల్లిదండ్రులు గ్రామ పెద్దల సమక్షంలో దేవతలకు పూజ చేసినట్టుగా సువాసన స్త్రీకి పూజను చేయడమే ఈ సువాసినీ పూజ. స్త్రీలను గౌరవించడం పరదేవత లుగా భావించడం మన సనాతన సంప్ర దాయమని ప్రస్తుత తరుణంలో పెడదోవ లకు పోతున్న ఈ తరం విద్యార్థులకు మన సాంప్రదాయాన్ని పరిచ యం చేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు శాంతి స్కూల్ ప్రిన్సిపాల్ శాంతిస్వరూప్ తెలిపారు. సభాధ్యక్ష తగా వ్యక్తిత్వ వికాస నిపుణు లు సీఈఓ సాంబశివరావు పాల్గొన్నారు, ఆయన మాట్లాడుతూ శ్రీ శక్తి పీఠ వ్యవస్థాపకులు శ్రీ రమ్యానంద భారతి స్వామిని జన్మదిన మును పురస్కరించుకొని మాతకు అంకితం చేస్తున్నామని తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు శివరావు మాస్టర్ దంపతులు మాట్లా డుతూ పిల్లల్లో ఆధ్యాత్మిక భావనలు, ప్రస్తుత విద్యార్థుల్లో స్త్రీలను గౌరవించడం, అత్యంత ఆవశ్యకమని తెలిపారు. కరస్పాండెంట్ వెంకట సత్య ప్రసాద్, జయలక్ష్మ దంపతులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. దీనిలో మౌనిక, రాజేశ్వరి, దేవి, భారతి, సౌజన్య, సుమ, ప్రసన్న, రోషిని, సత్యవేణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## న్యాయ సేవాధికార సంస్థ జోక్యంతో రూ.11 లక్షల పెన్షన్ బకాయిలు విడుదల

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం సమర్థవంతమైన జోక్యంతో ఒక బాధితురాలికి న్యాయం లభించిన సంఘటన విజయగాథగా నిలిచింది. మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజమహేంద్రవరం చైర్మన్ గంధం సునీత, కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మ కు కుమారి పి. పద్మావతి మంగళవారం జిల్లా కోర్టు లో కలిసి ధన్యవాదములు తెలియజేశారు. కుమారి పి. పద్మావతి పి.ఎల్.సి. నెంబరు 1130/2022 నందు దాఖలు చేసిన అర్జీ మేరకు, ఆమెకు రావలసిన డిపెండెంట్ పెన్షన్ బకాయిలు11,09,637రూపాయలు (పదకొండు లక్షల తొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు) 02 జనవరి 2026 న ఆమె బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. అదేవిధంగా నెలవారీగా 14,000 రూపాయలు పెన్షన్ మంజూరు కావడంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుమారి పి. పద్మావతి తండ్రి రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేస్తూ మరణించగా, ఆయన పెన్షన్ ఆమె తల్లికి అందేది. అనంతరం 2015లో తల్లి మరణించడంతో, పద్మావతికి రావలసిన డిపెండెంట్ పెన్షన్ బకాయిలు మరియు నెలవారీ పెన్షన్ మంజూరు కాకుండా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం కు చెందిన అడ్వకేట్ తూము కళ్యాణం దొర ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం వారిని ఆశ్రయించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంబంధిత శాఖ అధికారులను పిలిపించి విచారణ చేపట్టి, పద్మావతికి చట్టబద్ధంగా రావలసిన పెన్షన్ బకాయిలు మరియు నెలవారీ పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంది. ఈ న్యాయ సహకారంతో బాధితురాలికి తక్షణమే న్యాయం లభించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమారి పి. పద్మావతి, తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత కి, కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## పోలవరం అర్హులైన నిర్వాసితులకు తాడువాయిల ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి.

### -సిపిఎం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు

ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం



మండలంలోని పోలవరం జిల్లా మేజర్ గ్రామపంచాయతీలో సిపిఎం పట్టణ శాఖ సమావేశం నోముల సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి కొండఈశ్వరులు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులైన మేజర్ గ్రామ పంచాయతీ ప్రజల ప్రభుత్వ సూచన మేరకు తాడువాయి గ్రామంలో ఇంటి స్థలాల కేటాయింపుకు అంగీకరించడం జరిగినదని అంగీకారం తెలిపిన వారికి అట్టి భూములను లేఔట్ వేసి పంపిణీ చేయాలని మౌలిక వసతులు కల్పించి నిర్వాసితులకు అందించాలని ఈ విషయమై అధికారులను కలుస్తామని జనవరి ఏడవ తేదీన అమరజీవి కామ్రేడ్ కర్నేటి సుబ్బారావు వర్ధంతి జయప్రదం చేయాలని అన్నారు ఈ సమావేశంలో తెలగాని నాగరాజు. గడ్డిపాటి షణ్ముఖరావు. తాళ్లూరి శ్రీనివాసరావు. కొండ నాగమణి. తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులను సన్మానించిన గ్రామస్తులు

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామం వడ్డి వారి పేటలో స్థానిక గ్రామ సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి సతీష్ దంపతులను మంగళవారం గ్రామస్తులు గణంగా సన్మానించారు. గ్రామానికి ముఖ్యంగా దళిత పేటల్లో వారు ఆధ్వర్యంగా జరిగిన రోడ్లు మరియు వంతెనలు వాటర్ పైప్లైన్ విద్యుత్ లైట్లు సుమారు 2 కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి పనులు చేయించారు. సర్పంచ్ చేసినసేవలకు గుర్తుగా వడ్డివారిపేట భీమనగర్ బీర వారి పేట :దళిత పేట ప్రజలు సర్పంచ్ దంపతులు గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుండా వారిని సన్మానించినారు. ఈ కార్యక్రంలో వైఎస్సాఆర్ సిపి గ్రామ కమిటి అధ్యక్షలు సలాది సతీష్ .వడ్డి శ్రీనుబాబు, బీర నరసింహమూర్తి . వడ్డి రాజేష్ వడ్డి నరేష్ వజ్రపు విజయ్ : బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యం మద్యం వినియోగం తగ్గింపే: ఎక్సైజ్ శాఖ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖను కేవలం ఆదాయ వనరుగా కాకుండా దశలవారీగా మద్యం వినియోగాన్ని తగ్గించే సామాజిక బాధ్యత కలిగిన శాఖగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ప్రొహిబిషన్ ఃఎక్సైజ్ శాఖ పనితీరుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ఎక్సైజ్ శాఖ వార్షిక క్యాలెండర్‌ను అధికారులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఎక్సైజ్ శాఖ ప్రక్షళనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రాష్ట్రంలో అమలవుతున్న మద్యం పాలసీకి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయని తెలిపారు. బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సమర్థవంతంగా నియంత్రించాలన్నారు.

ఆ దిశలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచి అక్రమ మద్యం సరఫరా, నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి సరుకు స్పాట్లను గుర్తించి పూర్తిగా కట్టడి చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంలో వెనుకాడవద్దని స్పష్టం చేశారు. నాణ్యమైన మద్యం సరఫరా చేసే విధానం లో కాకినాడలో 13 రకాల పరీక్షలు నిర్వహించే ల్యాబ్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి చెడు చేసే నాటు సారా తయారీ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇప్పటికే 14 మందిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని, భవిష్యత్తులో మరింత కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి వెల్లడించారు. మద్యం వినియోగం వల్ల అనారోగ్య ప్రభావానికి లోనయ్యే వారి సంఖ్య రాష్ట్రంలో గణనీయంగా తగ్గిందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఎక్సైజ్ శాఖ రెండు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ లకు విడదీసిందని, తమ ప్రభుత్వం అధికారులోకి వొచ్చినా తర్వాత ఒకే శాఖ కిందికి తీసుకుని రావడం జరిగిందనీ తెలిపారు. మెరుగైన పనితీరు చూపాలని తద్వారా శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐడీ లిక్కర్ వినియోగాన్ని దాదాపు 90 శాతం వరకు అరికట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐడీ లిక్కర్ వ్యాపారాన్ని జీవనోపాధిగా భావించిన వారికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు కల్పించడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై. చైతన్య మురళీ, సహాయ కమిషనర్ సీ.హెచ్. రేణుక, జిల్లా ఎక్సైజ్ అధికారులు తూర్పు గోదావరి జిల్లా సీ.హెచ్. లావణ్య, కాకినాడ జిల్లా ఏం. కృష్ణ కుమారి, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్..వి.డి. ప్రసాద్‌తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మంత్రి పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు

## ఆశలకు జియో సిమ్ కార్డ్స్ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ నీలుఫర్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ కు ప్రభుత్వం వారు ఇచ్చిన జియో సిమ్ కార్డ్స్ ను మంగళవారం ఆశ డే మీటింగ్ నందు ఆశా వర్కర్లకు పంపిణీ చేశారు. 6 సచివాలయాల పరిధిలోని 54 ఆశ వర్క్స్ కు ఈ జియో సిమ్ కార్డ్స్ ఇవ్వటం జరిగింది. ఇక నుండి ఆశలు ఆన్లైన్ వర్క్స్ అందిచలనే ఉద్దేశంతో అధికారులు సిమ్ కార్డ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ భద్రకాళి, హెచ్వి సీత, హెల్త్ అసిస్టెంట్స్, ఏ ఎన్ ఎం లు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భూమి క్యాలెండర్ ఐటీడీఏ పీవో శుభమ్ నోఖ్వల్ ద్వారా విడుదల.



ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం..

మండలంలోని ప్రజాభూమి దినపత్రిక క్యాలెండర్ విడుదల చింతూరు ఐటిడిఎ పి ఓ శుభమ్ నోఖ్వల్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది, వారు మాట్లాడుతూ పత్రికల ద్వారా అన్ని మంచి కార్యక్రమాలు జరగాలి జరుగుతున్నాయి మీకు ఎటువంటి సమస్య ఉన్న మా దృష్టికి ఆ సమాచారాన్ని అందించే ప్రయత్నం చేయండి అని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కునవరం మీడియా మిత్రుడు రసూల్ చింతూరు మీడియా మిత్రుడు వార్త డివిజన్ రిపోర్టర్ జానీ అలాగే టిడిపి మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు పాల్గొనడం జరిగింది.

## మీకు మీరు ఎలా రక్షంచుకోవాలి పిల్లలకు అవగాహన కల్పించిన ఏ ఎస్ పి హేమంత్..



ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం..

మండలంలోని ఒక ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ విద్యార్థిని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారితో సెల్ఫీలు దిగుతూ పిల్లలకు ఇప్పుడు ఉన్న సమాజం గురించి వ్యక్తుల గురించి వివరిస్తూ ఎలా ఉండాలో మీరు ఎలా రక్షంచుకోవాలో వారికి సెల్ఫ్ డిఫెన్స్,గుడ్ టచ్,బ్యాడ్ టచ్, గంజాయి,శక్తి యాప్ మీ ఫోన్ లో ఎలా ఇన్స్టాల్ చేసుకోవాలి అలాగే మీకు ఎవరైనా అపరిచితులు ఏదైనా వస్తువులు తిను బండారాలు ఇస్తే తీసుకోవద్దని మీకు ఎవరైనా అనుమానంగా ఉంటే పక్కనే వెళుతున్న వారి సహాయం కోరాలి ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనాలపై వచ్చేవారు తగు జాగ్రత్తగా తల్లి దండ్రులతో వచ్చే విధంగా చూసుకోవాలి ఆటోలలో మితిమీరిన పిల్లలతో ప్రయాణం చేయవద్దు అలాగే స్కూల్ యాజమాన్యాన్ని కూడా తెలియజేయడం జరిగింది అలాగే విద్యార్థిని విద్యార్థులకు మొత్తానికి ఇప్పుడున్న మాదకద్రవ్యాలు గుట్కా గంజాయి ధూమపానం మద్యం గురించి విద్యార్థిని విద్యార్థులకు కి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రామకృష్ణ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతశ్రీ పాల్గొన్నారు.

## రామచంద్రపురం యూనిట్ అధ్యక్షులుగా నాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం తాలూకా యూనిట్ లో ఖాళీగా ఉన్న అధ్యక్ష పదవికి జరిగిన కోఆప్షన్ లో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మాధవరపు వెంకటేశ్వర్లు గామమ ఆదేశాలు మేరకు జిల్లా సహా అధ్యక్షలు మోటూరి రామారావు పర్యవేక్షణలో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ వైవిఎస్ ఎస్ నాయుడు ని యూనిట్ కార్యవర్గ సభ్యులు రామచంద్రపురం యూనిట్ అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొని నూతనంగా ఎన్నికయిన అధ్యక్షనికి అభినందనలు తెలియచేసారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యగుల సమస్యల పరిస్కారంలో నాయకులు చొరవ చూపాలని అవసరం అయితే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఉద్యోగులను సమీకరించి పోరాటం చెయ్యడానికి సిద్దముగా ఉండలని తెలియచేసారు ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షలు చిక్కాల సూర్యారావు, రామచంద్రపురం తాలూకా యూనిట్ కార్యదర్శి నయనాల శ్రీనివాసరావు కోశాధికారి మాధవరపు కాశీవిశ్వేశ్వరావు ఉపాధ్యక్షలు ఇమ్మమ్ షరీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెట్టా సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు రోజమణి ఎం.వి సుబ్రహ్మణ్యం , అశోక్ , వెంకటేష్ ,సత్యనారాయణ రామచంద్రపురం పట్టణ జనసేన నాయకులు గొల్లపల్లి కృష్ణ , తదితరులు అధిక సంఖ్యలో వివిధ శాఖల ఉద్యోగులు హాజరుఅయ్యి నూతన అధ్యక్షలుకు హార్దిక శుభాకాంక్షలు తెలియచేసారు.

# ఈనెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభించబోతున్నాం

- భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రకటన
- గంగులకుంటలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ
- వైసీపీ నిర్వాకం వలనే సబ్ డివిజన్ సమస్యలన్న సునీత
- పేరూరు ప్రాజెక్టు గురించి మాట్లాడేందుకు మీకు సిగ్గుండాలని చురకలు





ప్రజా భూమి, ధర్మవరం

రాప్తాడు నియోజకవర్గ ప్రజలు, రైతుల చిరకాల స్వప్నమైన పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ఈ నెలలోనే ప్రారంభిస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు మండలం గంగులకుంటలో ఆమె పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు గంగులకుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05లక్షల సర్వశిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ఎంఈఓ, మండల అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాజీ అంగన్వాడీ టీచర్ సరోజమ్మ 50మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అస్తవ్యస్తం చేశారన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్లపై తన బొమ్మలు వేసుకునేందుకు చూపిన శ్రద్ధ.. భూ సమస్యల పరిష్కారంపై చూడలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22-ఎ)లో నుండి ఐదు కేటగిరీల భూములను తొలగించి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తోందన్నారు. వారసత్వ ఆస్తులను రూ.100కే రిజిస్ట్రేషన్ చేయించి రైతులకు మేలు చేస్తోందన్నారు. గతంలో రీ సర్వే చేసిన సమయంలో సబ్ డివిజన్లు సరిగా చేయకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాయింట్ ఎల్.పి.ఎంల విషయంలో రైతులు పరస్పర అంగీకారానికి రావాలన్నారు. విషయాన్ని కోర్టు వరకు తీసుళ్లి ఇబ్బందులు పడద్దన్నారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు వారి కర పత్రిక(సాక్షి) చేస్తున్న విమర్శలపై ఎమ్మెల్యే సునీత తీవ్రంగా స్పందించారు. పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా నీరు అందించే పనులకు 2018లో ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అదే ఏడాది పనులు ప్రారంభించామని.. రైతుల నుంచి భూసేకరణ చేశామన్నారు. కొంత వరకు రైతులకు పరహారం కూడా ఇచ్చామన్నారు. అయితే ఆతర్వాత 6నెలలకే వైసీపీ ప్రభుత్వం వచ్చిందన్నారు. గత ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు విషయంలో కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇక్కడున్న తోపు తామేదో చేస్తామని.. జగన్ రెడ్డితో మళ్లీ భూమి పూజ కూడా చేయించారన్నారు. ఉన్న రిజర్వాయర్లను క్యాన్సిల్ చేసి మరో రెండు రిజర్వాయర్లు తీసుకొచ్చారన్నారు. పోనీ అవైనా చేశారా అంటే కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. అలాంటి వారు తమ పత్రిక ద్వారా ఇప్పుడు మా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో మీరు చేసిన ఆర్థిక విధ్వంసం కారణంగా రాష్ట్రంలో ప్రాజెక్టుల పనులు కొంత ఆలస్యమవుతున్నాయని.. ఇప్పుడిప్పుడే రాష్ట్రం మళ్లీ గాడిలో పడిందన్నారు. అందుకే ఇదే నెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా భూములిచ్చిన రైతులకు పరిహారం కూడా త్వరలో ఇస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత చెప్పారు. రాప్తాడు మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ దాదాపు పూర్తయిందని.. వచ్చే సంక్రాంతికి దీనిని ప్రారంభిస్తామని తెలిపారు....

## భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకానికి బహు భాషా సేవ పురస్కారం -ప్రదానం చేసిన త్రిపుర గవర్నర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గుంటూరు ఆంధ్రమేవ జయతే తెలుగు వైభవ సభలో డా. నందమూరి తారక రామారావు ప్రధాన వేదికపై ముఖ్య అతిథి త్రిపుర గవర్నర్ డాక్టర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, ఆంధ్రసారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ చేతుల మీద కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ కు భారతీయ ముస్లిం లెజెండ్స్ భారత దేశ నిర్మాణంలో ముస్లిం దేశభక్తుల పుస్తక రచన పై బహు భాషా సేవకుడి పురస్కారాన్ని అందుకున్నారు. 56 దేశాల తెలుగు ప్రతినిధులు, వేలాది తెలుగు భాషా ప్రేమికుల సమక్షంలో పురస్కారం అందుకున్నారు. భారతీయ ముస్లిం లెజెండ్స్ భారత దేశ నిర్మాణంపై చేసిన రచనల పుస్తకాన్ని పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్, ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ చైర్మన్ ద్వారకా తిరుమలరావు, పూర్వఉపకులపతి కొలకలూరి ఇనాక్, రాష్ట్రేతర తెలుగు సంఘం అధ్యక్షులురాళ్ళపల్లి సుందరరావు, డా. మేడసాని మోహన్, మహా సహస్రావధాని తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి, డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షులు, తెలంగాణ సారస్వత పరిషత్, తెలంగాణ డాక్టర్ ఏ.రాధాకృష్ణంరాజు అధ్యక్షులు, తెలుగు విజ్ఞాన సమితి, ఆంధ్రప్రదేశ్ టి. రామరాజు, సంచాలకులు, సేవ్ టెంపుల్స్ భారత్, కర్ణాటక, వై.డి. రామారావు చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆం.ప్ర బి.ఆర్.నాయుడు అధ్యక్షులు- తిరుమల తిరుపతి దేవస్థానం, కొమ్మారెడ్డి పట్టాభిరామయ్య అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శ్రీమతి తేజస్విని పొడపాటి చైర్మన్, సాంస్కృతిక మండలి, ఆంధ్రప్రదేశ్ శ్రీమతి దండమూడి సుమతి రామమోహనరావు పద్మశ్రీ పురస్కార గ్రహీత, మాడుగుల నాగఫణిశర్మ పద్మశ్రీ పురస్కార గ్రహీత పూర్వ అధ్యక్షులు, అధికార భాషాసంఘం, ఆం.ప్ర. పి. నరహరి, ఐఏఎస్ ముఖ్య కార్యదర్శి మధ్యప్రదేశ్ ఎ.తమీమ్ అన్సారియా, జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్, గుంటూరు, సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఐజి, గుంటూరు, తోటకూర ప్రసాద్ పూర్వ అధ్యక్షులు, తానా యుఎస్, పులి శ్రీనివాస్, కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్, రూరల్ జి.వి.పూర్ణచందు ప్రధాన కార్యదర్శి కృష్ణాజిల్లా, రచయితల సంఘం, బాల కృష్ణ కమిషనర్ ఇఫ్ ఇన్ కం టాక్స్, హైదరాబాద్ తదితరులు పాల్గొని ఉమర్ ఫారూఖ్ ఖాన్ ను అభినందించారు.

## శ్రీ శిరిడి సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి, ఎన్ పి కుంట



శ్రీ షిరిడి సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మరికొమ్మదిని రాగులమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ రాగులమ్మ గుడి వద్ద సొసైటీ ఆధ్వర్యంలో మండప నిర్మాణం కొరకు 30 చదరాల మౌల్డింగ్ కార్యక్రమం చేశారు తన తండ్రి కీర్తిశేషులు దానం రెడ్డి పెద్దిరెడ్డి గారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ జ్ఞానానంద రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా తెలిపారు తండ్రి నేర్పిన సద్గుణాలతో పదిమందికి సేవ చేయాలనే దృక్పథంతో మున్ముందు సేవా కార్యక్రమాలు మండలంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ శిరిడి సాయి సేవా సంస్థ ప్రెసిడెంట్ రవళి వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి ట్రెజరర్ తరుణ్ కుమార్ రెడ్డి సెక్రటరీ మోహన్ రెడ్డి సభ్యులు కుటుంబ సభ్యులు తిమ్మారెడ్డి,ప్రకాష్, తరుణ్, మోహన్, వినోద్ పాల్గొన్నారు

## బ్రెయిన్ ట్యూమర్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు.



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న డిగ్రీ విద్యార్థిని జీవితకు సహాయం చేయాలనే ఉద్దేశంతో "హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ జీవిత" కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులు కలిసి రూ.50,000 విరాళాన్ని సేకరించి పాఠశాల ప్రాంగణంలో జీవిత తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ రిజ్వాన్ బాషా ప్రధాన ప్రేరణగా నిలిచారు. అలాగే కరస్పాండెంట్ షేకున్ మేడం, వైస్ ప్రిన్సిపాల్ రమణ , పాఠశాల సిబ్బంది అందరూ విరాళాలు అందించడంతో పాటు నిత్యావసర సరుకులు కూడా జీవిత కుటుంబానికి అందించారు. ఈ సహాయంతో జీవిత తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బాల సదన్ విద్యార్థులకు స్వెట్టర్ల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో మానవీయ సేవలకు నిదర్శనంగా 'కనువిప్పు' రచయిత శివకుమార్ , సామాజిక సేవ కార్యకర్త కే. నాగజ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం బాలసదన్ లో 25 మంది పేద విద్యార్థులకు స్వెట్టర్ లు పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు వెచ్చదనాన్ని అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు స్వెటర్లు అందజేసినట్లు శివకుమార్ తెలిపారు. సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, మానవత్వాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. పలువురు స్థానికులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షంచారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్వెట్టర్లు వితరణ గావించడం పట్ల బాలసదన్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో ముగిసిన వర్క్ షాప్

### -శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రసాయన, వృక్ష, జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న వర్క్ షాప్ మంగళవారంతో ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమానికి రావా ఆగ్రో_మికల్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన అసిస్టెంట్ జోనల్ మేనేజర్ జిటి రమేష్ హాజరై ప్రసంగించారు. విద్యార్థులు వ్యవసాయ రంగంపై మక్కువ పెంచుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ అధిక దిగుబడులు పొందే విధానాలపై గ్రామీణ రైతులకు వివరించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలన్నారు. పీఎం ఉషా పథకం కింద, భూసార పరీక్షలపై గత రెండు రోజులుగా కళాశాలలో జరుగుతున్న వర్క్ షాప్ ముగియగా, శిక్షణ పొందిన దాదాపు 50 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.వెంకటేశులు, పి యం ఉష పథకం కోఆర్డినేటర్ శ్రీధర్, ఐక్యుసి కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ భోజప్ప, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, ఎరిస్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

### -నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ పరిశీలించారు. హిందూపురం పట్టణంలోనిఆటో నగర్ వద్దసిమెంట్ కాంక్రీట్ ప్లాంట్, 3, 9, 17వ వార్డుల్లో జరుగుతున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. గుత్తేదారులు నాణ్యతలో రాజీ పడకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, కౌన్సిలర్లు సతీష్ కుమార్, దుర్గా మంజుల, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, దుర్గా నాని, బాబారెడ్డి, అమీన్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే రోడ్డు నిర్మాణ పనులకు సహకరించాలి

### -దారి మళ్లింపుకు చర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రైల్వే రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డి.మఈ రమేష్ కుమార్ కోరారు. మంగళవారం తన చాంబర్ లో రూ. 92.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు గురించి ఏర్పాటు చేసిన సమావేశంలో రైల్వే రోడ్డు ఏర్పాటు పై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలతో కలిసి సమీక్షంచారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ ఎస్.ఈ. మోసన్, డి.ఈ. శ్రీనివాస్, డిప్యూటీ ఈ.ఈ. నాగన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీ నుండి రైల్వే రోడ్డు పనులు ప్రారంభమవుతాయని, లేపాక్ష నుండి హిందూపురంకి వచ్చే ప్రజలు రహమత్ పురం సర్కిల్ నుండి బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లాల్సి ఉంటుందన్నారు. హిందూపురం నుండి రైల్వే స్టేషన్ కి బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లాలని సూచించారు. అదే విధంగా హిందూపురం నూతనంగా రహదారులు, మురికి కాలువలు, వీధి దీపాల ఏర్పాటు పనులు శరవేగంగా జరిగి, అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, మున్సిపల్ ఎమ్.ఈ. దస్తగిరి, డీ. ఈ.ఈ.లు వాణి,లోకేష్, మదన్ కుమార్, ఏ.ఈ. లు జనార్ధన్, రాజేంద్ర, శంకర్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి ఓపెన్ కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థినులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్, జపాన్ షాటాకాన్ కరాటే అసో సియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వాల్మీకి భవన్ లో జరిగిన ఆరవ జాతీయస్థాయి ఓపెన్ కరాటే పోటీలలోని మూడు రౌండ్లలో, వేరువేరుగా జరిగిన మూడు ప్రత్యేక విభాగాల పోటీలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి పేర్కొన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందించారు. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో ఎంతో చురుగ్గా పాల్గొనే వాలంటీర్లు, కరాటేలో సైతం విజేతలవడం అభినందనీయమన్నారు. కరాటే మాస్టర్ రామచంద్రన్, ఫిజికల్ డైరెక్టర్ ఆశ సయ్యద్ లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ ఛాంబర్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి.వెంకటేసులు, ఐక్యుసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అకడమిక్ కోఆర్డినేటర్ డా. శ్రీధర్, ఎన్.ఎన్.ఎస్ పిఓ రంగనాయలు, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు పాల్గొని విజేతలను అభినందించారు. మూడు రౌండ్లలోని ప్రతి విభాగంలో యశోద, ఐశ్వర్య, వెన్నెల ప్రథమ స్థానం సాధించగా, రమాదేవి, నిఖిత, తృతీయ స్థానంలో సిరి, దుర్గ, ఫరీదా, గంగోత్రి లు తృతీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. గెలుపొందిన విజేతలను కళాశాల సిబ్బంది అభినందించారు.

## మానవత్వం చాటుకున్న అల్-ఇందాద్ ట్రస్ట్

### -అనారోగ్య బాధితుడికి సపర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాధితుడికి అల్-ఇందాద్ ట్రస్ట్ సభ్యులు సపర్యలు చేసి మానవత్వం చాటుకున్నారు. హిందూపురం పట్టణంలోని టీవీఎస్ షోరూమ్ సమీపంలో శ్రీకంఠపురంకు చెందిన శివప్ప తీవ్ర అనారోగ్యంతో రోడ్డుపై బాధపడుతున్న విషయం తెలుసుకున్న అల్ఉఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించారు. మానవత్వంతో ముందుకు వచ్చి శివప్పని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తక్షణ వైద్య చికిత్స అందించారు. అయితే ఆయన చికిత్స పొందుతూ మరణించాడు. ఈ సందర్భంగా అల్ఉఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డీఎస్ అమన్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సహాయం చేయడం ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని, అవసరంలో ఉన్న ప్రతి వ్యక్తిని కుటుంబ సభ్యుల్లా భావించి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలు ఆలస్యం చేయకుండా ట్రస్ట్‌ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శివప్ప దూర బంధువులు ఉన్నప్పటికీ అనారోగ్య సమయంలో ఎవరూ ముందుకు రాకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. మానవత్వమే నిజమైన బంధమని, ఈ సంఘటన స్పష్టంగా తెలియజేస్తుందని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డీఎస్ అమన్‌తో పాటు క్యాషియర్ అర్ఫాత్, హసీబ్, రెహ్మాన్, రమణ, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

### -ఎన్.ఎం.యు.ఏ. ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కడప డిపిటిఓ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై చూపుతున్న నిర్లక్ష్య విడనాడి పరిష్కారానికి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిపిటిఓ వైఖరికి నిరసనగా గత 50 రోజులుగా కడప రీజియన్ పరిధిలో చేస్తున్న నిరవధిక రిలే నిరాహార దీక్షకు మద్దతుగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కడప జోనల్ కమిటీకి సంఘీభావంగా మంగళవారం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోకార్యదర్శి సి. వెంకటేష్ అధ్యక్షతన హిందూపురం డిపో గ్యారేజ్ జరిగన ధర్నాలో ఎన్ఎంయుఏ నాయకులు మాట్లాడుతూ, కడప డిపిటిఓ మొండి వైఖరి కారణంగా ఆర్టిసి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. జోనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎలాంటి చర్యలకైనా హిందూపురం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఉపాధ్యక్షులు టి.వలీసాబ్ , డిపో చైర్మన్ కిరణ్ కుమార్, డిపో అధ్యక్షులు రంగనాథప్ప , డిపో కార్యనిర్వహణ అధ్యక్షులు పి .బాబా ఫక్రుద్దీన్, నాయకులు టి.ఎస్.నాథ్, జి.రాంప్రసాద్, ఎం .రవీంద్ర, ఎంసీ నాయక్, ఎస్. పి. ఎం భాష, తిప్పారెడ్డి, షబ్బీర్, అశ్వర్థప్ప, వికాస్ పాల్గొన్నారు.



# ప్రధమ చికిత్స కేంద్రాలపై జిల్లా అధికారుల దాడులు..

### మండల పరిధిలోని మూడు కేంద్రాలను సిజ్.. - ప్రజల ఫిర్యాదు కదిలిన యంత్రాంగం

ప్రజా భూమి తొందూరు:
తొందూరు మండలం తొందూరు గ్రామంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్య నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలపై మండల ప్రజలు జిల్లా కలెక్టర్‌కి స్పందన కార్యక్రమంలో చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కఠిన చర్యలకు దిగారు. జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల ఆదేశాల మేరకు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖాజా మొహిద్దీన్ తొందూరు గ్రామంలో ఉన్న మూడు ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన కేంద్రాలే ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఈ తనిఖీల్లో తేటతెల్లమైంది.




**వైద్య నిబంధనలకు తూట్లు :** తనిఖీ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన కనీస ప్రమాణాలు పాటించకపోవడం, అర్హత లేని వ్యక్తుల చేత వైద్య సేవలు అందించడం, వైద్యుల పర్యవేక్షణ లేకుండా సూదులు వేయడం, అనవసరంగా సెలైన్ బాటిల్స్ పెట్టడం, అత్యధిక మోతాదుల ఇంజెక్షన్ల వినియోగంవంటి తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఇవి రోగుల ఆరోగ్యానికి తీవ్ర హానికరం కావడంతో పాటు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**ప్రజల ఫిర్యాదులే ఆధారం :** ఇటీవల కాలంలో తొందూరు గ్రామంలో ప్రథమ చికిత్స కేంద్రాల్లో చికిత్స పొందిన పలువురు రోగులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనడం, వైద్యుల వివరాలు స్పష్టంగా తెలియకపోవడం వంటి అంశాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కి ఫిర్యాదులు అందజేయడంతో యంత్రాంగం అప్రమత్తమైంది.

**కేంద్రాల సీజ్ ఉ చట్టపరమైన చర్యలు**
నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కేంద్రాలపై పోలీసు శాఖకు మరియు మండల మెజిస్ట్రేట్ అయిన తహసీల్దార్ గారికి ఫిర్యాదు చేయగా, వారి సహకారంతో మూడు ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి, పూర్తి వివరాలతో నివేదికను పై అధికారులకు సమర్పించారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**అధికారుల స్పష్టమైన హెచ్చరిక :** ఈ సందర్భంగా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, ప్రజలు తప్పనిసరిగా అర్హత కలిగిన వైద్యుల వద్దనే చికిత్స పొందాలని, అనుమానాస్పద కేంద్రాలపై వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ సుభాషిణి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, ఉప జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ సిబ్బంది నరేష్, శేఖర్, పోలీస్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**ఇదే ఆరంభమా? :** అక్రమ వైద్య కేంద్రాలపై ఇదే మొదటి చర్య కాదని, భవిష్యత్తులోనూ మండలం అంతటా తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ కఠిన చర్యలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.

# వైయస్ వివేకానంద రెడ్డిని మీరే హత్య చేసి మా మీద వేయాలనుకున్నారు మీ అంత తెలివి మాకు లేవు అవినాష్ రెడ్డి

- ఒక్క రూపాయి అవినీతి చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదులుకుంటా
- పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల
వైయస్ వివేకానంద రెడ్డిని మీరే హత్య చేసి మా మీద వేయాలనుకున్నారు మీ అంత తెలివితేటలు నాకు లేవని,18 నెలల్లో ఒక్క రూపాయి అవినీతి చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదులుకుంటా నని, పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. మంగళవారం ఆయన టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిబిఐ అధికారుల మీదనే కేసులు పెట్టే అంత తెలివి తేటలు మీకు తప్ప మాకు లేవని ఆయన అన్నా రు.సిబిఐ వాళ్ళు అరెస్టు చేయడానికి వస్తే మీ అమ్మను అడ్డం పెట్టుకొని హాస్పిటల్ లో ఆడిన నాటకం, అంత తెలివి మాకు లేదు అన్నారు. సొంత వార్డు భాకరాపురం లో రోడ్లు వేయకుండా వదిలివేయడంతో భాకరాపురం ప్రజలు ఇబ్బందు లకు గురవుతున్నారన్నారు.పులివెందుల హౌసింగ్ లో 10% ఎక్కువ డబ్బులు డ్రా చేశామని వాళ్లే ఒప్పుకున్నారన్నారు.తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హై కోర్టులో స్టే వేసేటప్పుడు పులివెందుల హౌసింగ్ ను ఆ స్టే లో వేయకుండా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.ఇప్పుడు ఆ పది శాతం ఎక్కువ డ్రా చేసిన డబ్బులు ఎవరు కడతారని ఆ డబ్బులు మీరు కడతారా అని ఆయన ప్రశ్నించారు. స్థానిక అభివృద్ధిలో ఎంపీ అవినాష్ రెడ్డి పూర్తి వైఫల్యం చెందారన్నారు. పులివెందుల పేదలకు నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలు ఆగిపోవడానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆయన అనుచరులే ప్రధాన కారణ మన్నారు. కాంట్రాక్టర్ కు అదనపు చెల్లింపులు జరిగినందున వల్లే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారని ఆరోపించారు. లబ్ధిదారుల వద్ద ఇండ్ల పేరుతో రక్తం పిండి 35 వేల రూపాయలు వసూలు చేశారని ఆయన మండిపడ్డారు. మట్కా జూదము అక్రమ మైనింగ్ ఎంపీ అనుచరుల అస్తములో ఉన్నాయని వీటన్నిటిని ఆధారాలతో నిరూపిస్తానని ఆయన సవాల్ విసిరారు. గృహ నిర్మాణాల నిధుల దుర్వినియోగం భూకబ్జాల గురించి అడిగిన రెండు ప్రశ్నలకు ఎంపి సూటిగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, ఓబుల్ రెడ్డి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ప్రగతి - అదే సమాజ పురోగతి

### దివ్యాంగులకు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి హాట్ బాక్సుల (గృహోపకరణాల) వితరణ

ప్రజాభూమి, పులివెందుల
పులివెందులలో ఇటీవల జరిగిన అంధుల వరల్డ్ కప్ క్రికెట్ పోటీలలో, మన భారతీయ అంధ మహి ళా క్రికెటర్లు చూపిన ఆత్మస్థైర్యం, తెగువ, గెలుపు సాధించాలనే పట్టుదల, అంకితభావం, దేశభక్తి లాంటి అంశాలను స్ఫూర్తిగా తీసుకొని, దివ్యాంగులు అన్నిరంగాలలో రాణించాలని, అవయవాలు లేకపోయినా అద్భుతాలు సృష్టిస్తున్న మన ప్యారా ఒలంపిక్ పోటీలవిజేతలు మనందరికీ ఆదర్శశీ కావాలని, 1809, జనవరి 4న ఎక్కడో ఫ్రాన్స్ లో జన్మించి, తాను ఆవిష్కరించిన చుక్కలలిపి ద్వారా ప్రపంచానికే వెలుగునిచ్చిన మహనీయుడు లూయి బ్రెయిలీ, 1852 జనవరి 6న ఇదే రోజు మరణించా రని, ఎన్నిశతాబ్దాలు గడిచినా, బ్రెయిలీ కీర్తి ప్రతిష్టలు ఆచంద్ర తారార్కం, అజరామరంగా ఈవిశ్వం ఉన్నంతవరకు నిలిచి ఉంటాయని, ఆయనను ఆదర్శంగా తీసుకుని దివ్యాంగులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పులివెందుల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అంధవికలాంగుల ఆశాజ్యోతి లూయి బ్రెయిలీ 174వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరురోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీభవనంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయశాఖ సహాయసంచాలకులు అంబవరం ప్రభాకర్ రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మిక చైతన్యకారుడు పలగాని శివనాథ్ యాదవ్ తో కలిసి, బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి ఆర్థికసహాయంతో 20మంది దివ్యాంగులకు హాట్ బాక్సులు, స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డిని, ఆధ్యాత్మిక చైతన్యకారు డు పలగాని శివనాథ్ యాదవ్ రాజ్ ను వికలాం గుల నెట్ వర్క్ తరఫున దృశ్యాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ్ రెడ్డి, కార్యదర్శి సునీల్, లింగాల మండల వికలాం గుల సంఘం అధ్యక్షులు తమటం చంద్రఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టియు డైరీ,స్టడీమెటీరియల్ ఆవిష్కరణ ఎస్టియు

### స్టడీ మెటీరియల్ పది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం-ఎంఈఓలు ప్రేమ్ సాగర్, మస్తాన్ వలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఎస్టియు రూపొందించిన డైరీ మరియు స్టడీమెటీరియల్ ఉపాధ్యాయులకు,పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఎంఈఓలు పి.ఎం.ప్రేమ్ సాగర్, ఎస్.మస్తాన్ వలి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి.రమణయ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం కలసపాడులోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఎస్టియు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వి. సత్యనారాయణ, ఎం.బాలరాజునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్టీయూ డైరీ మరియు స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓలు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలోనే కాకుండా, విద్యార్థులకోసం స్టడీమెటీరియల్ రూపొందించడం ఒక మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. డైరీలో పొందుపరచిన అంశాలు కూడా ఉపాధ్యాయులకే కాకుండా ఉద్యోగులందరికీ ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. సమస్యలపట్ల,జీవోలపట్ల పూర్తి అవగాహన కలిగిన నాయకులు ఎస్టీయులో ఉండడం అభినందించదగ్గ విషయం అన్నారు.అదేవిధంగా సామాజిక సేవలో సైతం ఎస్టీయూ ముందంజలో ఉంటుందన్నారు. గత సంవత్సరం కూడా ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ పదో తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడి ఉత్తీర్ణతా శాతం, మార్కుల శాతం పెరగడంలో తోడ్పడిందన్నారు. ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలోని జిల్లా పరిషత్, కేజీబీవీ ఐదు ఉన్నత పాఠశాలల యందు పదో తరగతి చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థినీ,విద్యార్థులకు రెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కే.వెంకటసుబ్బారెడ్డి మరియు చెన్నారెడ్డిపల్లె ఆర్సీఎం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టి.గౌరీదేవిల సహకారంతో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.గొప్ప మనసుతో సహకారం అందించిన దాతలు ఇరువురికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వ పాఠశాలల యందు చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎస్టియు ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్,పుల్లయ్య, జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, వెంకటరెడ్డి, బాలరాజు, శ్రీనివాసులు,శివారెడ్డి, సత్యనారాయణ,ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,జిల్లాకమిటీ కన్వీనర్లు బి.ఎన్.వి.ప్రసాద్, జి.రమణారెడ్డి,మూల రామకృష్ణారెడ్డి, మండల ఆర్థిక కార్యదర్శి గురుప్రసాద్, వినోద్ కుమార్, మండలశాఖ గౌరవాధ్యక్షులు రమణ,భాస్కర్ రెడ్డి,గౌరవ సలహాదారులు నాగేశ్వరరావు, మండలశాఖ కార్యవర్గసభ్యులు రమాదేవి, గుల్జార్ బేగం, మణిమాల,శైలజ, వైష్ణవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.




### యర్రబల్లె చెరువుకు నీళ్లను ఆపండి - పంట పొలాలు మునిగిపోతున్నాయి -వెంకట్రామిరెడ్డిని కలిసిన రైతులు



ప్రజాభూమి,పులివెందుల
యర్రబల్లె చెరువుకు వస్తున్న నీటిని వెంటనే నిలుపుదల చేయించాలని ఎర్రబల్లె పంచాయితీ రైతులు మంగళవారం టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డిని కలసి కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యర్రబల్లె చెరువుకు గత రెండు నెలల నుండి నీళ్లు రావడంతో చెరువు పూర్తిగా నుండి పంట పొలాల్లో కి వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అరటిపంట పూర్తిగా కాయలతో ఉండడంతో తోటలలోకి నీళ్లు వెళితే పంటలు దెబ్బతింటాయని ఆయనకు వివరించారు. ఇందుకు స్పందిస్తూ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎర్రబెల్లి పంచాయ తీ రైతుల సమస్యను పులివెందుల టిడిపి నియో జకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తా అన్నారు. బుధవారం యర్రబల్లె చెరువు వద్దకు వచ్చి చెరువును పరిశీలిస్తామన్నారు. అధికారులతో మాట్లాడి మీకు తగు న్యాయం చేసే విధంగా బీటెక్ రవి చర్యలు తీసుకుంటారు అన్నారు.ఈ కార్యక్ర మంలో ఎర్రబల్లె పంచాయతీ రైతులు పాల్గొన్నారు.



# పేరుకు మాత్రమే రోడ్డు వెడల్పు

### నిద్రమత్తులో ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్లు పోతున్న ఆర్డీవో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఆవేదన



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్లలో గత రెండు సంవత్సరముల నుండి రోడ్డు పనులు జరుగుతున్నాయి ఎప్పటికీ రోడ్డు కంప్లీట్ అవుతుందో ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. చిరు వ్యాపారులు షాపు యజమానులు దినదినం గండంగా వ్యాపారం లేక నానా రకంగా అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ కాలువలు కొన్ని చోట్ల కంప్లీట్ అయినా కూడా వాటిపైన మట్టి తొలగించడానికి నెలలు గడుస్తున్నా పట్టించుకోని ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ ఎక్కడ కూడా సరైన కొలతలు లేక డ్రైనేజీ కాలువలు నిర్మించడం వల్ల . ట్రాఫిక్కు చాలా ఇబ్బందికరంగా మారింది. ఉదయము సాయంకాలం స్కూలు పిల్లలు ఉద్యోగస్తులు నానా అవస్థలు పడుతున్నారు కొందరు షాపు యజమానులు కాలువల పైనే తాపలు కట్టించుకుంటున్నారు దీని గురించి అడిగేవారే లేరు. ఇలాగే అందరూ కొనసాగితే రోడ్డు వెడల్పు చేసి కూడా ప్రయోజనం లేదు. కనీసం ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకొని రోడ్డు గురించి ఆలోచించి సంబందించిన అధికారులను ఇక్కడ నుంచి పంపిస్తే కానీ ఈ రోడ్డు కంప్లీట్ అయ్యే మార్గం కనిపించడం లేదు కాబట్టి తక్షణమే ఈ రోడ్డు గురించి ఎమర్జెన్సీ లాగా కంప్లీట్ చేయవలసిందిగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణి రావు, ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్, ఆఫీస్ సెక్రటరీ మల్లికార్జున రెడ్డి కోరుచున్నారు.

# పంట దిగుబడి పెంచేందుకు జీవ ఎరువులు అవసరం

### - జిల్లా వనరుల కేంద్రం ఏడిఎ అశోక్ రెడ్డి
### - రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం



ప్రజాభూమి, వేంపల్లె
నేల సారుప్యత, పంట దిగుబడి పెంచేందుకు జీవ ఎరువులు, ప్రకృతి కషాయాల వినియోగంలో ఎంతో అవసరమని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడిఎ) ఎస్.అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, ఆర్.పి.ఎల్ పథకం కింద రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల్లో పురుగు మందుల వాడకాన్ని తగ్గించి, జీవవైవిధ్యాన్ని కాపాడుతూ తెగుళ్ల నివారణకు జీవకీటక నాశినలను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి, కిసాన్ మిత్ర భాస్కర్, ఎఫ్ పీఓలు గాయత్రి, చంద్రశేఖర్ రెడ్డి, ధనుంజయరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి దినపత్రిక

### నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ
### -వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి



ప్రజాభూమి, వేముల
ప్రజాభూమి,దినపత్రికనూతన సంవత్సర క్యాలెండర్‌ను వేముల మండలంలో ఘనంగా , ఆవిష్కరించడం జరిగింది ,కార్యక్రమాన్ని , వైయస్సార్సీపి మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివారెడ్డి రెడ్డి ప్రారంభించారు, వేములమండలం ప్రజా భూమి రిపోర్టర్ శివ ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తొండూరు శ్రీనివాసులు యాదవ్, రాజా, శివనాథ్ యాదవ్ ... క్యాలెండర్ ప్రారంభోత్సవం సందర్భంగా, వార్తాపత్రిక సమాజానికి, సాంస్కృతిక విలువలకు ప్రతిబింబంగా పనిచేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేసింది. పత్రిక యొక్క సాంప్రదాయపరమైన మరియు ఆధునిక అంశాలను కలిపి రూపొందించిన కొత్త క్యాలెండర్ పాఠకులలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆశిస్తున్నాం.

# ఆక్రమణల తొలగింపు పై చర్యలు

### - హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ముందు ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టినట్లు హెచ్ఎం శ్రీనివాసుల రెడ్డి అన్నారు. మంగళవారం ఆ పాఠశాల ముందు జేసిబి ద్వారా ఆ ప్రాంతాన్ని చదును చేశారు. ఆ ప్రాంతంలో మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తామని, పాఠశాల ఆవరణం ముందు చెత్తాచెదారాన్ని వేయరాదని విజ్ఞప్తి చేశారు. అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు డక్కారమేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ, నిర్మాణ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్




ప్రజాభూమి ప్రతినిధి ఉ తిరుపతి కలెక్టరేట్: జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలపై పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, రోడ్డు భవనాల శాఖ ఎస్.ఈ రాజా నాయక్, రైల్వే ప్రాజెక్టు అధికారులు రాధాకృష్ణ, పావన మూర్తి, తిరుపతి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2 కు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై రేణిగుంట- పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట రేణిగుంట-పాకాల-తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్ట్ల పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, పీలేరు -కాలూరు, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు భాస్కర్, శివప్రసాద్ భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఆరోగ్యానికి సేంద్రియ వ్యవసాయమే సరైన మార్గం



ప్రజా భూమి ప్రతినిధి నారాయణ వనం భూమి ఆరోగ్యానికి సేంద్రియ వ్యవసాయం సరైన మార్గమని తిరుపతి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి అన్నారు. నారాయణవనం మండలంలోని అరణ్యం కండిగ పంచాయతీలో మంగళవారం రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం భూమి ఆరోగ్యమును మెరుగుపరిచి నాణ్యమైన దిగుబడిని అందిస్తుందని తద్వారా ఆహార భద్రతను, ఆరోగ్య భద్రతలను భావితరాలకు అందించవచ్చు అని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ అధిక రసాయన ఎరువులు వాడకం భూమిని చౌడు భూమిగా చేస్తుందని భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడుకుని చేపట్టాలని, సేంద్రియ ఎరువులు విరివిరిగా వాడుకోవాలని దాని వలన భూమి ఆరోగ్యమే కాక మనకు ఆరోగ్య భద్రత కూడా లభిస్తుందని తెలిపారు. అనంతరం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త దివ్య మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు అధికంగా ఎరువులను పురుగుమందులను వాడడం వలన భూమి ఆరోగ్యం క్షణించిందని భూమి ఉత్పాదక శక్తి కోల్పోయిందని దీనిని మెరుగుపరుచుకోవడానికి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవి ప్రసాద్, ఏపీసిఎన్ఎఫ్ ట్రైనర్లు, నిరోషా, ప్రభాకర్ వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టమూరు నూతన ఎస్సై నాగరాజుకు స్వాగతం

### ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తురాజా శాలువాతో సత్కారం

### మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్న ఎస్సై



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు చిట్టమూరు పోలీస్ స్టేషన్‌కి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తురాజా మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాయితీలు ఉండవని స్పష్టం చేశారు. ప్రజలు ఫిర్యాదులు ఉంటే నేరుగా రక్షణ వలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఎస్సైతో భద్రతా ఆశలు వ్యక్తం చేస్తూ, పోలీస్ ప్రజల మధ్య విశ్వాస వాతావరణం నెలకొల్పాలని కోరుకున్నారు. మండల ప్రజల భద్రతే తన మొదటి కర్తవ్యమని స్పష్టమైన సందేశం ఇచ్చారు.

## జంగాలపల్లిలో ప్రజారోగ్యానికి పెద్దపీట - విలేజ్ హెల్త్ సెంటర్ పనుల పునఃప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి- వెంకటగిరి టౌన్ వెంకటగిరి రూరల్ మండలం జంగాలపల్లి గ్రామంలో గత కొంతకాలంగా అసంపూర్ణంగా నిలిచిపోయిన విలేజ్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పూజా కార్యక్రమాలు నిర్వహించి తిరిగి ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, ప్రజారోగ్యమే పరమావధిగా ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, పనుల నాణ్యతలో రాజీ పడకూడదని సూచించారు.

## పంచాయతీ కార్యదర్శుల పెన్షన్ వినతి... - సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మార్పు కోరుతూ వినతిపత్రం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణలను శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లాలకు చెందిన ఏపీ ఎన్‌జీజీఓ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. 2003 సంవత్సరంలో ఒప్పంద పద్ధతిలో పంచాయతీ కార్యదర్శులుగా నియమితులై, తరువాత శాశ్వత నియామకం పొందిన ఉద్యోగులను 2017లో న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలప్రకారం సహభాగిత పెన్షన్ విధానం నుంచి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)కు మార్చాలని వినతిపత్రంలో కోరారు. న్యాయస్థాన ఉత్తర్వులను అమలు చేసి ఉద్యోగులకు పెన్షన్ భద్రత కల్పించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి అధ్యక్షుడుచెంచురత్నం యాదవ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎస్. సురేష్ బాబు, శ్రీకాళహస్తి సంఘటనా కార్యదర్శి వెంకట ముని, సంయుక్త కార్యదర్శి గోవిందస్వామి, రాయలసీమ పంచాయతీరాజ్ సేవల సంఘం అధ్యక్షుడు ఆనంద్‌బాబు పాల్గొన్నారు.. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా నేతలు కోరారు.



# గమ్యం ఏర్పాటు దిశగా మహిళా సంఘాలు

### - వెలుగు ఆధ్వర్యంలో మోడల్ మండల సమాఖ్య విజన్ బిల్డింగ్ శిక్షణ ప్రారంభం






ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మోడల్ మండల సమాఖ్య విజన్ బిల్డింగ్ మాడ్యూల్‌ఉ2పై గ్రామ సమాఖ్య లీడర్లకు నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మహిళా సంఘాల అభివృద్ధి, స్వావలంబన దిశగా కీలక అడుగుగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీయం మునెయ్య మాట్లాడుతూ, విజన్ బిల్డింగ్ మాడ్యూల్ మొదటి విడత శిక్షణను డిసెంబర్ 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామ సమాఖ్య లీడర్లు, వెలుగు సిబ్బంది కలిసి గ్రామ సంఘం స్థాయిలో రెండు రోజుల పాటు ఇంటర్‌ఫేస్ కార్యక్రమం ద్వారా గ్రూపు లీడర్లకు శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. గ్రామ స్థాయిలో లీడర్లు వ్యక్తిగత కలలు, కుటుంబ కలలు, గ్రామ కలలను రూపొందించుకుని, వాటి ఆధారంగా ప్రతి గ్రామం నుంచి గ్రామ సమాఖ్య లీడర్లు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషిస్తూ, మండల స్థాయిలో వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, గ్రామ అభివృద్ధి పరంగా అత్యుత్తమ స్థితికి చేరుకోవాలంటే ఎలాంటి లక్ష్యాలు నిర్దేశించుకోవాలి, వాటిని ఎలా సాధించుకోవాలి అనే అంశాలపై ఈ శిక్షణ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామ సమాఖ్య లీడర్లు గ్రూపులుగా ఏర్పడి, తమ తమ గ్రామాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను క్రోడీకరించి అందరి ముందు ప్రదర్శించారు. అన్ని టీమ్‌ల ప్రెజెంటేషన్ అనంతరం మండల స్థాయిలో వ్యక్తిగతం, కుటుంబం, గ్రామం అభివృద్ధికి అవసరమైన ప్రధాన లక్ష్యాలను సమగ్రంగా క్రోడీకరించి నిర్దేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీలు వెంకటరత్నం, జీవ, వీరజిన్న, పయని, అకౌంటెంట్లు హిమగిరిజ, శిరీష, మండల సమాఖ్య లీడర్లు శ్వేత, భారతి, లావణ్యతో పాటు మండలంలోని అన్ని గ్రామ సమాఖ్యల లీడర్లు పాల్గొన్నారు.

# తిరుచానూరు జడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాలు దారుణం

### - తినలేక ఇళ్ల నుంచి భోజనాలు తెచ్చుకుంటున్న విద్యార్థులు




ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు తిరుచానూరులోని జడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇస్కాన్ టెంపుల్ నుంచి సరఫరా అవుతున్న మిడ్‌డే మీల్స్ నాణ్యతలేకపోవడంతో వాటిని తినలేక చాలా మంది విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారీలు తెచ్చుకుని భోజనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై ప్రజాభూమి ప్రతినిధి స్వయంగా ఆ భోజనాన్ని పరిశీలించగా భోజనం పరిస్థితి చూసి మీడియా ప్రతినిధి నివ్వెర పోయారు. ఆ భోజనం స్కూల్ హెడ్మాస్టర్‌కు చూపించగా, "ఎప్పుడో ఒకసారి ఇలానే వస్తుందొ రోజూ కాదు" అంటూ విషయం దాటవేయడం గమనార్హం. గత వారం రోజులుగా అన్ని తరగతుల విద్యార్థులను విచారించగా, సగం మంది పిల్లలు "ఆ భోజనాలు తింటే కడుపునొప్పి వస్తాది, సరిగా అన్నం ఉడకదొ అందుకే మేము తినము" అని స్పష్టంగా చెప్పారు. కొందరు విద్యార్థులు వచ్చే భోజనాలను ఆవులకు, గేదెలకు ఆటోల్లో తీసుకెళ్తారని వెల్లడించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయాన్ని ముందే ఎందుకు చెప్పలేదని ప్రశ్నించగా, విద్యార్థులు భయంతో "చెప్పితే మా చేతులు, కాళ్లు వాచిపోయేలా కొడతారు" అంటూ తమ గోడును వినిపించారు. ముఖ్యంగా 9వ, 10వ తరగతి విద్యార్థులు డ్రిల్ మాస్టర్ తమపై శారీరక శిక్షలు విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. "ఈ రోజు పీరియడ్స్ ఉన్నాయి సారు అని చెప్పినా వినకుండా తొడల దగ్గర, కాళ్లపై కొడతారని తెలిపారు. ఆ పీటీ సార్ పేరు సురేంద్రబాబు అని విద్యార్థులు పేర్కొన్నారు. ఇదే సమయంలో పాఠ్య బోధన విషయంలోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. 9వ తరగతికి సంబంధించిన పాఠాలను కృష్ణవేణి మేడం సరిగా చెప్పడం లేదని, తరగతిలో విద్యార్థులతో కులదూషణలతో మాట్లాడుతున్నారని పిల్లలు ఆరోపించారు. ఆమె బోధన వల్ల తమకు పాఠాలు అర్థం కావడం లేదని విద్యార్థులు వివరించారు. అలాగే మాథ్స్ టీచర్ వెంకటరత్నం పాఠాలు స్పష్టంగా బోధించడం లేదని విద్యార్థులు తెలిపారు. ఐఎఫ్బి ప్యానెల్‌ను చూస్తూ మాత్రమే పాఠాలు చెప్తారని, ఆ విధానం తమకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ప్రతి శనివారం తిరుచానూరు సర్పంచ్. రామచంద్ర రెడ్డి నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి స్కూల్ పిల్లలు వచ్చి భోజనం చేస్తున్నారు. "స్కూల్‌లో భోజనాలు బాగోలేదు, అందుకే ఇక్కడ తింటాము లేదా ఇంట్లో నుంచి తెచ్చుకుంటాము" అని విద్యార్థులు వెల్లడించడం గమనార్హం. పిల్లల ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి మిడ్‌డే మీల్స్ నాణ్యత, పాఠశాలలో శారీరక శిక్షలు, ఉపాధ్యాయుల బోధన విధానాలపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తిరుచానూరు సర్పంచ్ సతీమణి. మధు రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి : తిరుచానూరు తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధు రెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకుని శుభాకాంక్షల వెల్లువ వెల్లువెత్తింది. ఈ సందర్భంగా బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ యాగానంద రెడ్డి ఆమెకు పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె మరింత చురుగ్గా పాల్గొని ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, గ్రామ పెద్దలు కలిస్సి. మధు రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అందరితో ఆప్యాయంగా మెలుగుతూ, సేవాభావంతో ముందుకు సాగుతున్న ఆమెకు గ్రామ ప్రజల నుంచి ఆదరణ లభిస్తోంది. ఈ జన్మదిన వేడుకలు సంతోషకరమైన, ఆత్మీయ వాతావరణంలో ఆనందంగా నిర్వహించబడ్డాయి.

## సాయి కృష్ణ యాచంద్రతో నేదురుమల్లి భేటీ...





ప్రజా భూమి ప్రతినిధి- వెంకటగిరి టౌన్ తిరుపతి జిల్లావెంకటగిరి రాజ కుటుంబాకుడు, మాజీ ఎమ్మెల్యే, ఎస్వీబీసీ మాజీ చైర్మన్ డాక్టర్ వి బి సాయి కృష్ణ యాచేంద్ర ను మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

## సంక్రాంతి సందర్భంగా పల్లెల్లో కొత్త శోభ

### - మాజీ గ్రంథలయ శాఖ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు



ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని నెలవాయి గ్రామ పంచాయతీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విస్తృత స్థాయిలో గ్రామాభివృద్ధి, శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పండుగ వేళ గ్రామం పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా కనిపించాలనే ఉద్దేశంతో గ్రామంలోని పలు వీధుల్లో రోడ్డు ప్రక్కల పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమాలు నెలవాయి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల కన్నయ్య నాయుడు పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. గ్రామ సుందరీకరణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు కూడా ఈ చర్యలు ఎంతగానో దోహదపడతాయని వారు తెలిపారు. సంక్రాంతి పండుగను గ్రామ ప్రజలు ఆనందంగా జరుపుకునేలా ముందస్తుగా ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, ఉప వీధులు శుభ్రంగా మారడంతో పల్లెకు కొత్త కళ వచ్చింది. ముఖ్యంగా రోడ్డు పక్కల ఉన్న ముళ్ల మొక్కలు, చెత్త తొలగింపుతో రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయని గ్రామస్తులు తెలిపారు.

# తిరుపతిలోని సిద్ధ వైద్య పరిశోధన విభాగంలో జాతీయ 9వ సిద్ధ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ అనుబంధంగా వున్న సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ సిద్ధ ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో స్విమ్స్ హాస్పిటల్ ఆవరణలోని సిద్ధ క్లినిక్ రీసెర్చ్ యూనిట్ తిరుపతి వారి ఆధ్వర్యంలో 9వ సిద్ధ జాతీయ దినోత్సవం మంగళవారం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. తిరుపతి సిద్ధ ఇన్చార్జ్ డా. సామ్రాజ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జనవరి 6వ తేదిన సిద్ధ వైద్య పితామహుడైన సిద్దార్ అగస్యర్ జన్మదినం పురస్కరించుకొని వేడుకను నిర్వహించమని, థీమ్ గ్లోబర్ హెల్త్ కోసం సిద్ధ అని తెలిపారు. సిద్ధ వైద్య విధానం వ్యాధి నివారణ మరియు ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని వ్యాఖ్యానించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి ఆహారాన్ని ఔషధంగా ఉపయోగించడంపై దృష్టిని సారిస్తూ సిద్ధ ఆహార్ సాంప్రదాయ సిద్ధ ఆహార భావనలు ప్రజలలో ప్రచారం చేయబడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందిన మందార టీని ఆహారపు అలవాట్లపై అవగాహనలో భాగంగా ప్రజలకు పంపిణీ చేశారు. సిద్ధ వర్మ చికిత్స, దాని సూత్రాలు, వైద్య ప్రాముఖ్యతపై విద్యా సెషన్లు నిర్వహించామన్నారు.




అలాగే సిద్ధ మెడికల్ క్యాంపులు ప్రతి నెల నిర్వహిస్తున్నామని దీనికి ప్రజల నుండి విశేష స్పందన వస్తోందన్నారు. ఎల్లవేళల మాకు సహాయ సహకారాలు అందిస్తున్నా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ వివిధ విభాగాధిపతులకు మేము ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నమన్నారు. స్విమ్స్ డైరెక్టర్–కమ్–వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్య సంరక్షణలో సిద్ధ వైద్యం పాత్రను వివరించారు. సిద్ధ వైద్యం యొక్క ముఖ్య లక్షణాలలో ములికలు, ములిక లోహ మిశ్రమాలు, బహ్య చికిత్సలు, వర్మం, యోగా, ఆహార నియమాలు సిద్ధ ఆహార్, జీవనశైలి మార్పుల వలన ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాలు టీటీడీయొక్క శ్వేత మాజీ డైరెక్టర్ భూమన సుబ్రహ్మణ్యం రెడ్డి అదే రోజు సిద్ధ యూనిట్ను సందర్శించి, పేషంట్లతో సంభాషించారు. ఈ సందర్భంగా సిద్ధ క్లినిక్ యూనిట్ వలన పేషంటకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఖూనీ చేస్తోంది

- మంచి పాలన అందించే కాంగ్రెస్కు అండగా నిలవండి
- ఏపీ యువజన కాంగ్రెస్ ఎన్నికలకు ఏడు నుంచి నామినేషన్ల స్వీకరణ – జెడ్ ఆర్ వో త్రిబుల్ వన్

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి



బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, అన్నదమ్ముల కలసి జీవిస్తున్న వారి మధ్య కులమతాల పేరుతో చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని జెడ్ ఆర్ వో త్రిబుల్ వన్ మండిపడ్డారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తోందన్నారు. దేశ ప్రజలు ఏం తినాలి, ఎలాంటి దుస్తులు వేసుకోవాలి, ఏ మతం అనుసరించాలి అని తానే నిర్ణయిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పాలన దేశానికి అత్యవసరమని దీనిని గుర్తించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత యువజన కాంగ్రెస్లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించాలని ఏఐసిసి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే తాను జెడ్ ఆర్ వోగా నియమితుడై ఎన్నికల నిర్వహణకు రావడం జరిగిందని తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు యువజన కాంగ్రెస్ లో మండల, అసెంబ్లీ కమిటీలకు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. 21వ తేదీ నాటికి నామినేషన్ల స్వీకరణ పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 7 నుంచి 19వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని కూడా స్వీకరిస్తామన్నారు. ఈ ప్రక్రియ అంతా ఆన్లైన్ లోనే పూర్తవుతుందని ఆయన వివరించారు. 35 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు ఈ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులని ఆయన చెప్పారు. రాష్ట్రంలో తిరుపతి, ప్రకాశం, విజయనగరం జిల్లాలు ఎస్సీలకు రిజర్వేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి కార్యకర్త దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జనవరి 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ఆంధ్ర రాష్ట్ర యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలియజేశారు. యువజన కాంగ్రెస్ సభ్యత్వం ఉన్నవారు ఒక్కొక్కరు 6 ఓట్లు వేయాల్సి ఉంటుందని తెలిపారు. సభ్యత్వం ప్రక్రియలు కూడా ఆన్లైన్లో జరుగుతుందని అన్నారు. దేశంలో అత్యంత ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించబడుతున్నది యువజన కాంగ్రెస్ మాత్రమే అన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయస్థాయికి రాజకీయంగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అత్యుత్తమ అవకాశం కల్పిస్తోందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు బాల గురవం బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఒకటి రాజ్యాంగబద్ధంగా సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తోందని వివరించారు. విద్యార్థి, యువజన, మహిళ ఇతర విభాగాల అన్నింటికీ ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిరుస్తోందని వివరించారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కులమతాలకు పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు రాజకీయంగా ఎదగడానికి మంచి వేదిక అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో గౌడపేరు చిట్టిబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గురవం బాబు, పీసీసీ జనరల్ సెక్రటరీ తమటం వెంకట నర్సింహులు, శ్రీ కాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ తలపామోదర్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిన్నే మల్లికార్జున్, తిరుపతి సిటీ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బివి గౌడ్, తిరుపతి జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు రిలే నిరాహార దీక్ష వెంకటగిరి పట్టణం కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్

ప్రజా భూమి ప్రతినిధి– వెంకటగిరి టౌన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ పిలుపుమేరకు తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్ పరిధిలోని వెంకటగిరి, లాలాపేట, యాతలూరు, లింగసముద్రం, ఆల్తూరుపాడు, మోపూరు, గొల్లపల్లి, మాధవయ్య పాలెం, దగ్గోలు, దక్కిలి, యాచవారం, నిడిగల్లు, బైరవరం , కుందాం, మోపూరు పి ఎస్ సి ఎస్ వారు యొక్క డిమాండ్స్ పై రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి వెంకటగిరి. బ్రాంచి మేనేజర్ మరియు బ్యాంకు సిబ్బంది మద్దత్తు తెలిపినారు. ఈ సందర్భంగా సహకార సంఘాల నెల్లూరు జిల్లా ఉద్యోగుల యూనియన్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ జీ.ఓ.నెం.36 వెంటనే అమలుపరిచి, 2019, 2024 తాలుకు పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేసి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలి. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సిలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలి. సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి. ఉద్యోగులకు 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా ను కల్పించి, ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలి. 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులందరిని పర్మినెంట్ చేసి, వారికి కూడ హెచ్.ఆర్ పాలసి అమలు చేయాలి. అనేక సంఘాలలో ఉద్యోగుల జీతాలను డ్యూటు పద్దుల నందు ఉంచడం జరిగింది. ఉద్యోగుల డ్యూటు పద్దులను రద్దు చేయ్యాలి. ఈ కార్యక్రమంలో జి .వెంకటేశ్వర్లు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ, ఎన్ ప్రతాప్ జిల్లా ఆర్గనైజర్, బ్రాంచ్ ఆర్గనైజర్ సిద్దేశ్ యాదవ్ మరియు 15 సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్ లపై దిశా నిర్దేశం

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూపరిపాలన చీఫ్ కమీషనర్ జి. జయలక్ష్మి






ప్రజాభూమి ప్రతినిధి ఉ తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ క్లినిక్, భూపరిపాలనకు సంబందించిన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో భూపరిపాలన చీఫ్ కమీషనర్ జి. జయలక్ష్మితో కలసి వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్. తిరుపతి, జనవరి 06: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుండి భూపరిపాలన, రెవెన్యూ లకు సంబందించి రెవెన్యూ క్లినిక్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ గారు నిర్వహించగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకరేశ్వర్ పాల్గొన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పి జి ఆర్ ఎస్, మీ భూమి మీ హక్కు సంబందించి రెవెన్యూ క్లినిక్ ల నందు ఆడంగల్, 22 ఏ,వెబ్ ల్యాండ్, ఓ ఆర్ సి ఎమ్ ఎస్, మీ సేవ, డిజిటల్ – పిజికల్ రికార్డ్స్, రీ సర్వే, ఐ వి ఆర్ ఎస్, ఆర్ ఓ ఆర్ మరియు ఎఫ్ లైన్, మ్యుటేషన్స్, జీరో ఖాతా, జాయింట్ ఎల్ పి ఎమ్, క్యాస్ట్ వెరిఫికేషన్, వాటర్ టాక్స్ తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ గారు దిశా నిర్దేశం చేసారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు. తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, తిరుపతి తహసీల్దార్ సురేష్,సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకపై అక్రమ కేసులు – న్యాయస్థానాన్ని గౌరవించి హాజరైన కూటమి నేతలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లోకసభ ఉప ఎన్నికల సమయంలో ప్రశ్నించే గొంతుకను అణిచివేయాలనే ఉద్దేశంతో తమపై తప్పుడు కేసులు బనాయించారని శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈరోజు కూటమి కుటుంబ సభ్యులతో కలిసి న్యాయస్థానం ఎదుట హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాసరం రమేష్ మాట్లాడుతూ, అప్పటి అధికార యంత్రాంగాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న మధుసూదన్ రెడ్డి ప్రశ్నించే స్వరాలను అణిచే ప్రయత్నం చేశారని, భౌతిక దాడులు చేయించి ఎస్సీ ఎస్టీ 307 వంటి తీవ్రమైన సెక్షన్లతో అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన హేళనగా పేర్కొన్నారు. అక్రమాలకు ప్రజలే గట్టి సమాధానం ఇచ్చారని, 2025 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికు ప్రజలు నాభూతో నాభవిష్యత్తు అన్నట్లుగా చరిత్రలో ఎప్పుడూ లేని అధిక మెజారిటీతో తీర్పు ఇచ్చారని తెలిపారు. ఈ దినం న్యాయస్థానాన్ని గౌరవిస్తూ న్యాయమూర్తి ఎదుట హాజరైన అనంతరం, కేసును మార్చి 10వ తేదీకి వాయిదా వేస్తూ వ్యవస్థలను గౌరవించి ముందుకు సాగాలని న్యాయమూర్తి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్రం కిషోర్, అమరనాథ్, కోనేటి అయ్యప్ప, కట్టికం చందు, హరి, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కళత్తూరు గ్రామ సభ సమావేశంలో జనసేన థమస్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం మరియు వికాషిత్ భారత్ జి రామ్ జి గురించి మార్పులపై ,విధి విధానాల ఉపయోగల పై,అవగాహన పంచాయతీ సెక్రటరీ, మరియు స్పెషల్ ఆఫీసర్ ఏఓ కల్పించడం జరిగింది. సూచనలు, సలహాలు కేవీబీపపురం జనసేన పార్టీ అధ్యక్షులు వి థమస్ గత ప్రభుత్వం రద్దు చేసినా పథకాలను తెలియజేస్తూ, వేసవి కాలంలో అదనంగా 30% కూలి చెల్లింపు, 3 కిలో మీటర్ ట్రాన్స్ పోర్ట్ ఛార్జల చెల్లింపు, మేటుకు మరియు వికలాంగులకు రెండుంతలా కూలీలు చెల్లింపు, పనిముట్లు టెంటుహౌస్ రెంటు బాడుగలు చెల్లింంపూలు పునః ప్రసాదించాలని చెబుతూ, రాతపూర్వకంగా కోరడం జరిగింది. పెంగాణి గుంట చేరువు కట్టక్రింద, ఉన్న సెటిల్మెంట్ వ్యవసాయ సాగు భూమి,నీటి ఊటగా మారి వ్యవసాయం చేయాలెక ఉన్నం, వేసవికాలంలో కూడా చేపల పెంపకానికి నీరు నిల్వచేయడంవాళ్ళల్ల ఈ లాంటి పరిస్థితి నెలకొంటుంది,సంబంధిత అధికారుల దృష్టికి, తీస్కుల్లి రాతులకు న్యాయం చెయ్యాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలొ జనసేన, టీడీపీ నాయకులు వెంకట్ రెడ్డి,సందీప్,విజయ్ స్టాలిన్,విమల,వెంకటేష్,అఖిల్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా భాగస్వామ్యంతో సమిష్టి అభివృద్ధి

## – సెర్ఫ్ సహాయ ప్రాజెక్టు అధికారి టి.ధనంజయ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

మహిళా సంఘాల భాగస్వామ్యం తో నారాయణ వనం మండలాన్ని మోడల్ మండలంగా అభివృద్ధి సాదిద్దామని సెర్ఫ్ సహాయ ప్రాజెక్ట్ అధికారి టి. ధనంజయ రెడ్డి పిలుపునిచ్చారు. ఎం ఎస్ అధ్యక్షరాలు రామ తులసి అధ్యక్షతన మండల కేంద్రమైననారాయణవనంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఎం ఎస్ కార్యవర్గ సభ్యులకు ఎంసి ఎల్ ఎఫ్ఎస్ రెండవ మాడ్యూల్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మొదటి దశలో పంచాయతీలోని విఓ వారీగా చేపట్టిన వ్యక్తిగత కల, కుటుంబ కల, గ్రామం కలలను సమ్మిళితం చేసి ప్రణాళిక తయారు చేయడమైనది. మహిళలు అభివృద్ధిలో ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేవిధంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు మహిళాసంఘాల సభ్యులు చేపట్టాలని,ప్రతి మహిళ విద్యా, వైద్యశీ, మౌలిక వసతులు, పారుశుద్యంపై అవగాహన పొంది ఆర్థికంగాను, సామాజికంగానూ, నాయకత్వ పరంగాను అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడ్ బ్లాక్ ద్వారా నూతన వ్యాపారాలు ప్రారంభం, డ్రగ్స్ నిర్మూలన, జెండర్ కార్యక్రమాల అవగాహనకు మహిళలచే ప్రతిజ్ఞ కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిసిలు నాగేంద్రరావు, రాజేశ్వరి,అరుణ్ కుమార్,నిమ్మి,అకౌంటెంట్ మల్లిక, మండల సమైక్య అధ్యక్షలు రామతులసి, కార్యదర్శి శాంతి,కోశాధికారి జ్యోతి పాలకవర్గ సభ్యులు, వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



నిజామాబాద్ కు చెందిన కటకం శ్రీనివాస్ అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం ఉదయం రూ. 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

# ముక్కంటి సేవలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

## – విమానాశ్రయానికి వెళ్తూ స్వామివారి ఆశీస్సులు పొందిన దేవాదాయ శాఖ మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీ కాళహస్తి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. మంగళవారం తిరుపతి విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో మారిషస్ దేశాధ్యక్షుడు ధరంబీర్ గోకుల్ శ్రీకాళహస్తి దర్శనార్థం విచ్చేస్తున్న నేపథ్యంలో, ఆయనను తిరుపతి విమానాశ్రయంలో స్వాగతించేందుకు వెళ్తూ మార్గమధ్యంలో స్వామివారి సన్నిధిని సందర్శించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, శైలజ, కార్యనిర్వాహణాధికారి బాపిరెడ్డి తదితర అధికారులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, వేద పండితులు, తిరుపతి ఆర్ జె సి చంద్రశేఖర ఆజాద్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ ,

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి,**



ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులులోకి తెచ్చి వాటి పరిష్కారానికి ప్రజాభూమి పాటుపడుతోందని ఉప్పలగుప్తం ఎంపీడీవో కృష్ణ వెంకట ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో ప్రజాభూమి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీకలర్లో ప్రజాభూమి క్యాలెండర్ ను అందరిని ఆకట్టుకుంటుందని , ప్రజాపత్రికా గా ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు , ప్రజాభూమి విలేకరులు సిబ్బంది పాఠకులకు ఆయన ఎంపిడిఓ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లల సమాఖ్య అధ్యక్షులు కడిమి చిన్నవరాజు,మునిపల్లి సర్పంచ్ ఎర్రంశెట్టి రామచంద్రరావు, మండల పరిషత్ ఏఓ బిహెచ్ తులసీ కృష్ణ ,ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ,

## నన్నయకు ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫిట్

**వీసీని అభినందించిన మంత్రి నారా లోకేష్**
**వర్సిటీలలో తొలిసారి ఫైవ్ స్టార్ రేటింగ్ సర్టిఫిట్**
**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**




ఉన్నత విద్యలో అత్యుత్తమ పనితీరు నిబద్ధతకు గుర్తింపుగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫిట్ లభించింది. విశ్వవిద్యాలయాల్లో తొలిసారిగా నన్నయ విశ్వవిద్యాలయానికి దక్కిన ఈ గౌరవ సర్టిఫిట్టును రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి ప్రదానం చేసి అభినందించారు. సోమవారం విజయవాడలో జరిగిన వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి(హెచ్.ఆర్.డి.), ఐ.టి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫిట్ ను అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ హిమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ సంస్థ విశ్వవిద్యాలయాల్లో తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫిట్ ను ఇచ్చిందన్నారు. హిమ్ ఇంటర్నేషనల్ నిపుణుల అంచనా బృందం నిర్వహించిన సమగ్ర మూల్యాంకనం తర్వాత ఈ సర్టిఫికేషన్ లభించిందని చెప్పారు. అధ్యాపకుల పనితీరు విద్యార్థుల ఫలితాలు వంటి అకడమిక్ ఎక్సలెన్స్, క్యాంపస్ పర్యావరణం వంటి గ్రీన్ ఇనిషియేటివ్లు మరియు సస్టైనబిలిటీ ప్రాక్టీసెస్, బి.ఇడి లో నూరు శాతం విద్యా ఫలితాలు వంటి వివిధ కేటగిరిలలో క్షుణ్ణంగా పరిశీలించి ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫిట్ విడుదల చేశారని చెప్పారు. ఈ సర్టిఫిట్ ను విద్యాశాఖలో విజనరీ నాయకుడైన మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. విశ్వవిద్యాలయాలు నాణ్యత ప్రమాణాలు పెంచాలని, ఉపాధి కల్పించే వారధులుగా మారని, నాక్, ఎన్.ఆర్.ఎఫ్.ఐ.ర్యాంకింగ్స్ సాధించాలని, ఏఐ, క్వాంటం టెక్నాలజీ, ఆటోమేషన్ వంటి అంశాలలో వర్సిటీలు ముందుండాలని మంత్రి స్ఫూర్తిని నింపారని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఏడు యూనివర్సిటీ కాలేజ్ క్యాంపస్ లతో, సుమారు 320 అనుబంధ కళాశాలలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయంగా పేరొందిందని, ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరూ సమష్టిగా సహకరించాలని కోరారు. తాను బాధ్యతలు చేపట్టిన సంవత్సరం పూర్తి కాకుండానే క్యాంపస్ ను సుందరీకరించడం, విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపే కార్యక్రమాలు చేపట్టడం, క్యాంపస్ అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేయడంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐదు ఐ.ఎస్.ఓ. సర్టిఫిట్లు లభించాయన్నారు. విశ్వవిద్యాలయానికి దక్కిన ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫిట్ మరింత బాధ్యతను పెంచుతుందని, ఇదే స్ఫూర్తితో అందరూ విశ్వవిద్యాలయ అభివృద్దే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ.

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా భారత పార్లమెంట్ వికసిత భారత్ రోజ్ గార్ మరియు అజీవికా మిషన్(గ్రామీణ) చట్టం 2025 ఆమోదించబడిందని సర్పంచ్ ఈసందర్భంగా తెలియజేశారు.ఈ చట్టాన్ని ఉపాధి శ్రామికుల ఉపాధి కోసం స్థిరమైన జీవనోపాధి అవకాశాలతో పాటు సామాజిక ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని భారత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ దీనిని ఆమోదించిందని సర్పంచ్ పేర్కొన్నారు.ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం,నిరుద్యోగ భృతి, సమయానికి వేతనాలు చెల్లింపులు వంటి పలు అంశాల గురించి సర్పంచ్ గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఏం.జి.ఓ వీరభద్రరావు మాట్లాడుతూ పారిశుద్యంపై గ్రామస్థులతో చర్చించారు.అనంతరం మండల రెవిన్యూ సిబ్బంది ఆర్.ఐ వాసంశెట్టి సత్య దేవ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పంపన రామారావు గ్రామ సభలో పాల్గొని రైతులకు రాజముద్రతో ప్రింట్ వేసిన కొత్త పాస్ పుస్తకాలను సర్పంచ్ సతీష్ రావు,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు చేతులమీదుగా అందించారు.సర్వేలోగాని పాస్ పుస్తకాల ప్రింట్ లోపాలు ఏమైనా ఉంటే సరి చేయనున్నట్లు గ్రామస్థులకు ఆర్.ఐ ప్రసాద్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి,వి.ఆర్.ఓ నరహరిశెట్టి సత్తిబాబు సచివాలయం రెవిన్యూ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు

## : నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## – జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మంగళవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు.జిల్లాలోని ఎస్.హెచ్.ఓ (ూనూ)లు మరియు పోలీస్ సిబ్బంది ప్రధాన కూడళ్లలో తనిఖీలు చేపట్టి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు ప్రధానంగా వయసు నిండకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి, మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ లేని వారికి జరిమానా విధించడంతో పాటు ప్రాణ రక్షణలో హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు.నిబంధనలకు విరుద్ధంగా అతి వేగంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకున్నారు.కేవలం జరిమానాలు విధించడమే కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. రహదారి నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు.ప్రజల రక్షణే మా ప్రాధాన్యత. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. ముఖ్యంగా యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, హెల్మెట్ మరియు వాహన పత్రాలను కలిగి ఉండాలిc అని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కోనసీమ గ్యాస్ నిక్షపాలపై కుట్ర....



**మోరీ–5 ప్రమాదంతో బయటపడ్డ వేల కోట్ల కుంభకోణం...**
**జీవి హర్ష కుమార్**
**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

రాజోలు మండలం మోరీ–5 (మోరి –5) బావి వద్ద జరిగిన గ్యాస్ లీక్ సంఘటన కేవలం సాంకేతిక లోపం కాదు, ఇది ఓఎన్జీసీ ( ఓఎన్జిసి ) లోని కొందరు ఉన్నతాధికారులు మరియు ప్రైవేటు సంస్థలు కలిసి ఆడుతున్న వేల కోట్ల రూపాయల నాటకానికి నిదర్శనం. ఓఎన్జీసీ తరపున డీప్ ఇండస్ట్రీస్ (డీప్ ఇండస్ట్రీస్ ) విడుదల చేసిన టెండర్ డాక్యుమెంట్ (ఇ×ూ/ూజుజ/జూ–16/01) ప్రకారం, మోరీ ఫీల్డ్ నుండి రోజుకు కేవలం 2 వేల ఎస్సీ ఎం డి గ్యాస్ మాత్రమే వస్తుందని పేర్కొన్నారు. కానీ నిన్నటి ప్రమాదం తర్వాత కలెక్టర్ ప్రకటించిన వివరాల ప్రకారం, ఆ బావిలో 40 వేల ఎం టి (సుమారు 5.25 కోట్ల క్యూబిక్ మీటర్ల) నిల్వలు ఉన్నాయి. అంటే టెండర్లో చూపిన దానికంటే వేల రెట్లు ఎక్కువ గ్యాస్ అక్కడ ఉంది. కేవలం 2 వేల ఎస్ సి ఎం డి గ్యాస్ అంటే ఏడాదికి సుమారు రూ. 3.4 కోట్ల విలువైన గ్యాస్ మాత్రమే వస్తుందని రిపోర్టులు ఇచ్చి, దాని నిర్వహణను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టారు. కానీ వాస్తవంగా అక్కడ ఉన్న 40 వేల ఎం టి గ్యాస్ విలువ మార్కెట్ ధర ప్రకారం రూ. 250 కోట్లరూపాయలు పైమాటే! ఈ భారీ వ్యత్యాసాన్ని ఎందుకు దాచిపెట్టారు? అధిక ఒత్తిడి (హై ప్రెషర్ ) ఉన్న బావులను కూడా మెచ్యూర్ బావులు (ముసలి బావులు) గా ముద్ర వేసి ప్రైవేటు ఆపరేటర్లకు అప్పగించారు. 2017–18లో రాజమండ్రి అసెట్ మేనేజర్గా ఉన్న డీఎంఆర్ శేఖర్ హయాంలోనే ఈ తప్పుడు రిపోర్టుల తయారీకి పునాది పడింది. ఆయన పదవీ విరమణ తర్వాత, ఆయనకు సన్నిహితంగా ఉండే వ్యక్తులు, సంస్థలే ఈ టెండర్లను దక్కించుకోవడం వెనుక ఉన్న మర్మమేమిటి? ప్రైవేటు శక్తుల ప్రమేయం ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో రిలయన్స్ ప్రతినిధులుగా చలామణీ అవుతున్న కొందరు వ్యక్తులు మరియు డీప్ ఇండస్ట్రీస్ మధ్య ఉన్న సంబంధాలపై సమగ్ర విచారణ జరగాలి. తక్కువ నిల్వలు ఉన్నాయని చెప్పి, వేల కోట్ల విలువైన దేశ సంపదను ప్రైవేటు వ్యక్తుల పరం చేస్తున్నారు.మా డిమాండ్లు సి ఏ 16 క్లస్టర్ కింద డీప్ ఇండస్ట్రీస్ ( డి ఈ ఎస్ పి ఎల్) కు ఇచ్చిన అన్ని టెండర్లను తక్షణమే రద్దు చేయాలి. మోరీ–5 సహా కోనసీమలోని అన్ని బావుల అసలు సామర్థ్యంపై స్వతంత్ర సాంకేతిక బృందంతో విచారణ జరిపించి శ్వేతపత్రం విడుదల చేయాలి.తప్పుడు రిపోర్టులు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన అధికారులపై మరియు ప్రైవేటు సంస్థలపై సీబీఐ (సిబిఐ ) విచారణ జరిపించాలి.ప్రజల ఆస్తి అయిన గ్యాస్ నిక్షపాలను ప్రైవేటు వ్యక్తులు దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం. త్వరలోనే దీనిపై న్యాయపోరాటం చేస్తాం. అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యుడు జివి హర్ష కుమార్ అడిగిన గణాంకాల విశ్లేషణఈ విధంగా ఉంది.(మీ అవగాహన కోసం) 1 ఎం టి (మెట్రిక్ టాన్)ొ సుమారు 1,314 ఎస్ సి ఎం (క్యూబిక్ మీటర్స్ ).కలెక్టర్ చెప్పిన 40,000 ఎం టిొ 5,25,60,000 ఎస్ సి ఎం (5.25 కోట్ల క్యూబిక్ మీటర్లు)టెండర్లో మోరీ బావి సామర్థ్యం: 2,000 ఎస్ సి ఎం డి (రోజుకు).మొత్తం 5 ఏళ్ల కాలానికి టెండర్లో చూపిన గ్యాస్ 2,000 ఇ 365 ఇ 5ొ 36,50,000 ఎస్ సి ఎం తేడా టెండర్లో కేవలం 36.5 లక్షల ఎస్ సి ఎం గ్యాస్ మాత్రమే ఉంటుందని చెబితే, వాస్తవంగా అక్కడ 525 లక్షల ఎస్ సి ఎం గ్యాస్ ఉంది. అంటే వాస్తవ నిల్వలు టెండర్లో చూపిన దానికంటే దాదాపు 14 రెట్లు ఎక్కువ...?

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.

**ప్రత్తిపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి**
**జోకా అమృత.**
**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



ఎరువులను అధిక ధరలకు విక్రయించిన,కృత్రిమ కొరత సృష్టించిన కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి జోకా అమృత హెచ్చరించారు మంగళవారం ప్రతిపాడు మండలంలోని శరభవరం, ొజ్జనపూడి,చింతలూరు గ్రామాలలో హెూల్ సేల్ రిటైల్ ఎరువుల షాపులను ఆమె తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల ధరలను ఎం.ఆర్.పీ.ధర కు మాత్రమే విక్రయించాలని అన్నారు..అధిక ధరలకు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా షాప్ లలో నిల్వలను తనిఖి చేసి డీలర్ వద్ద ఉన్న ఎరువులు పురుగు మందులు కి సంబంధించి ప్రస్తుతం స్టాక్ వాటి ధరలు రైతులకు తెలిసేలా ధరల పట్టిక ప్రదర్శించాలన్నారు. రైతులు ప్రభుత్వం పంపిణీ చేసే యూరియా కార్డు ల ద్వారానే యూరియా కొనుగోలు చేయాలని,డీలర్ వద్ద కొనుగోలు చేసిన వాటికి తప్పకుండా తగిన బిల్లులను తీసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కోటి సందర్భంగా పట్టణంలో భారీ అన్నదాన సమారాధన.

**భారీగా తరలివచ్చిన భక్తులు.**
**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**



రామచంద్రపురం పట్టణంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని భారీ అన్నదాన సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈమేరకు మంగళవారం రామచంద్రపురంలో రాజగోపాల్ సెంటర్లో వేంచేసి ఉన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్న ప్రసాద్ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు . భారీఎత్తున జరిగిన ఈ అన్న సమారాధాన కార్యక్రమంలో రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,బిజెపి నాయకులు కొట్టు వాడ హరిబాబు,లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గన్నమన్ని చక్రవర్తి , పడాల సూరిబాబు దొడ్డ దుర్గాప్రసాద్ తదితరు పట్టణ ప్రముఖులు ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## అనేక కారణాలతో పోలవరం నిర్వాసితులు ఇబ్బందికి గురి చేస్తున్న అధికారులు..

**బ్యాంకు ఖాతాలో డబ్బు జమ చేయడం లేదు అని పివో కి వినతిపత్రం టిడిపి ఆధ్వర్యంలో**
**ప్రజా భూమి ప్రతినిధి**
**కూనవరం..**



మండలంలోని టిడిపి అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ రావు మండల ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి మడకం చిన్ని బట్టు భాస్కర్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు సోడే ముత్తయ్య బూత్ ఇంచార్జి ఆధ్వర్యంలో కూనవరం మండలం కుల్లపాడు, టేకు భక, కూనవరం, టేకుల బోరు, పంద్రాజూపల్లి గ్రామస్తులు పోలవరం స్ట్రక్చర్ వాల్యూ నగదు జమ కానీ 200 మంది చింతూరు ప్రాజెక్టు ఆఫీసర్ శుభమ్ నొక్వాల్ ని కలవడం జరిగింది. యడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ పిఓ గారికి ఇక్కడ ఉన్న పోలవరం నిర్వాసితుల సమస్యల గురించి తెలియజేయడం జరిగింది పోలవరం ముంపు 41.15లో ఉన్న గ్రామాలకి చెందిన స్ట్రాక్చర్ నగదు వివిధ కారణలతోజమ కాలేదు అని చెప్పడం జరిగింది ఆర్ అండ్ ఆర్ అర్హుల జాబితాలో కొంత మంది పేర్లు రాలేదు, కట్ ఆఫ్ డేట్ 18సంవత్సరాల వయస్సు ఉన్నవారి గురించి పంద్రాజూపల్లి లో వృద్ధురాలు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫ్యామిలీ ఎకౌంటు సంబంధించి ఈ విషయం ఇవ్వ శుభమ్ నోఖ్వల్ సానుకూలంగా స్పందించి వెంటనే రాజమహేంద్రవరం ప్రాజెక్టు కమీషనర్ తో మాట్లాడి స్పెషల్ కలెక్టర్ తో సంబంధిత ఎస్ డి సి దవలేశ్వరం, చింతూరు ప్రాజెక్టు ఆఫస్ ఎస్ డి సి యూనిట్ వన్ ఏపీజీబీ బ్యాంక్ ఆర్ ఎం తో సుమారు 50నిముషాలు చర్చించి నగదు జమ కానీ సంబంధిత ప్రజలు ఆయా గ్రామాల అకౌంట్ నంబర్స్ యు టి ఆర్ నెంబర్స్ ఐ ఎఫ్ సి అకౌంట్ నెంబర్ జత చేసి చింతూరు ఐ టి డి ఏ సిబ్బందికి ఇవ్వవలసింది గా చెప్పడం జరిగింది ఐటీడీఏ పీవో కమీషనర్ ని ర్విస్ట్ చేసి సంక్రాతి పండుగ మీరిచ్చే నగదుతో ఆనందంగా జరుపుకునే విధంగా చూడాలని పండుగ వాతావరణం మీరు బ్యాంకు ఖాతాలో జమ చేసిన పండగ వాతావరణం కలుగుతుందని వారిని కోరడం జరిగింది .

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కొవ్వొత్తుల ర్యాలీ

**ప్రజా భూమి ప్రతినిధి చింతూరు**




104 ఎం ఎం యు భవ్య హెల్త్ కేర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత ఏడు నెలల నుండి 1ూ4 ఉద్యోగుల పై అనేక వేధింపులకు గురి చేస్తుందని గత అరబిందో సంస్థ 1ూ4 ఉద్యోగులకు శబరి నెలలో చెల్లించిన జీతాలలో ప్రతి ఉద్యోగికి 500 నుండి 2000 వరకు కోతలు విధించిందని అనేక సంవత్సరాల నుండి అమలులో ఉన్న 15 క్యాజువల్ లీవులను పూర్తిగా రద్దు చేసిందని బఫర్ సిబ్బందిని తొలగించిందని మంగళవారం రాత్రి చింతూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ చెల్లించిన శబరినెల వేతనాలను ప్రతి ఉద్యోగికి కొనసాగించాలని ఇప్పటి వరకు తగ్గించిన వేతనాలను బకాయిలతో చెల్లించాలని 14 ఉద్యోగులపై భవ్య యజమాన్య వేధింపులు శోకాజు నోటీసులు సస్పెండ్ చర్యలు నిలపదళ చేయాలని రద్దు చేసిన 15 క్యాజువల్ లీవ్లను తక్షణమే పునరుద్ధరించాలని ఐదేళ్ల కాలపరిమితి చేసుకున్న 1ూ4 వాహన డ్రైవర్లకు నూతన స్లాబ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 7 ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 18500 వేతనం చెల్లించాలని, తొలగించిన బఫర్ సిబ్బందిని పునరుద్ధరించాలని, ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం మేరకు తక్షణం అదనపు సిబ్బందిని నియమించాలని పలు డిమాండ్లు 18 డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్,సి.పి.యం నాయకులు సేసం సురేష్, ట్రెజరర్ వరప్రసాద్, నవీన్ కుమార్, పోశయ్య రవ్వ శశి ప్రకాష్ లక్మ, గూటాల ఏసు రాజు , మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తీరకపోతే ఆందోళనలు తీవ్ర తరం చేస్తాము

**104 గౌరవ అధ్యక్షుడు దువ్వా శేషు బాబ్జి.**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



104 ఉద్యోగులపై కొనసాగుతున్న అన్యాయాలకు నిరసనగా మొబైల్ మెడికల్ యూనిట్లు సర్వీస్ సిబ్బంది మంగళవారం ఆందోళన నిర్వహించారు.కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య మరియు కుటుంబ అధికారి కార్యాలయం ఎదుట 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఉద్యోగులు మంగళవారం రాత్రి కొవ్వొత్తులు తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగులకు గతంలో తగ్గించిన వేతనాలు తిరిగి చెల్లించకపోవటం రద్దు చేసిన క్యాజువల్ లీవులను ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే క్యాజువల్ లీవులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అలాగే 104 ఉద్యోగులపై భవ్య యాజమాన్యం వేధింపులకు పాల్పడుతోందని, అకారణంగా ఉద్యోగుల తొలగింపులకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇటువంటి చర్యలు తక్షణమే ఆపాలని కోరారు. ఐదు సంవత్సరాల సర్వీస్ దాటిన డ్రైవర్లకు స్లాబ్ మార్పు చేసి తగిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.డీ.ఈ.ఓ.ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం నెలకు రూ.18,500 వేతనం చెల్లించాల్సి ఉండగా, అది అమలు కావడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జీవోను అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు.ప్రజలకు అత్యవసర సేవలు అందించే 104 అంబులెన్స్లలో అవసరమైన అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపై విధించిన సస్పెన్షన్ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు నిరసనలు కొనసాగుతాయని 104 ఉద్యోగులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో 104 కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు దువ్వా శేషు బాబ్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేట్ల రాంబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి త్రిమూర్తులు కోశాధికారి శ్రీను వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు పాల్గొన్నారు. వివిధ కార్మిక సంఘం నాయకులు మద్దతుగా నిలిచారు.

## ఉండూరులో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ.

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిది.**



రామచంద్రపురం మండలం ఉండూరు గ్రామంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో ప్రభుత్వం వారు జారీ చేసిన రాజముద్రతో కూడిన ఎల్ పి ఎం తో కూడిన కొత్త పాసు పుస్తకాల పంపిణీ ƨ ా ం ̆ ృ ( ƨ ̆ వ ం ం నిర్వహించారు.ఈమేరకు మంగళవారం ఉండురు గ్రామములో రైతులకు పంపిణీ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వాసంశెట్టి సత్యదేవ ప్రసాద్ , వెల్ల సాగు నీటి సంఘం అధ్యక్షుడు చిగురుపాటి సాయిరాం ,ఉండూరు సొసైటీ చైర్మన్ మేడిశెట్టి రాధాకృష్ణ , సొసైటీ డైరెక్టర్ రాయుడు లోవప్రసాద్ , కూటమి కార్యకర్తలు అనసురి రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.

## బారసాల ఫంక్షన్ లో సర్పంచ్లుల సమాఖ్య అధ్యక్షుడు చిన్నవ రాజు ,

**అల్లవరం ప్రజాభూమి ప్రతినిధి ,**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం కొమ్మరిగిరి పట్నంలో నిమ్మకాయల శ్రీనివాస్ సన్నాఫ్ కుమార్ కుమారుడు బారసాల ఫంక్షన్లో ఉప్పలగుప్తం మండల సర్పంచ్లుల సుమాఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, మునిపల్లి సర్పంచ్ ఎర్రంశెట్టి రామచంద్రరావు,ఆకుల చిన్ని , వాకపల్లి వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొని కుమారుడునీ ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యువత పాల్గొన్నారు ది

## ముమ్మిడివరంలో విద్యుత్ శౌర్యం చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**ముమ్మిడివరం ప్రజాభూమి ప్రతినిధి ,**



ముమ్మిడివరం నగర పంచాయతీలో అల్లూరి సీతారామరాజు నగర్ లో విద్యుత్తు శౌర్యానికి సొంతంగా నిర్మించు కుంటున్న రేకులు షెడ్ వెల్డింగ్ చేయడం కొరకు ప్రక్కనే ఉన్న ఎలక్ట్రికల్ పోల్ నుండి బహిరంగం గా కేబుల్ వేసి విద్యుత్ శౌర్యానికి పాల్పడ్డ పెన్మెత్స రమేష్ రాజు అనే వ్యక్తిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ముమ్మిడివరం ఎలక్ట్రికల్ డివిజన్ ఇంజనీర్ డి శ్రీనివాస రావు,ఎలక్ట్రికల్ ఏఈ_.శివశంకర్ ఆధ్వర్యంలో రమేష్ రాజు అనే వ్యక్తి వ్యక్తిపై కేసు నమోదు చేశారని తెలిపారు ,

## గర్భిణీ, బాలింతల ఆరోగ్యానికి కిల్కారి కాల్స్.. ఆశాల కోసం మొబైల్ అకాడమీ శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు ఆరోగ్యంపై కీలక సమాచారం చేరవేయడానికి కేంద్ర ప్రభుత్వం కిల్కారి వాయిస్ కాల్ సేవను అమలు చేస్తోందని వైద్యాధికారులు డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ మంజుల దేవి, డాక్టర్ సునంద తెలిపారు. గర్భధారణ నాల్గవ నెల నుండి బిడ్డకు ఒక సంవత్సరం వయస్సు వచ్చే వరకు నెలకు ఒకసారి 911600403660 నంబర్ నుండి ఆరోగ్య సూచనలు వాయిస్ మెసేజ్ రూపంలో అందుతాయని చెప్పారు. ఆశా వర్కర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ అకాడమీ శిక్షణ కోర్స్ ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని, ఈ కోర్స్‌ను 14424 (టోల్ ఫ్రీ) నంబర్ కు కాల్ చేసి వినవచ్చని వివరించారు. మంగళవారం ఆశ డే సందర్భంగా ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. గర్భిణీలు బాలింతల మొబైల్ ఫోన్లలో కిల్కారి ఇన్కమింగ్ నంబర్ 911600403660, రిడయల్ నంబర్ 14423 (టోల్ ఫ్రీ) తప్పనిసరిగా సేవ్ చేయించాలని సూచించారు. అన్ని నోడల్ ఆఫీసర్లు ఈ సేవలు ప్రతి గర్భిణీకి చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## కంచి వరదరాజ స్వామిగా లక్ష్మీనారాయణ స్వామి అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహోత్సవములలో భాగంగా ఇరవై రెండవ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని శ్రీ కంచి వరదరాజ స్వామి గా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు.శ్రీమాన్ రంగనాథ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ గారు మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేష కుమార్, మల్లవోలు సురేష్, కాసాని శశి రేఖ, మైగాపుల పద్మజ, పాశం సీతామహాలక్ష్మ, బుడితి నాగ. మాధురి, గోనేటి నాగలీల మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు, మద్దుల లక్ష్మ, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

## మధ్యాహ్న భోజన పథకం నిమిత్తం 12 లీటర్ల ప్రెస్టేజ్ కుక్కర్ బహూకరణ



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ కు ఆర్టిఐ మాజీ కమిషనర్ ఐలాపురం రాజా విజయవాడ వారు పాఠశాలకు ప్రెస్టేజ్ కుక్కర్ బహుకరణ చేశారు. పాఠశాల శాశ్వత దాత పి. ఎన్. డి. వి ప్రసాద్ ద్వారా ఎండిఎం వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన శుచికరమైన భోజనాన్ని అందిస్తున్న ప్రభుత్వ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో అన్నంలో ఫ్లోరిఫైడ్ రైసులో ఉండేటువంటి పోషకాలు పోకుండా గంజి వార్చకుండా వండుతున్నారు. దీనివల్లన పోషకాలు కోల్పోకుండా అన్నాన్ని వడ్డించవచ్చని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ దాతల సహకారం వలన పాఠశాల ఎంతో అభివృద్ధి చెందిందని అలాగే కమిషనర్ ఇచ్చినటువంటి ఈ సామాగ్రి ద్వారా వంట త్వరగా పూర్తవుతుందని పోషక విలువలు పోకుండా అన్నాన్ని విద్యార్థులకు అందించవచ్చని తెలియజేశారు. దాతను ఎస్ఎంసి ఛైర్మన్ కరణం పాపారావు, పి ఎం సి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. లీలాకుమారి. ఎండిఎం నిర్వాహకులు శిడగంలక్ష్మ. సాయి కుమారి పాల్గొన్నారు

## అంజన్న సన్నిధిలో అన్నదానం



ప్రజాభూమిప్రతినిధి – పెదపాడు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి విష్ణు మొలకళ లక్ష్మణ రావు విజయవాడ (కృష్ణ లంక) వారు ధన సహాయని అందించినట్లు ఈవో పి.అమ్మ తారికేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు , ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

# ముఖ్యమంత్రి పోలవరం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

నేడు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు పోలవరం ప్రాజెక్టు విచ్చేయనున్న సందర్భంగా పోలీసు అధికారులకి పూర్తి స్థాయి బందోబస్త్ ను మ్యాప్ ద్వారా క్షణ్ణంగా వివరిస్తూ బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ. పోలీస్ అధికారులతో పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు అధికారులకు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పలు ఆదేశాలు జారీ చేశారు. అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ సమస్య లేకుండా, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు. రూట్ బందోబస్తు, రూఫ్ టాప్‌లపై ప్రత్యేకదృష్టి సారించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అప్రమత్తంగా ఉండి బందోబస్త్ విజయవంతం చేయాలని సూచించారు. ప్రధాన కూడళ్ళలో మూవబుల్ బ్యారికేట్స్ ఏర్పాటు చెయ్యాలని, వి వి ఐ పి కాన్వాయ్ కంటిన్ జెంట్ ప్లాన్ తో పాటు బందోబస్త్ కూర్పు చేసి, ప్రధానంగా పార్కింగ్, ట్రాఫిక్ కాంపోనెంట్ తో పాటు అన్ని సెక్టార్ లు మరియు రూట్, రూఫ్ టాప్ బందోబస్త్ లు పటిష్టం చేయడం జరిగిందని వెల్లడించారు. కల్వర్ట్ చెకింగ్, బాంబ్ మరియు డాగ్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్.ఒ.పి., కూంబింగ్ లు క్షణ్ణంగా నిర్వహించాలని, వి.వి.ఐ.పి. వెళ్ళే మార్గంలో వ్యతిరేఖ దిశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని ఆదేశాలు చేశారు. సిబ్బంది ప్రాపర్ యునిఫారం, ఖచ్చితంగా ఐడి కార్డులు ధరించాలి. ప్రతి ఒక్కరూ తప్పక రెయిన్ కోట్లు తెచ్చుకోవాలని సూచన. అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్ పోర్ట్ లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరుగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో డ్యూటీ పాయింట్ వదిలి వెళ్ళరాదు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సమస్యని వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎవరైనా అలసత్వం ప్రదర్శించిన, గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతిఒక్కరూ మాన్ ప్యాక్ ను గమనిస్తూ ఉండాలన్నారు. అనంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించనున్న అన్నీ ప్రదేశాలను పూర్తి స్థాయి కాన్వాయి ట్రయిల్ రన్ నిర్వహించారు. ఈ బ్రీఫింగ్ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్. సూరి చందర్రావు ఏఆర్ అదనపు ఎస్పి జి ముని రాజా,పోలవరం డిఎస్పిఎన్ వెంకటేశ్వరరావు, ఏలూరు శ్రావణ్ కుమార్, నూజివీడు డిఎస్పి ప్రసాద్,డిటిసి డిఎస్పి ప్రసాద్, ఏ ఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు , డీఎస్పీలు సిఐ లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ విభాగంలో సీఎంపీప పథకం ద్వారా 13 వాహనాలు కొనుగోలు



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ఏలూరు అటవీ విభాగంలో జూవీూా పథకం ద్వారా 13 వాహనాలు కొనుగోలు చేసి యున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి నిరంతర ప్రోత్సాహంతో జూవీూా పథకం కింద ఏలూరు అటవీ విభాగానికి (టెరిటోరియల్ మరియు వైల్డ్ లైఫ్ విభాగములకు ) మొత్తం 13 వాహనాలు కొనుగోలు చేయడం జరిగింది.అటవీ సంరక్షణ, అటవీ రక్షణ, అగ్నిప్రమాదాల నియంత్రణ, అక్రమ చెట్లు కొట్టివేత నివారణ, వన్యప్రాణుల సంరక్షణ, అలాగే క్షేత్రస్థాయిలో వేగవంతమైన పర్యవేక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ వాహనాలు ఎంతో దోహదపడతాయి. ఈ వాహనాల ద్వారా అటవీ అధికారులు మరియు సిబ్బంది దూర ప్రాంతాలకు సులభంగా చేరుకొని తమ విధులను సమర్థంగా నిర్వర్తించగలుగుతారు. ప్రజల భాగస్వామ్యంతో అటవీ వనరుల పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన అడుగు. జూవీూా నిధులను సద్వినియోగం చేస్తూ అటవీ పరిరక్షణ కార్యక్రమాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం రాష్ట్రప్రభుత్వం అటవీశాఖ కు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం అని జిల్లా అటవీశాఖాధికారి వారు పేర్కొన్నారు.

## నేడు డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న సూరిబాబు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

ఏపీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల( ఎం ఎస్ ఎం ఈ) అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గా వరిధనం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పోతుల వీర వెంకట సత్యనారాయణ మూర్తి (సూరిబాబు) అమరావతిలో ఈనెల 7వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సూరిబాబు 1991 నుంచి కూడా టిడిపి నాయకుడిగా పార్టీకి ప్రజలకు సేవలు అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలుగాంచారు. ఆయన సతీమణి ఆదిలక్ష్మ 2001లో టిడిపి ఎంపీటీసీగా సేవలందించారు. మంత్రి నిమ్మల రామానాయుడుకు నమ్మిన బంటుగా ఉంటూ టిడిపి కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేయడంతో ఈ పదవి లభించినట్లు ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. డైరెక్టర్ పదవి లభించడం పట్ల సూరిబాబు మాట్లాడుతూ తను కోరకుండానే ఈ పదవి ఇవ్వడం టిడిపి లో కష్టపడేవారుకి పదవులు వస్తాయని నిదర్శనం తానేనని, అందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని, మంత్రి నిమ్మలకి సందర్భంగా సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలు పోటీలు నిర్వహించడం అభినందనీయం : ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

సంక్రాంతి సెలవుల్లో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడల పోటీలు నిర్వహించడం అభినందనీయమని పాలకొల్లు ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అడవి పాలెం గ్రామంలో ఎలమంచిలి టిడిపి తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రామాంజనేయులు ( అంజిబాబు) నేతృత్వంలో కబడ్డీ పోటీలు ప్రారంభమైన సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎ ఏం సి ఛైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంజిబాబును ఛైర్మన్ కోడి విజయ భాస్కర్, పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ పెన్మెత్స రామ భద్రరాజు, అంజిబాబు, కాపీ శెట్టి ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొని అభినందించారు.

## డిమాండ్ల పరిష్కారం వరకు ఆందోళనలు కొనసాగిస్తా : సహకార సంఘాల ఉద్యోగులు



ప్రజాప్రతినిధి – ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. 2025 డిసెంబర్ 6 నుంచి వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించగా, ప్రభుత్వ స్థాయిలో స్పందన లేకపోవడంతో 2026 జనవరి 5 నుంచి నిరవధిక ఆందోళనలకు వెళ్లాలని కమిటీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఏలూరు జిల్లా కేడీసీసీ బ్యాంకు ఆగిరిపల్లి బ్రాంచ్ పరిధిలోని మండలానికి చెందిన 9 సహకార సంఘాల ఉద్యోగులు ఈరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, స్పందన లభించకపోతే ఆందోళనలను మరింతగా కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9 సంఘాల సీఈఓలు, జిల్లా కమిటీ సభ్యులు బేజవాడ రమేష్ బాబు, గొల్లపూడి హేమావతి, బ్రాంచ్ ఆర్గనైజర్ కొలంటి రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వ్యాకాస ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాభూమిప్రతినిధి – కుక్కునూరు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల రామారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు మండల శ్యాంసుందర్ రెడ్డి సర్కారంతో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ స్థానిక చర్చ్ హాస్టల్ ప్రాంగణంలో ప్రారంభమైంది క్రికెట్ టోర్నమెంట్ను సి ఐ టి యు నాయకులు మహబూబ్ పాషా వైఎస్ఆర్సిపి నాయకులు రావు వినోద్ ప్రారంభించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మండవ రామారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొని విలువైన బహుమతులు గెల్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మల్లాల ముక్తేశ్వరరావు డివైఎఫ్ఐ నాయకులు పూలదాసు రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జి రాజులు నాయకులు వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## జలపవారి గూడెంలో వైసీపీ నిర్మాణ సంస్థ గత సమావేశం : మండల అధ్యక్షులు రాయకుల సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట

కామవరపుకోట మండల పార్టీ నిర్మాణ సంస్థ గత సమావేశం జలపారిగూడెంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ చెప్పారు. మధ్యాహ్నం 2 గంటలకు జలపావారి గూడెం లో ఏలూరు జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు కేసరి సరితా భాస్కర్ రెడ్డి ఇంటి దగ్గర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశనికి చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జి కంభం విజయ రాజు ఆధ్వర్యంలో జరుగుతుంది.. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వంరావు ( డిఎన్ఆర్ ), ఎమ్మెల్సీ పార్లమెంట్ పరిశీలకులు వంకా రవీంద్రనాథ్ ,పార్లమెంట్ సమన్వ యకర్త ఉ రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్ కుమార్ పాల్గొంటారు. ఈ సమావేశాలకు రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా అనుబంధ విభాగల కమిటీ సభ్యులు, నియోజ వర్గ స్థాయి నాయకులు మండల అధ్యక్షులు, మండలపార్టీ కమిటీ సభ్యులు, మండల అనుబంధ విభాగాఅధ్యక్షులు గ్రామ కమిటీ సభ్యులు గ్రామ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పాల్గొనవలసిందిగా కోరారు.

# చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు

- వడ్డీలకు సరిపోవడం లేదని కాంట్రాక్టర్ల గగ్గోలు
- రూ. 10 లక్షల లోపు బిల్లులు జనరల్ ఫండ్ నుంచి చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

చేసిన అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు రాక కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వచ్చే నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం విధితమే. అభివృద్ధి పనులు అనగా రహదారులు, ప్రభుత్వ భవన నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులకు నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల వరకు అప్పులు పేరుకుపోవడంతో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా వెచ్చించలేని పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. వచ్చిన ఆదాయం కూడా కనీసం ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలుకు కూడా సరిపోని పరిస్థితి. ఈ తరుణంలో అభివృద్ధి పనులన్నీ కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల మీద పైనే ఆధారపడి ఉండటం తప్ప మరి ఏమీ లేదని తెలుస్తుంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కూడా అత్యవసరంగా వ్యయం కోసం వాడుకునే పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో జరుగు తున్న అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. పూర్తిచేసిన చేసిన అభివృద్ధి పనులకు కూడా కాంట్రాక్టర్లకు నిధులను చెల్లించడానికి ఆరు నెలల నుంచి ఏడాది సమయం పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో నిల్వలో ఉన్న కాంట్రాక్టర్లు తప్ప అప్పులు చేసి కాంట్రాక్టర్లు పనులు నిర్వహించడానికి రాలేని పరిస్థితి నెలకొందని, వచ్చిన అప్పులకు వడ్డీలు కూడా రావడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కాంట్రాక్టర్లకు అధికారుల బ్రతిమలాటలు:** గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పనులకు పనులు పూర్తి చేయడానికి కాంట్రా క్టర్లు దొరకని పరిస్థితి నెలకొంది. చేసిన పనులకు ఏకంగా ఆరు నెలలు పైబడి పట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కాంట్రాక్టర్లు రాకపోవడంతో అధికారులే రంగంలోకి దిగవలసి వస్తుంది. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అత్యవసర పనులు చేయించడానికి చిన్న కాంట్రాక్టర్లును అధికారులు బ్రతిమాలి మరి పనులు చేయించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం పనులను చేపట్టడానికి చిన్న కాంట్రాక్టర్లు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

**చిన్న కాంట్రాక్టర్లు కైనా నిధులను వెంటనే విడుదల చేయాలి:** గ్రామీణ ప్రాంతాల్లో మంచినీరు,రోడ్లు, పారిశుధ్యం, డ్రైనేజీ అత్యవసర పనులను చేయించడానికి చిన్న కాంట్రాక్టర్లను ప్రోత్సహించే విధంగా నిధులను పనులు పూర్తి చేసిన నెల రోజుల్లో చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కనీసం రూ 5 లక్షల నుంచి 10 లక్షలు రూపాయల లోపు బిల్లు గల కాంట్రాక్టర్లకు యుద్ధ ప్రాతిపదికన నెల రోజుల్లోపు బిల్లులు చెల్లించాలని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీలు, పురపాలక సంఘ జనరల్ ఫండ్ నుంచి రూ.పది లక్షల లోపు చెల్లించుకునేలాగా ఈ బిల్లులకు సి ఎఫ్ ఎం ఎస్ నుంచి కాకుండా మినహాయించి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు, చిన్న కాంట్రాక్టర్లు కూడా కోరుతున్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ, వాల్ స్టిక్కర్ ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి – కామవరపుకోట

కామవరపుకోట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ లో యుటిఎఫ్ డైరీలు, క్యాలెండర్స్, వాల్ స్టిక్కర్స్, మరియు 10 వ తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట ఎంఈఓ 1 సుబ్బారావు ఎం ఈ ఓ 2 ప్రశాంత్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవరరాజు మండల యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు మళ్ళ రాజా అధ్యక్షులు వి ఎస్ ఆర్ ఆచార్యులు ప్రధాన కార్యదర్శి నల్ల మోతుల సత్యనారాయణ మండల యుటిఎఫ్ టీం మరియు మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మా ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలి

### ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### ఆర్డీవో చిన్నయ్యకు వినతి పత్రం ఇచ్చిన రాజారెడ్డి కాలనీ వాసులు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని రాజారెడ్డి కాలనీ సమీపంలో నేషనల్ హైవే రహదారి వెళ్తుండడంతో ఆ రోడ్డుకు సంబంధించి రాజారెడ్డి కాలనీలోని కొన్ని ఇళ్లు రోడ్డులోకి పోవడంతో ఇంటి యజమానులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా గుత్తేదారులు ఇళ్ళకు మార్కింగులు వేయడం ఏమిటని కాలనీ ప్రజలు అంటున్నారు. మంగళవారం ఆర్డీవో కార్యా లయంలో ఆర్డీఓ చిన్నయ్యను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తో కలిసి వెళ్లి వినతి పత్రాన్ని అందజే శారు.ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడు తూ రాజారెడ్డి కాలనీలో దాదాపు ముప్పై ఇండ్లు పైన రోడ్డుకు పోతున్నాయని వాటికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా గుత్తేదారులు ఇండ్లకు మార్కులు వేస్తున్నారని ఆయనకు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఏదో ఒకచోట ఇళ్లు కోల్పో యిన వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని అలాగే నష్టపరిహారం చెల్లించాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ ఉన్నతాధికారి దృష్టి కి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యకు పరిష్కారం చేస్తామని వారికి తెలిపారు.ఈ కార్యక్ర మంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### - ఎస్సై. ప్రవీణ్ కుమార్



ప్రజాభూమి, వేముల

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటిం చాలని, అతిక్రమిస్తే చర్యలు తప్ప వని ఎస్సై. ప్రవీణ్ కుమార్ హెచ్చ రిం చారు. మంగళవారం కడప పులివెందుల హైవే రోడ్డు, నందు తదితర వాహనాల తనిఖీ నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ పోటీలలో కాంస్య పతకం



ప్రజాభూమి, వేంపల్లె

తమిళనాడులోని తిరుచి వేదికగా ఇంద్ర గణేషన్ ఇన్స్టిట్యూషన్స్ లో జరిగిన ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ పోటీలలో స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థిని మానస ఆంధ్రప్రదేశ్ మహిళల గోల్ షాట్ బాల్ జట్టు లో పాల్గొనిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగిన ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ ఛాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు మూడవ స్థానంలో నిలిచి కాంక్ష పథకం సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, వ్యాయామ విభాగాధిపతి డా.బాలకొండ గంగాధర్, అధ్యాపకులు డా.సుధాకర్, డా.మాధవరావు, డా.నాగలక్ష్మి దేవి, డా.ఓబుల్ రెడ్డి, డా. మల్లేశ్వరమ్మ, షఫీవుద్దీన్, కిరణ్మయి, అరవింద్, రాజారెడ్డి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత రోజాకు లేదు

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే అర్హత మాజీ మంత్రి ఆర్కే రోజాకు లేదని జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. మంగళవారం ఆయన జనసైనికులతో కలిసి మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసి విజయం ఢంకా మోగించిన ఘనత తమ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ది అని, తనదైన శైలిలో ముందుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ దేశంలోనే మచ్చలేని, ఇతరులకు ఆదర్శంగా పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారన్నారు. మరోసారి పవన్ కళ్యాణ్ పైన, జనసైనికులు, వీర మహిళలను అవమాన పరిచే విధంగా విమర్శల ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. మాజీ మంత్రి రోజా తన నోరును అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, నరసింహ రెడ్డి, చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కిసాన్ మేళా నిర్వహణ..

### కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబిక, ఎమ్మెల్యే శ్రావణి శ్రీ, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

బుక్కరాయసముద్రం మండలంలోని రేకుల కుంట వద్దనున్న ఆచార్య ఎన్.జీ.రంగా విశ్వ వి ద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం సంయుక్తంగా మెట్ట వ్యవసాయం - ఆధునిక పద్ధతులు అంశంపైన కిసాన్ మేళా - 2026ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షురాలిగా శింగన మల శాసన సభ్యురాలు శ్రావణి శ్రీ వ్యవహరించగా.. ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, విశిష్ట అతిథిగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు నుండి పరిశోధన సంచాలకులు డా. పివి.సత్యనారాయణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ లు, వివిధ పరిశోధనా స్థానాల శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం గత 60 సంవత్సరాలుగా జిల్లా రైతులకు చేస్తున్న సేవలు గురించి గుర్తు చేశారు. అలానే వ్యవసాయ విశ్వవిద్యాలయంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కిసాన్ మేళాతో సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందన్నారు. మార్కెట్ సౌకర్యం సర్టిఫికెట్లు గిట్టుబాటు ధర , డ్రోన్ టెక్నాలజీ, లాంటివన్నీ రైతులకు త్వరగా అందించేలా కృషి చేయాలన్నారు. కరువు సీమలో కూడా అన్ని రకాల వెజిటబుల్స్, పండ్లు పండించేందుకు జిల్లా నేల అనుమవైనదని, కాశ్మీర్ లో పండే యాపిల్ కూడా జిల్లాలో సాగు మొదలైందని, ఇది శుభపరిణామం అన్నారు. ఆధునిక పనిముట్లని ఉపయోగించుకుని, కొత్త టెక్నాలజీని వాడుకుని రైతులు సాంకేతికంగా ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలన్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ ఈ కిసాన్ మేళా - 2026 జిల్లాలో జరుగుతోందని, రైతులకు ఇది ఎంతో ఉపయోగం అని పేర్కొన్నారు. రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పడి 60 ఏళ్లు అవుతోందని, వ్యవసాయ పరిశోధనల్లో రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం కీలకమైన పాత్ర పోషించిందన్నారు. ఈ కిసాన్ మేళాలో వివిధ కంపెనీలు పాల్గొనడం జరిగిందని, శాస్త్రవేత్తల సూచనలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. పంట ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు, పంటల స్థిరత్వాన్ని పెంచేందుకు అనువైన డ్రిప్ సిస్టమ్‌లు, మల్చింగ్ పద్ధతులు, క్లైమేట్ స్మార్ట్ వ్యవసాయం, డ్రోన్ ఆధారిత పద్ధతులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో వ్యవసాయ పరిశోధన స్థానం ఉండటం మండల రైతులకు, జిల్లా రైతులకు ఎంతో అదృష్టమని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ మరియు అనుబంధ రంగాల పథకాల గురించి తెలియజేశారు. కిసాన్ మేళా సందర్భంగా ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనలు, విశ్వవిద్యాలయ రంగ ప్రయోగాల ఫలితాలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. రైతులకు అనువైన పంటల ఎంపిక, మట్టినాణ్యత మెరుగుదల చర్యలపై చర్చ గోష్టి నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతు సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కిసాన్ మేళా ద్వారా రైతులు సరికొత్త సాంకేతికతలను అవగాహన చేసుకొని వాటిని తమ పొలాల్లో అమలుచేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించాలి అని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. కిసాన్ మేళా యొక్క ప్రాముఖ్యత, రైతులు ఈ యొక్క కిసాన్ మేళాను తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఉపయోగించుకొని వ్యవసాయంలో సాంకేతికతను అవలంబించుకోవాలని గుర్తు చేశారు. అలాగే ఈ పరిశోధన స్థానం నుంచి విడుదలైన వంగడాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులతో చర్చా గోష్టి నిర్వహించారు. వారి దగ్గర నుండి సమస్యలు తెలుసుకొని, వాటికి వెంటనే సమాధానాలు రానున్న సంవత్సరానికి, చేపట్ట వలసిన ప్రణాళిక రూపొందించుకుంటాము అని డాక్టర్ విజయ శంకర్ బాబూ తెలిపారు. పరిశోధనా సంచాలకులు డాక్టర్ పివి సత్య నారాయణ మాట్లాడుతూ రానున్న కాలంలో యంత్రీకరణ విషయంలో రైతులు అందరూ ఆసక్తి చూపించి వ్యవసాయ ముందు అడుగులు వేయాలని తెలిపారు. విస్తరణ సంచాలకులు డా. జి.శివ నారాయణ మాట్లాడుతూ రైతులు అందరూ కృషి విజ్ఞాన కేంద్రాలని, ఏరువాక కేంద్రాలని తప్పని సరిగా వినియోగించుకొని సాంకేతికతను ఎప్పటికీ అపుడు అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 2000 మంది రైతులు, వివిధ వ్యవసాయ, పురుగు మందుల కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.రవి, సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఆత్మ డైరక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, వివిధ అనుబంధ రంగాలు అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.



## వాహన డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు

### - సీఐ టి.నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె

వాహన డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సీఐ టి.నరసింహులు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసం సందర్భంగా డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలు తదితర ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అలాగే డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రహదారి బధ్రతకు డ్రైవర్ల ఆరోగ్యం కీలకమని, ముమ్ముందు మరిన్ని కార్యక్ర మాలు చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో వైద్యులు డా.రామ్మోహన్ రెడ్డి, డా.షరీఫ్, ఎస్సై తిరుపాల్ నాయక్, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సమస్యలన్నిటిని వేగంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పుటకు అడ్డుగా ఉన్న సమస్యలన్నిటిని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జి ల్లాలో పారిశ్రామిక యూనిట్ల పురోగతి, పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. గత డిసెంబర్ 30 వ తేదీన పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో అందిన అన్ని సమస్యలపై జిల్లా కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పుటలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి వేగవంతంగా వాణిజ్యం (స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్) జరిగేలా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.ఇందులో భాగంగా జిల్లాలో మంజూరైన 377 పరిశ్రమలను సత్వరమే ఏర్పాటు చేయుటకు 20 మంది జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు.వారిలో ఒక్కొక్కరికి 20 మంది పారిశ్రామిక వేత్తలను కేటాయించడం జరిగిందన్నారు.ప్రత్యేక అధికారులు ప్రతి పారిశ్రామికవేత్తను నేరుగా సంప్రదించి వారికి ఎదురవుతున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.పరిశ్రమలకు కేటాయించిన భూములకు సంబంధించి సరిహద్దు సమస్యలు లేకుండా యుద్ధ ప్రాతిపదికన కొలతలు కొలిచి సరిహద్దులు నిర్ధారించాలని, ఇందుకోసం అవసరమైన సర్వేయర్లను ఆర్డిఓ కేటాయించాలన్నారు.అలాగే విద్యుత్ సరఫరా, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కే బాబ్జి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకటరావు, ఎల్డీఎం రవీంద్రారెడ్డి, డిఎఫ్ఓ సునీత, హౌసింగ్ జిల్లా అధికారి పోతురాజు, జిల్లా ఉపాధి కల్పనా అధికారి బాబు, ప్రత్యేక అధికారులు, తదితర అధికారులు నేరుగా పాల్గొనగా గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం వర్చువల్ గా పాల్గొన్నారు.

# బీటెక్ రవి బోగస్ మాటలు మాట్లాడేది మానుకోవాలి

### 18 నెలల్లో అక్రమాలు, దౌర్జన్యాలు తప్ప ఒక్క రూపాయి కూడా అభివృద్ధి లేదు

### మైనింగ్ దోపిడీ నీకు నీ పార్టీ నేతలకు వాటాలు అందడం వాస్తవం కాదా

### వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

బీటెక్ రవి బోగస్ మాటలు మాట్లాడేది మానుకోవా లని, 18 నెలల్లో అక్రమాలు, దౌర్జన్యాలు తప్ప పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి శూన్య మని అవినాష్ రెడ్డి ప్రెస్ మీట్ కు కౌంటర్ ఇవ్వడా నికి బోగస్ రవి ఏ నగరం లో ఉన్న స్థావరానికి వెళ్లి సలహాలు తీసు కొని వచ్చాడో దాదాపు వారం పైన సమయం పట్టిందా నీకు అని వైకాపా నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, కనక లు అన్నారు. మంగళవారం వారు జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీటెక్ రవి జూద స్థావరాల నుంచి వచ్చే వాటాల విషయమై మీ అనుచరుల మధ్య వచ్చిన మనస్పర్థల కారణంగా మీ వారే పోలీస్ లకు ఫిర్యాదు చేసుకొని అరెస్ట్ అయితే పోలీస్ వారి పైనే దాడి చేసిన ఘటన నుంచి ప్రజలను డైవర్షన్ చేయడానికి ఇప్పుడు కౌంటర్ గుర్తుకు వచ్చిందా అని వారు ప్రశ్నించారు.హంద్రీ నీవా కాలువ నుండి గతం లో కూడ ఎర్రబల్లి చెరువుకు నీళ్లు ఇవ్వడం జరిగింది అన్నారు. టైలెండ్ వరకు తీసుకుపోవాలి అంటే పెద్ద పైప్ లైన్ ద్వారా మనకు హక్కు గా ఉన్న చిత్రావతి జలాశయం నుండి అయితే ఎక్కువ మంది రైతులకు మేలు శాశ్వత పరిష్కారం అనే ఉద్దేశం తోనేపై ప్రాంతం లో ఉన్న చెరువుల్లో నీరు సమృద్ధిగా నిండితే క్రింది ప్రాంతం లో ఉన్న చెరువు కు నీళ్లు రావడం సర్వసాధారణం అన్నారు. కానీ దీన్ని కూడా గ్రావిటేషన్ ద్వారా నీరు ఇచ్చామని చెప్పుకొనే నీ లాంటి అవకాశ వాది ఎవ్వరు ఉండరు అన్నారు.ఎక్కడో శ్రీశైలం దగ్గర ఉన్న క్రిష్ణ నీటినీ పులివెందుల కు తెచ్చిన ఘనత , అలాగే మన ప్రాతంలో దాదాపు ప్రతి గ్రామానికి ప్రతి చెరువు కు నీళ్లు తెప్పించింది వైయస్ కుటుంబమే అని నీకు తెలియదా అన్నారు.బోగస్ మాటలు మానుకోకేవలం కల్లబొల్లి మాటలు, అక్రమాలు , దౌర్జన్యాలు తప్ప ఒక్క రూపాయి అభివృద్ధి లేదు మన ప్రాంత ప్రజలకు మంచి చేసింది లేదు అన్నారు.బోగస్ రవి నిన్ను సూటిగా 4 ప్రశ్నలు అడుగుతున్నాం ధైర్యం ఉంటే సుత్తి లేకుండా సమాధానం చెప్పు చెప్పాలన్నారు.వేముల లో రాత్రికి రాత్రి జరిగిన మైనింగ్ దోపిడీ లో నీకు నీ పార్టీ నేతలకు వాటాలు అందడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.పులివెందుల ప్రాంతం లో నీ అనుచరులు లోపట్నూతల కార్డ్స్ వెంగళ్ రెడ్డి, పులివెందుల క్రికెట్ బుకీ జీవుల రమణ ఇంకా నీ ప్రధాన అనుచ రుల కనుసన్నల్లో దాదాపుమూడు జిల్లాల నుంచి పేకాట రాయుళ్లను తీసుకొచ్చి వారి గృహాల్లో సింహాద్రిపురం, కసునూర్ లో జరిగే జూద స్థావరా ల నుంచి నీకు ముడుపులు అందలేదా అని ప్రశ్నిం చారు.యథేచ్ఛగా సాగుతున్న ఇసుక, మైనింగ్ అక్రమ రవాణాలో నీకు నీ కుటుంబ సభ్యులకు వాటాలు ఉన్నాయా లేదా తెలపాలన్నారు.

పార్నపల్లి దగ్గర పట్టుబడిన అక్రమ రేషన్ బియ్యం రవాణా లో నీ హస్తం ఉందా లేదా అని సూటిగా ప్రశ్నించారు.వీటన్నిటిని పై ఏ దేవుడి సన్నిధిలోకి వచ్చి ప్రమాణ చేస్తావో చెప్పు నీకు గానీ నీ కుటుంబ సభ్యులకు గానీ సంబంధం లేదు అని చెప్పగలవా అన్నారు.ఇకపోతే పులివెందుల లో సాక్షాత్తు మీ పార్టీ కి చెందిన మునిసిపల్ చైర్మెన్ అభ్యర్థి అని చెప్పుకొనే వ్యక్తి పేకాట లో పట్టుబడితే పోలీస్ స్టేషన్ లో నే సబ్ ఇన్స్పెక్టర్ పై దాడి కి దిగుతుంటే ఇక సామా న్యుల పరిస్థితి ఏంటో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు అన్నారు.నియోజకవర్గం లో ప్రతి ఇంటికి నీటిని అందించే వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేయాలని కాకుండా పులివెందుల మున్సి పాలిటీ లో త్రాగునీటి కష్టాలు తీర్చాలని అడిగిన ట్లు నిరూపించు లేకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని బోగస్ రవి ప్రమాణం చేయాలన్నారు.నువ్వు మాట్లాడిన మైనింగ్ గురించి ప్రభుత్వం చేత అన్ని రకాల అప్రూవల్ పొందిన మైన్ ఓనర్ దగ్గర నుంచి లేబర్ కాంట్రాక్టు క్రింద అగ్రిమెంట్ చేసుకొని లీగల్ గా మా నాయకు లు చేసిన మైనింగ్ వ్యాపారం, మీ లాగా రాత్రికి రాత్రి ఉన్నదంతా కొల్లగొట్టి మైన్ నే మూసేసిన ఘనత మీది అన్నారు.వైయస్ కుటుంబం అంతా ఒక్కటే ఆ కుటుంబంలో ఎటువంటి మనస్పర్థలు లేవు, నీ లాంటి బోగస్ ,అర్హత లేని నీచ రాజకీ యాలు చేసే వ్యాఖ్యల వలన ఎటువంటి ఉపయో గం లేదు అన్నారు.ఇకపోతే అవినాష్ రెడ్డి వ్యక్తి త్వం గురించి మంచితనం మేధస్సును గురించి నీ లాంటి బ్లఫ్ మాస్టర్ చెప్పా ల్సిన అవసరం లేదన్నారు. ఆయన వ్యక్తిత్వం పై ఎంత బురద చల్లిన జిల్లా ప్రజలకు ఆయన పై ఉన్న ఆదరణ అభిమానాలకు అంతులేదు, గుండె ల్లో పెట్టుకొని మూడు సార్లు ఎంపీగా గెలిపించారు అన్నారు. అలాంటి వ్యక్తి గురించి మాట్లాడే పేరు ఉచ్చరించే అర్హత కూడా నీకు లేదు బీటెక్ రవి అన్నారు. ఇకపోతే నోటితో మాట్లాడుతూ నొసలుతో వెక్కిరించే నిన్ను నీ చుట్టూ ఉన్న నీ మిత్రులు దావూద్ అని పిలుస్తుంటారు అన్నారు. ఎందుకు పిలుస్తారో అది కూడా మీడియా ముందు చెపితే బాగుంటుంది అన్నారు.ఇకనైనా పులివెం దుల ప్రాంతానికి ఏదైనా చేయాలన్న ఆలోచన బీటెక్ రవి కి కలిగే విధంగా దేవుడు వరము ఇవ్వాలన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## సంక్రాంతికి ఈదరపల్లి వంతెన సిద్ధం ఎమ్మెల్యే ఆనందరావు..



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఈదరపల్లి వంతెనకు తాత్కాలిక అప్రోచ్ లు వేసి వాహనాలు వెళ్లే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆర్ అండ్ బి అధికారులకు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారిచేసారు. సంక్రాంతి ముందు రోజుకే సిద్ధం కావాలన్నారు. ఈ పర్యటనలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, వాసు రాజు, ఆర్ అండ్ బి డి ఈ బి వి ఎస్ వర్మ, జె ఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా ఆర్యవైశ్య జర్నలిస్టుల కోఆర్డినేటర్ గా మురళీధర్



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవి కుమార్ ఏలూరు జిల్లా కోఆర్డినేటర్గా ఆగిరిపల్లి గ్రామానికి చెందిన తవ్వా మురళీధర్‌ను సభ్యుల ఆమోదశీతో నియమించారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర సమావేశంలో కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ను సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోగా, అనంతరం అన్ని జిల్లాల కోఆర్డినేటర్ల నియామకాలను ప్రకటించారు. ఇందులో భాగంగా మంగళవారం ఏలూరు జిల్లా కోఆర్డినేటర్గా మురళీధర్ కు బాధ్యతలు అప్పగించారు.

ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఏలూరు జిల్లాలోని ఆర్యవైశ్య జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు

- వడ్డీలకు సరిపోవడం లేదని కాంట్రాక్టర్ల గగ్గోలు
- రూ. 10 లక్షల లోపు బిల్లులు జనరల్ ఫండ్ నుంచి చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

చేసిన అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు రాక కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వచ్చే నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం విధితమే. అభివృద్ధి పనులు అనగా రహదారులు, ప్రభుత్వ భవన నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులకు నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల వరకు అప్పులు పేరుకుపోవడంతో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా వెచ్చించలేని పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. వచ్చిన ఆదాయం కూడా కనీసం ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలుకు కూడా సరిపోని పరిస్థితి. ఈ తరుణంలో అభివృద్ధి పనులన్నీ కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల మీద పైనే ఆధారపడి ఉండటం తప్ప మరి ఏమీ లేదని తెలుస్తుంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కూడా అత్యవసరంగా వ్యయం కోసం వాడుకునే పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో జరుగు తున్న అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. పూర్తిచేసిన చేసిన అభివృద్ధి పనులకు కూడా కాంట్రాక్టర్లకు నిధులను చెల్లించ డానికి ఆరు నెలల నుంచి ఏడాది సమయం పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో నిల్వలో ఉన్న కాంట్రాక్టర్లు తప్ప అప్పులు చేసి కాంట్రాక్టర్లు పనులు నిర్వహించడానికి రాలేని పరిస్థితి నెలకొందని, వచ్చిన అప్పులకు వడ్డీలు కూడా రావడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కాంట్రాక్టర్లకు అధికారుల బ్రతిమలాటలు**

గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న అత్యవసర పనులకు పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు దొరకని పరిస్థితి నెలకొంది. చేసిన పనులకు ఏకంగా ఆరు నెలలు పైబడి పట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కాంట్రాక్టర్లు రాకపోవడంతో అధికారులే రంగంలోకి దిగవలసి వస్తుంది. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అత్యవసర పనులు చేయించడానికి చిన్న కాంట్రాక్టర్లును అధికారులు బ్రతిమాలి మరి పనులు చేయించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం పనులను చేపట్టడానికి చిన్న కాంట్రాక్టర్లు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

**చిన్న కాంట్రాక్టర్లుకైనా నిధులను వెంటనే విడుదల చేయాలి**

గ్రామీణ ప్రాంతాల్లో మంచినీరు,రోడ్లు, పారిశుధ్యం, డ్రైనేజీ అత్యవసర పనులను చేయించడానికి చిన్న కాంట్రాక్టర్లను ప్రోత్సహించే విధంగా నిధులను పనులు పూర్తి చేసిన నెల రోజుల్లో చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కనీసం రూ 5 లక్షల నుంచి 10 లక్షలు రూపాయల లోపు బిల్లు గల కాంట్రాక్టర్లకు యుద్ధ ప్రాతిపదికన నెల రోజుల్లోపు బిల్లులు చెల్లించాలని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీలు, పురపాలక సంఘ జనరల్ ఫండ్ నుంచి రూ.పది లక్షల లోపు చెల్లించుకునేలాగా ఈ బిల్లులకు సి ఎఫ్ ఎం ఎస్ నుంచి కాకుండా మినహాయించి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు, చిన్న కాంట్రాక్టర్లు కూడా కోరుతున్నారు.

## పోలవరం ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు

- నిర్మాణం పనుల పురోగతిపై పరిశీలన
- ప్రాజెక్టు వద్దే అధికారులతో సీఎం సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సందర్శించనున్నారు. ప్రాజెక్టు నిర్మాణం పనుల పురోగతిని సీఎం స్వయంగా పరిశీలించనున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు క్యాంపు కార్యాలయం నుంచి సీఎం నేరుగా హెలికాప్టర్‌లో పోలవరం వెళ్లనున్నారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్‌తో పాటు... కాఫర్ డ్యామ్, బట్రస్ డ్యామ్, ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులను పర్యవేక్షిస్తారు. నిర్మాణం చివరి దశకు చేరుకున్న డయాఫ్రమ్ వాల్‌ను కూడా సీఎం పరిశీలించనున్నారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ వద్దనే అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అలాగే మీడియా సమావేశాన్ని నిర్వహిస్తారు.

**88 శాతం పూర్తయిన ప్రాజెక్టు నిర్మాణం**

గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరుగులు పెడుతున్నాయి. ఈ 18 నెలల కాలంలో 13 శాతం మేర ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 87.8 శాతం మేర జరిగింది. 2014-19 మధ్య కాలంలోనే ప్రాజెక్టులో సివిల్ పనులు 72 శాతం జరిగాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2025 వరకు 5 ఏళ్లలో కనీసం 2 శాతం పనులు కూడా చేపట్టలేదు. ఐదేళ్ల కాలంలో జరిగిన నష్టాన్ని పూరించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు.

## బాలికల సంక్షమం, ఆరోగ్యం, భద్రత అంశాల్లో కూటమి ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదు

- పేద విద్యార్థుల సంక్షమంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ
- విద్యార్థులకు వసతి గృహాల్లో మెరుగైన సంక్షమం, సౌకర్యాలు అందిస్తున్నాం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- గుంటూరులో సామాజిక పరివర్తన బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డా.స్వామి ఆకస్మిక తనిఖీ

ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి / గుంటూరు:

బాలికల సంక్షమం, ఆరోగ్యం, భద్రత అంశాల్లో కూటమి ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు గుంటూరులో సామాజిక పరివర్తన బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో వంటగది, మరుగుదొడ్లుతో పాటు ప్రాంగణమంతా మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి వారితో కలిసి భోజనం చేశారు. వసతి గృహంలో పరిశుభ్రత, పారిశుధ్యం మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....పేద విద్యార్థుల సంక్షమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విద్యార్థులకు వసతి గృహాల్లో మెరుగైన సంక్షమం, సౌకర్యాలు అందిస్తున్నాం. పేద విద్యార్థుల సంక్షమం ఆరోగ్యం భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. బాలికల భద్రత, ఆరోగ్యంపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కలెక్టర్ తమీమ్ అన్సారియా వసతిగృహం తనిఖీలో పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు

- సద్విమర్శలను స్వాగతిస్తాం...
- మహిళలపై అసభ్య పోస్టులపై నిఘా పెట్టాలి
- ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలపై అధ్యయనం చేయాలి
- సోషల్ మీడియాపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

సోషల్ మీడియాలో కుట్ర పూరిత విద్వేష పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ యాక్ట్ 2000 ఉ సేఫ్ హార్బర్, బ్లాకింగ్ పవర్స్, ఐటీ రూల్స్ 2021 ఉ కంప్లయన్స్ అండ్ ట్రేసబిలిటీ, డిపీడీపీ యాక్ట్- 2023 డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్, జ్యుడీషియల్ సేఫ్ గార్డ్స్ - ఫ్రెష్ స్పీచ్ ప్రైవసీలపై చర్చించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలను స్వాగతిస్తాం, ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించం. ఏఐ ఆధారిత డీప్ ఫేక్ అసభ్య కంటెంట్ ను అరికట్టాలి, నిర్ణీత వయసు ఆధారిత సోషల్ మీడియాకు వచ్చేలా నిబంధనలు రూపొందించాలి. మహిళలపై అవమానకర, అసభ్య పోస్టులు పెట్టే వారిపై నిఘా పెట్టాలి. ప్రజాభీష్టాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు, అదే సమయంలో ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరుతో ఆర్గనైజ్డ్‌గా దురుద్దేశపూర్వక పోస్టులు పెడుతున్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించం. ప్రతిపక్షలు ధర్నా చౌక్ లాంటి ప్రదేశాల్లో నిరసన తెలియజేయడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తుంది. గతంలో జ్యుడీషియరీతో పాటు కొంతమందిని టార్గెట్ చేసి అసభ్య పోస్టులు పెట్టారు. విదేశాల్లో ఉండి అభ్యంతర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం. ఇందుకోసం బలమైన లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు పోస్టుల కట్టడికి కేంద్రప్రభుత్వం సహయోగ్ ఇంటిగ్రేషన్ పోర్టల్ ప్రవేశపెట్టింది. మాజీ ముఖ్యమంత్రి భార్యపై పోస్టు చేస్తే మా పార్టీ వాడైనా జైలుకు పంపించాం. వ్యక్తిత్వ హననం, వ్యక్తిగతమైన వ్యాఖ్యలు, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తాం. సోషల్ మీడియాలో సెకన్ల వ్యవధిలో కంటెంట్ స్ప్రెడ్ అవుతోంది. ఫలితంగా వెనువెంటనే ప్రభావం చూపుతుంది. కాంట్రవర్సీ ఎక్కువగా జనంలోకి వెళుతోంది. ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై నిఘా పెట్టాలి. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో అమలు చేస్తున్న చట్టాలను అధ్యయనం చేయాలి. ఆస్ట్రేలియా, ఈయూ, యూకేలలో ఇండిపెండెంట్ రెగ్యులేషన్స్ అమలు చేస్తూ హెవీ పెనాలిటీస్ విధిస్తున్నారని చెప్పారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ... సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి కేసు నమోదు, చార్జిషీటుకు సమయం పడుతోంది. సైబర్ క్రైమ్ పాసిటీ బిల్డింగ్ చేయాల్సిన అవసరం ఉంది. నెలరోజుల్లో చార్జిషీటు ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలి. అటువంటి వ్యక్తుల సోషల్ మీడియా ఎకౌంట్లను సస్పెండ్ చేయడంపై దృష్టిపెట్టాలి. రిటైర్డ్ జడ్జిలు, న్యాయకోవిదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

# రాజధాని అమరావతికి పర్యాటక శోభ

- కృష్ణా తీరంలో మెరీనా వాటర్ ఫ్రంట్
- సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఆర్థికంగా బలోపేతంపై దృష్టి
- వీధిశూల ప్లాట్లకు ప్రత్యామ్నాయ కేటాయింపు
- 57వ సీఆర్డీఏ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ తీరాన్ని మెరీనా వాటర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథరిటీ సమావేశం ఆమోదాన్ని తెలియజేసింది. మెరీనా వాటర్ ఫ్రంట్‌లో భాగంగా జెట్టీలు, టూరిజం లీజర్ బోట్లు, ఫుడ్ ప్లాజాలు, ల్యాండ్ స్కేప్ పనులను పీపీపీ విధానంలో చేపట్టేందుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. వాటర్ ఫ్రంట్ రూపకల్పనకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్‌తో పాటు వాటర్ స్పోర్ట్స్ యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బ్లూ- గ్రీన్ సిటీగా అమరావతిని తీర్చిదిద్దే క్రమంలో అంతర్గత కాలువల నిర్మాణం, సుందరీకరణ పనులు జరగాలన్నారు. ప్రకాశం బ్యారేజీ ఎగువన నిర్మించే నూతన బ్యారేజ్‌తో రాజధానికి నీటి వనరులు సమకూరతాయని వివరించారు. కృష్ణానదికి ఇరు వైపులా అద్భుతమైన వాటర్ ఫ్రంట్ అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. నదిలో ఉన్న ఐ ల్యాండ్స్‌ను పర్యాటకపరంగా అభివృద్ధి చేసుకునే దానిని పరిశీలించాలని చెప్పారు.

**రాజధానిలో అనాథ మైనర్లకు పెన్షన్**

ల్యాండ్ పూలింగ్ స్కీంలో భాగంగా రాజధానిలో భూమి లేని నిరుపేదలకు ఇస్తున్న పెన్షన్లను మైనర్లయిన అనాథలకు కూడా వర్తింప చేసేందుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. ఇకపై తల్లిదండ్రులను కోల్పోయిన మైనర్లకు నెలకు రూ.5,000 చొప్పున పెన్షన్ రూపంలో అందిస్తారు. మరోవైపు ఏపీ సీఆర్డీఏలో పలు కేడర్లకు సంబంధించి మొత్తం 754 పోస్టులకు సంబంధించిన ర్యాటిఫికేషన్‌కు అథరిటీ ఆమోదం తెలిపింది. అలాగే, రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో 112 వీధి శూల కలిగిన ప్లాట్లకు బదులుగా మరోచోట ప్లాట్ల కేటాయింపునకు అంగీకరించింది. అయితే మ్యుటేషన్ అవ్వని, థర్డ్ పార్టీకి విక్రయించని ప్లాట్ల వరకు ఈ వెసులుబాటు కల్పించారు. రైతులకు ఏ ఇబ్బందీ లేకుండా చూడాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు.

**ఖతార్ తరహాలో స్పోర్ట్స్ సిటీకి అధ్యయనం**

అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్, సీఆర్డీఏ ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని, ఆస్తులను సమకూర్చుకుని సుస్థిర ఆదాయం పొందేలా రెండు సంస్థలు ఎదగాలని సీఎం స్పష్టం చేశారు. స్పోర్ట్స్ సిటీ వంటి ప్రాజెక్టుల కోసం ఖతార్ మోడల్ ను అధ్యయనం చేయాలన్నారు. అమరావతిలో చేపట్టిన రాజధాని నిర్మాణం పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, సీఎస్ విజయానంద్, పురపాలక-సీఆర్డీఏ-ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కళాశాలు అకస్మిక తనికి చేసిన డిఐఈఒ.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో డిఐఈఒ చంద్రశేఖర్ బాబు ప్రభుత్వ ప్రభుత్వేతర జూనియర్ కళాశాలను అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈమేరకు మంగళవారం రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల తోపాటు పట్టణంలో గల మోడరన్, వి ఎస్ ఎం ,వికాస్ ,నారాయణ ,జూనియర్ కళాశాలలను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంటర్ విద్య అధికారి చంద్రశేఖర్ బాబు మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదేశాలిస్తూ ప్రతి అధ్యాపకులు ఉత్తీర్ణత శాతం పెంచేందుకే సర్వశక్తుల ఒడ్డిమరీ కృషి చేయాలి అన్నారు .ప్రీఫైనల్ పరీక్షలకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఉత్తీర్ణత పెంచుతూ వ్యత్యాసం కావాలని అధ్యాపకులను ఆదేశించారు .అలాగే ఫిజిక్స్ మిస్ట్రీ బాటనీ జువాలజీ ప్రయోగశాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు .అనంతరం ప్రైవేట్ కళాశాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలను సైతం ఈసందర్భంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ నాగ శ్రీనివాస్ ,కల్పన ,వీరన్న మాస్టారు ,ఎం శ్రీనివాస్ ,ప్రసాద్, సుబ్బారావు ,దిలీప్ ,వెంకటేష్ ,వెంకట్ రెడ్డి, తదితరులు డి ఐ ఈ ఓ చంద్రశేఖర్ బాబును ఘనంగా సత్కరించారు .తొలిసారిగా కళాశాలకు రావడంతో పూలమాలతో ఆయనని పలువురు అభినందించారు .ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జీవి రావు ,వి ఎస్ ఎం ప్రిన్సిపాల్ ఆర్ఎన్ఆర్ వికాస్ విద్యాసంస్థల అధినేత వి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులను సన్మానించిన గ్రామస్తులు



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామం వడ్డి వారి పేటలో స్థానిక గ్రామ సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి సతీష్ దంపతులను మంగళవారం గ్రామస్తులు ఘణంగా సన్మానించారు, గ్రామానికి ముఖ్యంగా దళిత పేటల్లో వారు ఆధ్వర్యంగా జరిగిన రోడ్లు మరియు వంతెనలు వాటర్ పైప్లైన్ల విద్యుత్ లైట్లు సుమారు 2 కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి పనులు చేయించారు. సర్పంచ్ చేసినసేవలకు గుర్తుగా వడ్డివారిపేట భీమనగర్ బీర వారి పేట దళిత పేట ప్రజలు సర్పంచ్ దంపతులు గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుండా వారిని సన్మానించినారు.ఈ కార్యక్రంలో వైఎస్సాఆర్ సిపి గ్రామ కమిటి అధ్యక్షులు సలాది సతీష్ .వడ్డి శ్రీనుబాబు : బీర నరసింహ మూర్తి . వడ్డి రాజేష్ :భీమవరపు నరేష్, వజ్రపు లారెన్స్, వస్కా మళ్ళేశ్వరావు, బీర వెంకట్రావు,వడ్డి నరేష్ వజ్రపు విజయ్ బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం అర్హులైన నిర్వాసితులకు తాడువాయిల ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి. -సిపిఎం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు



ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని పోలవరం జిల్లా మేజర్ గ్రామపంచాయతీలో సిపిఎం పట్టణ శాఖ సమావేశం నోముల సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వరులు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులైన మేజర్ గ్రామ పంచాయతీ ప్రజల ప్రభుత్వ సూచన మేరకు తాడువాయి గ్రామంలో ఇంటి స్థలాల కేటాయింపుకు అంగీకరించడం జరిగినదని అంగీకారం తెలిపిన వారికి అట్టి భూములను లేఔట్ వేసి పంపిణీ చేయాలని మౌలిక వసతులు కల్పించి నిర్వాసితులకు అందించాలని ఈ విషయమై అధికారులను కలుస్తామని జనవరి ఏడవ తేదీన అమరజీవి కామ్రేడ్ కర్నేటి సుబ్బారావు వర్ధంతి జయప్రదం చేయాలని అన్నారు ఈ సమావేశంలో తెలగాని నాగరాజు. గడ్డిపాటి షణ్ముఖరావు. తాళ్లూరి శ్రీనివాసరావు. కొండ నాగమణి. తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా అప్పాజీ

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ నభ్యునిగా చొల్లంగి అప్పాజీ నియమితులయ్యారు. ఆయన్ను ఆంధ్రప్రదేశ్ మీడియా పెడరేషన్ ఈ నియామకానికి సిఫార్స్ చేసింది. అప్పా జీ గత రెండు న్నర దశాబ్దాలుగా జర్నలీజం లో పనిచేస్తున్నారు. దీర్ఘకాలం పాటు ఆయన పలు పత్రికలుతోపాటు ఎలక్ట్రానిక్ మీడియాలోని పలు ఛానెల్స్‌లో రిపోర్టర్గా పనిచేశారు. గత రెండేళ్లు గా సివిఆర్, బి.ఆర్ న్యూస్ ఛానల్లో గోదావరి జిల్లాల రీజినల్ కోర్డినేటర్ గా పనిచేస్తున్నారు.అప్పాజీ నియామకం తో అక్రిడేషన్ల విషయం లో తమకు నాయ్యం జరుగుతుందని కోనసీమ జిల్లాకు చెందిన జర్నలిస్ట్ లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అప్పాజీ నియామకం పట్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, నాయుకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, బోళ్ల సతీష్ బాబు, సుధీర్, శ్రీను, నేరేడుమిల్లి నారాయణరావు తదితరులు అప్పాజీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 14

బుధవారం 07 జనవరి 2025


## స్వర్ణ నారావారిపల్లె లో భవనాలు అభివృద్ధి

### స్వర్ణ నారావారిపల్లె లో ముఖ్యమంత్రి ప్రారంభించబోవు భవనాల సమీక్ష సమావేశం -జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి ఉ తిరుపతి కలెక్టరేట్: మంగళవారం స్వర్ణ నారావారిపల్లె నందు సంక్రాంతి సందర్భంగా అభివృద్ధికి సంబంధించి ప్రారంభించబోవు భవనాలను, అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ నారావారిపల్లె నందు సంక్రాంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధికి సంబంధించి ప్రారంభించ బోవు భవనాలను, అభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధిలో భాగంగా జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలపై వర్చువల్ గా సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. అనంతరం నారావారిపల్లి అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని తెలిపారు. పకృతి వ్యవసాయం, అనిమల్ హాస్టల్, సబ్ స్టేషన్, రంగంపేట మోడల్ స్కూలు నిర్మాణం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (50 బెడ్స్) ఈ సంజీవిని ప్రాజెక్టు, టాటా డి ఐ ఎన్ సి, తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారావారిపల్లి నందు జరిగిన స్కిల్ డెవలప్మెంట్ భవనం,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (50 బెడ్స్) ఈ సంజీవిని ప్రాజెక్టు, టాటా డి ఐ ఎన్ సి, శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి వారి ఆలయంనకు వెళ్ళు సి సి రోడ్డు, 33/11 వి ఇండోర్ సబ్ స్టేషన్ ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే మూలపల్లి చెరువు పరిశీలిస్తారన్నారు. డి ఆర్ డి ఏ ఉన్నతి ద్వారా మహిళలకు ఈ ఆటోలు పంపిణి కార్యక్రమాలు ఉన్నాయన్నారు కావున సంబందించిన అధికారులు సమన్వయంతో విధులను నిర్వహించాలని ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫిరెన్స్ లో డిపిఓ శ్రీమతి సుశీలా దేవి, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి ఎస్ హెచ్ అనందమూర్తి , పంచాయతీ రాజ్ ఎస్సీ మధుసూదన్, ఇరిగేషన్ అధికారి రాధాకృష్ణ, , ఏ పి ఎస్ పి డి సి ఎల్ ఎస్ ఈ చంద్రశేఖర్, చంద్రగిరి ఆర్ అండ్ బి డి ఈ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు చంద్రబాబు వెన్నుపోటు ఓడూరు ఉజ్వలరెడ్డి



ప్రజాభూమిప్రతినిధి - వరదయ్యపాలెం

రాయలసీమ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు మరొక్కసారి దారుణంగా వెన్నుపోటు పొడిచారని నిస్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర అభివృద్ధిని, ప్రయోజనాలను ,తాకట్టు పెట్టాడని రాయలసీమకు, రావలసిన హక్కులను కాపాడడంలో పూర్తిగా విఫలమై రాయలసీమ ప్రజలను మోసం చేశాడని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా ప్రచార కార్యదర్శ ఓడూరు ఉజ్వలరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కోరితే నే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆపేసారని తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని అలాగే చంద్రబాబుతో ఏకాంత సమావేశంలో తాను కోరగానే ఒప్పుకున్నాడని అయిన చెప్పారు అందుకనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయారని, జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాయలసీమకు త్రాగు, సాగు నీటి అవసరం దృష్టిలో పేట్టుకోని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు తీసుకొస్తే చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం రాయలసీమకు తీరని చేశాడని ఇది కేవలం రాజకీయ నిర్ణయం కాదు కొన్ని కోట్ల మంది ప్రజల ఆశలపై చేసిన ఘోరమైన ద్రోహం అని రాయలసీమకు నీటికి వదులు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని రాయలసీమను ఎడారి చేశాడని చంద్రబాబు నైజం మరోసారి రుజువైంది అని తెలిపారు ఇకనైనా రాయలసీమ ,ఆంధ్ర ,ప్రజలు మేలుకోవాలని లేకుంటే రాష్ట్రం ఏడారిగా మారి అంధకారంలోకి వెళ్ళిపోతుంది తెలిపారు.

## హరిజనవాడ విద్యార్థులకు అండగా బైరెడ్డి భాను ప్రకాష్: 10 సైకిళ్ల పంపిణీ..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: విద్యార్థుల విద్యాభివృద్ధికి దూరభారం ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో బైరెడ్డి భాను ప్రకాష్ గొప్ప మనసు చాటుకున్నారు. మంగళవారం చంద్రగిరి మండలం, దోర్నగంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, హరిజనవాడకు చెందిన 10 మంది విద్యార్థులకు ఆయన సొంత ఖర్చుతో సైకిళ్లను పంపిణీ చేశారు. దోర్నగంబాల హరిజనవాడ నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులు సరైన రవాణా సౌకర్యం లేక, కాలినడకన రావడానికి పడుతున్న ఇబ్బందులను భాను ప్రకాష్ స్వయంగా గమనించారు. విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుని, చదువుపై ఏకాగ్రత వహించాలనే లక్ష్యంతో తక్షణమే స్పందించి 10 మంది విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ ప్రసాద్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కష్టాన్ని గుర్తించి వారికి అండగా నిలిచిన బైరెడ్డి భాను ప్రకాష్ సేవా గుణాన్ని కొనియాడారు. పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న గౌ.మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్



ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు

మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ రెండు రోజుల తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా మంగళవారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం నిమిత్తం సాయంత్రం 5గంటల 30 నిమిషాలకు తిరుచానూరు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ,తిరుమల తిరుపతి దేవస్థానం జెఈఓ వి.వీరబ్రహ్మం,సి వి ఎస్ ఓ_.వి.మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు,తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ తదితరులు మారిషస్ దేశ అధ్యక్షుల వారికి స్వాగతం పలికారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆలయ మర్యాదలతో మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ దంపతులకు వేద ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి ఊంజల్ సేవలో ఆయన పాల్గొన్నారు. దర్శనానంతరం మారిషస్ దేశ అధ్యక్షులు సాయంత్రం తిరుమల బయల్దేరి వెళ్లారు.

## చిట్టమూరు ఎస్సై ను కలసిన మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు ను మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షంచడానికి కృషి చేస్తానని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నూతన సంవత్సరంలో పండుగల తరుణంలో కోడిపందాలు, పేకాట వంటి కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని ప్రజలు ఇలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా రక్షణ వలయాన్ని సంప్రదించాలని మండల ప్రజలకు తెలియజేశారు. కిషోర్ నాయుడు వెంట పాక్స్ చైర్మన్ గుండుబోయిన కస్తూరయ్య, జనార్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కల్లూరు మని, చెంచురామయ్య,వెంకటరమణయ్య, రషీద్ భాయ్ కార్యకర్తలు ఉన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాభూమిప్రతినిధి - నగరి

మున్సిపల్ పరిధి నగరిపేట సమీపం జాతీయ రహదారి పనుల్లో భాగంగా వేలాడుతున్న విద్యుత్ తీగ టిప్పర్‌కు తగలి రెండుగా కట్ అయి రోడ్డుపై పడింది. 11కేవీ విద్యుత్ తీగలు కావడం అందులో విద్యుత్ ప్రసరణ జరుగుతుండటంతో వెంటనే జాతీయ రహదారి పనుల్లో ఉన్న సిబ్బంది తీగలపై ఎవరూ వెళ్లకుండా అన్ని వాహనాలను ఆపేశారు. విద్యుత్ సిబ్బంది వచ్చి వయర్లు తొలగించే వరకు రోడ్డుపై వాహనాలు బారులు తీరాయి. అదృష్టవశాత్తు తీగ తెగిపడిన సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. జాతీయ రహదారి పనులు నిర్వహించే వారు బాద్యతారహితంగా వ్యవహరించడమే ఇందుకు కారణమని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## అన్ బిన్ సువడుగల్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు







ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలం కోట పరిధిలోని కోటమ్మ గుడి దగ్గరా గిరిజన కాలనీ నందు పీపుల్స్ ప్రొడక్షన్ ఫౌండేషన్, అన్ బిన్ సువడుగల్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు కోట మండలం ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలలో కోటమ్మ గిరిజన కాలనీ వాసులు ఆసక్తిగా పాల్గొని తెలుగు సంప్రదాయాలకు సంస్కృతికి అనుగుణంగా రంగుల ముగ్గులను వేసి ప్రతిభను చాటుకున్నారు. హిందూ సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లుల పోటీలు సర్వాంగ సుందరంగా రంగవల్లులను తీర్చిదిద్దిన మహిళలు. హిందూ సాంప్రదాయాలకు ప్రతీకగా రంగవల్లులు నిలుస్తాయని మంగళవారం మండల కేంద్రమైన కోట కొట్టమ్మ గుడి దగ్గర గిరిజన కాలనీ నందు అన్ బిన్ సువడుగల్ స్వచ్ఛంద సేవా సంస్థల పర్యవేక్షణలో మహిళలకు రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు కోటమ్మ గిరిజన కాలనీ మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చి రంగవల్లుల పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా భూపతి.సాయి మాట్లాడుతూ..తను తనకున్న శక్తితోనే ప్రజలకు సేవలు అందించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం పీపుల్స్ ప్రొడక్షన్ ఫౌండేషన్ చైర్మన్ మల్లికార్జున్ రావు. అన్ బిన్ సువడుగల్ స్వచ్ఛంద సేవా సంస్థల చైర్మన్ భూపతి.మోహన్ సాయి, కోట ఎంపిడివో దిలీప్ కుమార్ నాయక్ లు మహిళలు వేసిన రంగ వల్లులను పరిశీలించి వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు మహిళలను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన రంగ వల్లులలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణయతలుగా విచ్చేసిన కోట ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ వారి ప్రతిభను చాటారని అన్నారు. పండుగ వాతావరణం ముందుగా కనబడిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపుల్ ప్రొడక్షన్ ఫౌండేషన్ చైర్మన్ మిజురు మల్లికార్జునరావు, అన్ బిన్ సుదువగల్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ భూపతి. మోహన్ సాయి ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## మామిడిలో సస్య రక్షణ పద్ధతులు గురించి రైతులకు అవగాహన కార్యక్రమం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం ,పాకాల మండలం వల్లివేడు మరియు పదిపుట్లబైలు గ్రామాలలో ఉద్యాన శాఖ ఆద్వర్యంలో మామిడిలో పూతకు ముందు,తరువాత దశలలో చేపట్టవలసిన సస్య రక్షణ పద్ధతులు గురించి రైతులకు శిక్షణా కార్యక్రమం ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో కృషీ విజ్ఞాన కేంద్రం తిరుపతి నుండి సీనియర్ శాస్త్రవేత్త పి.సుధాకర్ రైతులకు ప్రస్తుతం చేపట్టవలసిన సస్య రక్షణ పద్ధతుల గురించి రైతులకు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.రైతులు మందులు పిచికారి చేసే ముందుగా తోటలలో ఒకసారి కొమ్మల చివర ఉన్న మొగ్గను గమనించి మొగ్గ ఉబ్బుకుని బయటకు వస్తున్నట్లు అయితే పూ మొగ్గలు ఒకే సారిగా బయటకు రావడానికి మరియు పింది కట్టే శాతం పెరగడానికి మొదటి పిచికారిలో మల్టి-కే(13:0:45)-10గ్రా.ంఫార్ములా 4-2.5గ్రాంక్లోరోపైరి పాస్ 50శాతం ఈ సి-2మి.లీ.ంవెట్టబుల్ సల్ఫర్ 80శాతం డబ్ల్యు పి-2గ్రా.(లేదా)మాంకోజెబ్-2.5 గ్రా.కలిపి చెట్టు కాండం,కొమ్మలు మరియు చెట్టు కొమ్మలు అంతా తడిచేలా పిచికారి చెయ్యాలని సూచించారు.చంద్రగిరి మరియు పాకాల మండలాలలో 10 శాతం వరకు పూత గమనించడం జరిగిందని తెలిపారు.ఉద్యాన శాఖ మరియు శాస్త్ర వేత్తలు ఇస్తున్న సలహాలను పాటించి తోటలకు పురుగు,తెగులు మందులు పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియ చేశారు.సరైన మందులు పిచికారి చేయక పోతే తేనె మంచు పురుగు,తామర పురుగు,బ్లోజమ్ మిడ్జ్,పక్ష కన్ను తెగులు ఉధృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుందని ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వల్లివేడు,పది పుట్లబైలు గ్రామ ఉద్యాన సహాయకులు,గ్రామ రైతులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రజలపై రూ. 4,498 కోట్ల విద్యుత్ భారం తగ్గింపు

- విద్యుత్ చార్జీలు పెంచమన్న ఎన్నికల హామీ అమలు.
- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో భాగంగా నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలపై రూ. 4,498 కోట్ల విద్యుత్ భారం - పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - తప్పించారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. 2019ఉ24 - మధ్యకాలంలో ట్రూ అప్ చార్జీలు రూ. 4498 7 కోట్లు వసూలు చేసేందుకు ఏపీఈఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ భారాన్ని ప్రజలపై వేయొద్దని, ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించటం ప్రజలకు మేలు చేసే విషయంగా పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితంగా ఏపీఈ అర్సి ఏర్పాటు అయిన 1999 నుండి తొలిసారి ట్రూ డౌన్ చార్జీలు నమోదు అవుతున్నాయన్నారు. ట్రూ డౌన్ అమలు ద్వారా తమ ప్రభుత్వం విద్యుత్ చార్జీల్లో ఃయూనిట్కు 13 పైసలు తగ్గించిందని ః తెలియజేశారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టమైన హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వేలకోట్ల ట్రూ అప్ ద్వారాన్ని ప్రజలపై పడకుండా చూడటం చారిత్రాత్మక నిర్ణయంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభివర్ణించారు. విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని ప్రమాణస్వీకారం రోజున రాష్ట్ర ప్రజల పై విద్యుత్ చార్జీల భారం లేకుండా చుస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ మోహన్ రెడ్డి తన అయిదేళ్ళ అస్తవ్యస్త పాలన విధానాల ద్వారా 5 ఏళ్ళ పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ. 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు. 2019లో మిగులు విద్యుత్ తో ఉన్న రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఎక్కువ ధరకు విద్యుత్ ను కొనుగోలు ద్వారా విద్యుత్ పంపిణీ సంస్థలకు మోయలేని అప్పులు భారం మిగిల్చారని విమర్శల వర్షం కురిపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు రూ. 3.50 చొప్పున వసూలు చేయగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక నిర్ణయం తీసుకొని యూనిట్కు రూ. 1.50 తగ్గించి ఆక్వా రైతులకు ఊరట కల్పించారని బొజ్జల గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రూ. 5.19 లకు యూనిట్ విద్యుత్ ను కొనుగోలు చేయగా తమ ప్రభుత్వం రూ. 4.70 కొనుగోలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో పయనింపజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యమిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలియజేశారు. సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్లు అందించడంతో పాటు బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ. 20 వేలు కూటమి ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే బొజ్జల పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో విద్యుత్ కోతల నుండి ప్రజలను విముక్తి కల్పించడమే కాకుండా విద్యుత్ చార్జీల భారం కూడా పడకుండా తప్పించి రాష్ట్ర ప్రజలకు ఆపద్బాంధవుడిగా మారారని ప్రశంసించారు, ప్రజల సంక్షమం కోసం ఎంతగానో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు..

## ఏకాంబరకుప్పం రైల్వేస్టేషన్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తీవ్ర ప్రయత్నం



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఏకాంబరకుప్పం రైల్వేస్టేషన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కృషి చేస్తున్నారు. ఈ సమస్య పై ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చిన ఎమ్మెల్యే ఏకాంబరకుప్పం రైల్వేస్టేషన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ ని ఎమ్మెల్యే కలిసి బ్రిడ్జి నిర్మాణం పై ప్రతిపాదనలు, నిధులు మంజూరు విషయమై చర్చించి అధికారులతో కలసి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనల మ్యాప్ పరిశీలించారు.

# చెప్పారంటే చేయరంతే! ఇదీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నైజం

- ఏటా జనవరి మొదటి తారీకున జాబ్ కేలండర్ ప్రకటిస్తామని హామీ ఏమయింది.
- ఇదే విషయం రాసిపెట్టుకోమన్న మంత్రి నారా లోకేశ్.
- చంద్రబాబు లోకేష్ విదేశీ పర్యటనలో మర్మమేమిటి?
- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలుపుదలపై ఆగ్రహం
- వైసీపీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షడు జయ కుమార్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – తడ



ఏపీ రాష్ట్రంలో రైతులు, ఉద్యోగులు, కార్మిక వర్గాలు కూటమి ప్రభుత్వ చర్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, మంగళవారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, 18 నెలల తర్వాత కూడా ఏపీపీఎస్సీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదని, నిరుద్యోగులకు స్పష్టమైన తేదీ, వివరాలు తెలియకపోవడం వల్ల గందరగోళం, అసంతృప్తి పెరిగిందని స్పష్టం చేశారు. అంతేకాక, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఆయన కుమారుడు లోకేష్ రహస్యంగా విదేశీ పర్యటనలకు వెళ్లడం, ప్రజలకు తెలియకపోవడం ప్రజల్లో ఆందోళన, అనుమానాలను పెంచిందని ఆయన చెప్పారు. కొత్త సంవత్సరం ప్రారంభానికి మూడు రోజుల ముందు లోకేష్ ప్రత్యేక విమానంలో వెళ్లి, తరువాత చంద్రబాబు వెళ్లడం, ఎవరు ఎందుకు వెళ్ళారో, అక్కడ ఏమి జరిగిందో ప్రజలకు తెలియకపోవడం అనుమానాలను సృష్టిస్తున్నదని ఆయన వెల్లడించారు. అలాగే, ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వంటి ప్రాజెక్టులపై ప్రత్యేక పథకాలు, అనుమతులు, వేగవంతమైన పనులు కోసం అప్పట్లో మాజీ సీఎం జగన్ చూపించిన చొరవ భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తవడంలో స్పష్టంగా కనిపించిందని, కానీ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకపోవడం, జాబ్ క్యాలెండర్ ఇంకా విడుదల కాని పరిస్థితి, రహస్య విదేశీ పర్యటనల కారణంగా ప్రజల్లో అసంతృప్తి తీవ్రంగా పెరిగిందని జయకుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. కేవలం స్వప్రయోజనాల కోసం చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను నిలిపివేశారని, ఈ నిర్ణయం రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రజలకు తీవ్ర ప్రతికూలత కలిగించిందని, చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో విఫలమయ్యాడని జయ కుమార్ రెడ్డిహొహొస్పష్టం చేశారు. రాయలసీమ అభివృద్ధిపై చంద్రబాబు మొదటినుంచి వ్యతిరేకత చూపుతూ, కేటాయించిన ఎయిమ్స్, లా యూనివర్సిటీ, హైకోర్టులను అమరావతికి తరలించాడని, రాయలసీమ ఎమ్మెల్యేలు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలని, రాష్ట్రాభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేసే చోట చంద్రబాబు చేసిన తప్పుకు బాధ్యత వహించాల్సిందని ఆయన హెచ్చరించారు. వైయస్ జగన్ రాయలసీమ ప్రయోజనాల కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, చంద్రబాబు ముఖ్యమంత్రిగా అయ్యాక ప్రాజెక్టును నిలిపివేయించాడని, ఇది రాయలసీమ ప్రాంత ప్రజలకు మరణశాసనమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల అతీతంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – కోట




నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డా.పాశిం.సునీల్ కుమార్ ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోట పట్టణంకి చెందిన బండి చిరంజీవి 2 లక్షల 40 వేలు రూపాయలు, పృధ్వి గోపి, చిల్లర అంగడి, 1,85000/- వేల రూపాయలు, కొత్తపాలెం గ్రామానికి చెందిన అనూష 40 వేల రూపాయలు, సుబ్బమ్మ 50 వేల రూపాయలు, వెంకన్నపాలెం గ్రామానికి చెందిన మందపాటి.చెంగమ్మ 35 వేల రూపాయలు, సీఎం రిలీఫ్ ఫండ్




కింద మంజూరు చేసిన రూపాయలు అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనార్టి సెల్ అధ్యక్షలు షేక్.జలీల్ అహ్మద్ చేతుల మీదుగా వారికి చెక్కును అందజేయడం జరిగింది. షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..నమ్ముకున్న వారికి తెలుగుదేశం పార్టీ ఎలప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన వారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవడం కోసం ఎమ్మెల్యే సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని వారు చేసిన సహాయం ఏప్పటికీ మర్చిపోమని ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి షేక్ జలీల్ అహ్మద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట మండల అధ్యక్షడు పలగాటి భాస్కర్ రెడ్డి, పెన్నాచెరువు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షలు నెల్లూరు.మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్, టి.ఎన్.టీ.యూ.సి అధ్యక్షలు వాటంభేటీ.చెంగల్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు...

# గూడలిలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – కోట

గ్రామ పంచాయతీల బలోపేతంతో పాటు పల్లెల్లోని పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 'స్వచ్ఛ సంక్రాంతి' గ్రామ సభలు నిర్వహించారు. మండలం లోని 21గ్రామ పంచాయతీల్లోనూ ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావడం పై దృష్టి సారించాలనేది ఈ గ్రామ సభల ప్రధాన ఉద్దేశం. పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన తీర్మానాలు, ఆదాయం పెంపు వంటివి ఈ గ్రామసభల్లో చర్చకు చేపట్టారు. ఈ క్రమంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా వ్యాప్తంగా ఉత్తమ పారిశుధ్య నిర్వహణ చేపట్టిన మూడు గ్రామ పంచాయతీలను ఎంపిక చేయాలని ప్రభుత్వం సూచించింది. కోట మండల అభివృద్ధి అధికారి దిలీప్ కుమార్ నాయక్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు మండలంలో ఉధృతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గూడలిలో ఉప సర్పంచ్ పల్లెమల్లు.విజయ సారధి రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ జీవన్ గూడలి గ్రామ పంచాయతీ నందు వీధులు నందు చెత్త కుప్పలు, కాలువలు పూడికలు తీయించారు. గుడాలి లో వీధి దీపాలను మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో గూడలి ఉప సర్పంచ్ పల్లెమల్లు విజయ సారధి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎం.సాయి జీవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు...

# వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు చేస్తున్న పోలీసులు కేటుగాళ్ల పై ఉక్కుపాదం

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్




నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ గీతా కుమారి తెలిపారు. నెల్లూరు జిల్లా గూడూరు రూరల్ మండలంలోని ఇందిరమ్మ కాలనీలో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ..నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వాజెండ్ల ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించామని అలాగే గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా.. అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమ పై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్టేషన్లో ఫిర్యాద చేయవచ్చని పేర్కొన్నారు. యువత చదువు పై శ్రద్ధ వహించాలని వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని ఎవరైనా అనుమానితులు కన్పించినా ఏదైనా సమాచారం ఉన్నా వెంటనే 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూర్ రూరల్ సిఐ కిషోర్ బాబు, ఎస్సైలు తిరుపతయ్య, మనోజ్ కుమార్, సురేష్ బాబు, శిరీష ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# రామ్ కుమార్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా నిర్వహించుకుందాం : ఎస్సీ సెల్ అధ్యక్షులు గానుగ అభిరామ్

ప్రజాభూమి ప్రతినిధి డక్కిలి



వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకను జనవరి 8వ తేదీ డక్కిలి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెంకటగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గానుగ అభిరామ్ ఒక ప్రకటన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైకాపా శ్రేణులు, మండల కమిటీ బాధ్యులు, అభిమానులు కార్యకర్తలు హాజరై రామన్న జన్మదినాన్ని వేడుక చేసుకుందాం అన్నారు.

# పౌరహక్కుల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



తిరుపతిలో జనవరి 10, 11 తేదీల్లో పౌరహక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నారు. గంధమనేని శివయ్య భవన్, బైరాగిపట్టెడ (సీపీఐ కార్యాలయ ఆవరణ)లో జరిగే ఈ సభలను విజయవంతం చేయాలని సంఘం పిలుపునిచ్చింది. దళితులు, మహిళలు, కార్మికులు, మైనారిటీలు, ఆదివాసీల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య విలువల రక్షణే లక్ష్యంగా ఈ మహాసభల్లో చర్చలు జరగనున్నాయి. జనవరి 10న వివిధ అంశాలపై సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉండగా, 11న సభ్యులకు మాత్రమే జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నారు. ప్రజలు, ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# మీ భూమి మీ హక్కుతో భూ యజమానులకు భరోసా

**– సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటరూరల్



భూములపై సంపూర్ణ హక్కులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మీ భూమి మీ హక్కు కార్యక్రమం ద్వారా రైతులు, భూ యజమానులకు భరోసా కలిగిస్తున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. సూళ్లూరుపేట మండలంలోని కొమ్మినేనిపల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మీ భూమిఉమీ హక్కు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ రికార్డుల పరిశుద్ధీకరణ, హక్కుల నిర్ధారణ, ఆన్లైన్ సేవల ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలు తమ భూమి వివరాలను స్వయంగా తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలుగుతుందని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సూళ్లూరుపేట మండల అధ్యక్షుడు కొక్కు శంకరయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై వైసీపీ వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి ఫైర్

### 2027లో జమిలి ఎన్నికలు తథ్యం

### నాలుగు నెలల్లో పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందుతుంది

### జిల్లాల పునర్వ్యవస్థీకరణ పారదర్శకత లోపించింది



ప్రజా భూమి ప్రతినిధి –వెంకటగిరి టౌన్

వైఎస్ఆర్సిపి శ్రేణులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఎవరిని వదిలిపెట్టం వైసీపీ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు అండగా నిలుస్తాం టిడిపి ఎమ్మెల్యే రామకృష్ణ వెంకటగిరిలో చేసిన అభివృద్ధి శూన్యం చేయని పనుల క్రెడిట్ తీసుకోవడం, చేయలేని పనులను 3ఎం బొమ్మలతో మభ్య పెట్టడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య గూడూరు నియోజకవర్గాన్ని సగం సగం చేయడం వెంకటగిరిలో రెవిన్యూ డివిజన్ ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత కూటమి నేతలదే ఎన్నికల సమయంలో వెంకటగిరి అభివృద్ధికి మేనిఫెస్టో విడుదల చేసిన టిడిపి ఎమ్మెల్యే రామకృష్ణ రెండేళ్లు కావస్తున్న ఒక్క హామీని నెరవేర్చిన దాఖలాలు లేవు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై కక్ష సాధింపులకు దిగిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో సినిమాకు మించి సీరియల్ చూపెడతాం.

# శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



రెండు రోజుల తిరుపతి తిరుమల పర్యటనలో భాగంగా మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ మంగళవారం సాయంత్రం శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు ఆయన శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి. బాపిరెడ్డి, బీజేపీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్ లు కలిసి అధ్యక్షల వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అధ్యక్షలు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా ఆశీర్వదించి, ఆలయ అధికారులచే తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, రాఘవయ్య, చి. శైలజ, డీఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు. దర్శనానంతరం మారిషస్ దేశ అధ్యక్షలు సా.5.10 గం.లకు తిరుచానూరు బయల్దేరి వెళ్లారు.

# విచ్చలవిడిగా తరలిపోతున్న గ్రావెల్

### ఇసుకను అరికట్టండి

ప్రజాభూమిప్రతినిధి. – నగరి

కొండ గుట్టలను పిండిచేసి విచ్చలవిడిగా తరలిస్తున్న గ్రావెల్‌ను, కుశస్తలి నదిలో ఎడాపెడా తోడేస్తూ తరలిస్తున్న ఇసుకను అడ్డుకోవాలని సీపీఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకున్న వారు నగరి నుంచి గ్రావెల్, ఇసుక తరలింపు స్మృతిమించిపోయిందన్నారు. దానికి అడ్డుకట్ట వేయాలంటూ నినాధాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గతంలో నగరిలో ఉన్న కొండల్లో పరిసర గ్రామస్తులు ఆవులను, గొర్రెలను, మేపుకొని కుటుంబాల్లో సంతోషంతో జీవించేవారన్నారు. అలాంటి ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్న గ్రామాల్లో పేలుళ్ల శబ్దాలు, శరవేగంగా ప్రయాణించే టిప్పర్లు, ట్రాక్టర్ల శబ్దాలే వినిపిస్తోందన్నారు. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మట్టి జల్లి తరలిపోతోందన్నారు. రహదారి పనులు నగరిలో పూర్తికావస్తున్నా కొత్త క్వారీలకు అనుమతులు ఇస్తూనే ఉన్నారన్నారు. నగరి నుంచి తమిళనాడుకు గ్రావెల్, ఇసుక, కంకర, తరలిపోతోందన్నారు. పల్లిపట్టు రోడ్డు మీదుగానే రోజుకు వందలూ కొద్ది టిప్పర్లు రాత్రి పగలు లేకుండా విచ్చలవిడిగా అధికలోడ్లతో వెళుతోందన్నారు. స్మశానాలు కూడా వదలకుండా ఇసుక తోడేస్తున్నారన్నారు. తమిళనాడులో వేసే రోడ్లు కూడా ఆంధ్రా నుంచే మట్టి పోవాలా తమిళనాడులో గుట్టలు కొండలలో లేవా అని ప్రశ్నించారు. ఎంత గ్రావెల్ తరలించారో లెక్కించాల్సిన మైనింగ్ అధికారులు చోధ్యం చూస్తున్నారన్నారు. అనంతరం డీఏవో శివకుమార్‌కు వినతి పత్రం అందజేసి అక్రమంగా తరలిపోతున్న మన సంపదను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, నాయకులు భాషా, సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ నాయకులు విజయ్, మస్తాన్, యేసయ్య, వినోద్ రాజవేలు తదితరులు పాల్గొన్నారు.

